ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
ఖమ్మం fb.com/vaartha
PUBLISHED FROM KHAMMAM, HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
21-7-2023 శుక్రవారం సంపుటి : 29 సంచిక : 171 పేజీలు : 10+4 వెల : 6.50

దేశంలో ఆంధ్రప్రదేశ్‌లోనే పెట్రోల్ ధరలు టాప్

29 మందితో రాజస్థాన్ కాంగ్రెస్ ఎన్నికల కమిటీ

5లో

# కుండపోత


గురువారం భద్రాచలం సీతారామచంద్రస్వామి ఆలయం వద్ద భారీగా చేరిన వరద నీరు

**భారీవర్షాలతో జలదిగ్బంధంలో పలు కాలనీలు**

కొట్టుకుపోయిన రోడ్లు, కల్వర్టులు, వంతెనలు

భద్రాచలం వద్ద గోదావరి ప్రమాద ఘంటికలు

**మొదటి ప్రమాద హెచ్చరిక జారీ**

శ్రీరాముని మెట్లను తాకిన వరద నీరు

**హైదరాబాద్ / భద్రాచలం, జూలై 20, ప్రభాతవార్త :** బంగాళాఖాతంలో అల్పపీడనం, నైరుతి రుతుపవనాల ప్రభావంతో తెలంగాణ వ్యాప్తంగా కుండపోతగా వర్షాలు పడుతున్నాయి. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు రహదారులు జలమయమైయ్యాయి. వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. లోతట్టు ప్రాంతాలు, కాలనీలు, ఇళ్లు జలదిగ్బంధంలో కొట్టుమిట్టాడుతున్నాయి. వివిధ ప్రాంతాల్లోని పలు చోట్ల ఇళ్లు కూలిపోయాయి. బస్టాండ్లు, దుకాణాలు, పాఠశాలలు, ఆసుపత్రి ఆవరణలు చెరువులను తలపిస్తున్నాయి. రోడ్లపై నీరు ప్రవహిస్తుండటంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పలు చోట్ల రోడ్లు, కల్వర్టులు, వంతెనలు కొట్టుకుపోయాయి. వివిధ గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. ఏజెన్సీ ప్రాంతాల్లో వాగుల ఉధృతికి గూడెలా మధ్య సంబంధాలు తెగిపోయాయి. హైదరాబాద్‌తో సహా రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో జనజీవనానికి తీవ్ర అంతరాయం ఏర్పడింది. విద్యుత్ స్థంభాలు పడిపోయి కరెంటు సరఫరా నిలిచిపోయింది. వివిధ జిల్లాల్లో భారీగా పడుతున్న వానాలకు పలు చోట్ల రోడ్లు, కల్వర్టులు తెగిపోయాయి. పంట పొలాల్లోకి వరద నీరు చేరడంతో రైతాంగం ఆందోళన చెందుతోంది. కామారెడ్డి జిల్లాలో రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తున్నాయి. లోతట్టు ప్రాంతాల్లోకి వరద నీరు వచ్చి చేరింది. జిల్లాలోని వాగులు పొంగిపొర్లుతున్నాయి. కర్ణంగడ్డ తండాకు వెళ్లే మార్గంలో రహదారి కోతకు గురైంది. కామారెడ్డి నుండి బ్రహ్మణపల్లికి వెళ్లే రోడ్డు తెగిపోవడంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. >>2



## అప్రమత్తంగా ఉండాలి

**హెలికాప్టర్‌తో సహా సహాయక చర్యలకు ఏర్పాట్లు**

**హైదరాబాద్ కలెక్టర్ భద్రాచలం వెళ్లాలని ఆదేశం**

వరద ఉధృతి సహాయక చర్యలపై అధికారులకు సిఎం కెసిఆర్ ఆదేశాలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జూలై20:** గోదావరి నదీ పరివాహక ప్రాంతంలో ఎగువన కురుస్తున్న భారీ వర్షాల కారణంగా భద్రాచలం వద్ద గోదావరీ నది ఉధృతంగా ప్రవహిస్తున్నందున ప్రభుత్వం మొదటి ప్రమాద హెచ్చరికను జారీ చేసింది. ఈ నేపథ్యంలో చేపట్టివలసిన ఆత్యవసర చర్యల పట్ల ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి పలు ఆదేశాలు జారీ చేశారు. పోలీసు సహా ప్రభుత్వ యంత్రాంగాన్ని సంబంధిత శాఖల ఉన్నతాధికారులను అప్రమత్తం చేస్తూతక్షణ చర్యలకుఉపక్రమించాలని ఆదేశించారు. >>2



## రెండ్రోజులు సెలవులు

**జిహెచ్ఎంసి పరిధిలో నేడు, రేపు విద్యా సంస్థలకు, ప్రభుత్వ కార్యాలయాలకు సెలవులు**

**హైదరాబాద్, జూలై 20, ప్రభాతవార్త:** రాష్ట్రంలో గతమూడు రోజులుగా ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాల నేపథ్యంలో నేడు, రేపు ప్రభుత్వ కార్యాలయాలకు సెలవులు >>2

# మణిపూర్‌లో దారుణం


మహిళలను ఊరేగిస్తున్న దుండగులు

**వివస్త్రలు చేసి ఇద్దరు మహిళల ఊరేగింపు**

గుంపులు గుంపులుగా వచ్చి ఒకరిపై ఒకరు దాడులు

**రక్షించుకోడానికి వెళ్లిన కుటుంబంలోని మహిళలపై లైంగిక దాడి**

**సోషల్ మీడియాలో వీడియో వైరల్**

తొలగించాలని కేంద్రం ఆదేశాలు

ఇద్దరు నిందితుల అరెస్టు

**ఘటనపై ప్రధాని మోడీ దిగ్భ్రాంతి**

ముఖ్యమంత్రికి కేంద్ర మంత్రి స్మృతి ఇరాని ఫోన్

**ఇంఫాల్, జులై 20:** జాతుల మధ్య ఘర్షణలతో అట్టుడుకుతున్న మణిపూర్‌లో మరో దారుణం చోటుచేసుకుంది. ఇద్దరు మహిళలను కొందరు పురుషులు నగ్నంగా ఊరేగిస్తున్న వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయ్యింది. దీంతో ఈ ఘటనపై దేశవ్యాప్తంగా ఆగ్రహం వ్యక్తమవుతోంది. ఈ వీడియోపై రాజకీ, సినీ ప్రముఖులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తంచేశారు. నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ విడియో వైరల్ అవడంపై కేంద్ర ప్రభుత్వం ఆగ్రహించింది. శాంతి భద్రతలు, ఇతర కారణాల దృష్ట్యా ఈ వీడియోలను తక్షణమే తొలగించాలని ట్విట్టర్‌తో సహా ఇతర సామాజిక మాధ్యమ సంస్థలకు ఆదేశాలు జారీచేసింది. 'ఘటనపై దర్యాప్తు >>2

## మణిపూర్‌పై దద్దరిల్లిన పార్లమెంటు

ఉభయ సభలు నేటికి వాయిదా 7లో

## సోనియాజీ, మీ ఆరోగ్యం ఎలా ఉంది?

-ప్రధాని మోడీ వాకబు



**న్యూఢిల్లీ, జులై20:** పార్లమెంటు వర్షాకాల సమావేశాలు మొదలైన రోజు ఉభయసభలు అట్టుడికి పోయాయి. అన్ని వ్యవహారాలు పక్కనబెట్టి మణిపూర్ అంశంపైనే చర్చించాలని ఉభయసభల్లోని విపక్షాలు పట్టుబట్టాయి. దీంతో రెండు సభలు మధ్యాహ్నాం 2 గంటలకు వాయిదా పడ్డాయి. అయితే సభ ప్రారంభమయ్యే ముందు కాంగ్రెస్ నేత సోనియా గాంధీనిని ప్రధాని మోడీ పలుకరించారు. ఆమె ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మణిపుర్ అంశంపై చర్చించాలని మోడీకి సోనియా విజ్ఞప్తి చేసినట్లు లోక్‌సభలో ఆపార్టీ నేత అధిర్ రంజన్ చౌదరి వెల్లడించారు. సమావేశాల తొలిరోజు లోక్‌సభ సభ్యులను ప్రధాని మోడీ కలిసిన సందర్భంగా ఈ సంభాషణ జరిగినట్లు ఆయన చెప్పారు. లోక్‌సభ సమావేశాల తొలిరోజు వివిధ పార్టీల సభ్యులు పలుకరించుకోవడం సంప్రదాయం. ఈ సందర్భంగా సభ ప్రారంభానికి ముందు వివిధ పార్టీలకు చెందిన సభ్యులను మోడీ పలుకరించారు. ఈ క్రమంలోనే విపక్ష నేతల వద్దకు ప్రధాని మోడీ వచ్చారు. కాంగ్రెస్ నేత సోనియా గాంధీనికి పలుకరించారు. ఇటీవల సోనియా, రాహుల్ ప్రయాణిస్తున్న విమానం ఎమర్జెన్సీ ల్యాండింగ్ కావడాన్ని ప్రస్తావించిన మోడీ అనంతరం ఆమె ఆరోగ్యపరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అదే సమయంలో మణిపుర్ అంశంపై >>2

## తెలంగాణ ఐటి పాలసీపై తమిళనాడు ఆసక్తి


గురువారం హైదరాబాద్‌లో మంత్రి కెటిఆర్‌తో బేటీ అయిన తమిళ మంత్రి పళనివేల్

**తమిళ మంత్రి పళనివేల్ త్యాగరాజన్‌కు మంత్రి కెటిఆర్ పవర్‌పాయింట్ ప్రజెంటేషన్**

**ఇన్నోవేషన్ రంగానికి మా ప్రాధాన్యం: ఐటి మంత్రి కెటిఆర్**

**హైదరాబాద్, జూలై 20 ప్రభాతవార్త:** ఐటి రంగంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు, ఐటి పాలసీలపై అధ్యయనం చేసేందుకు తమిళనాడు ఐటి శాఖ మంత్రి పలనివేల్ త్యాగరాజన్(పిటిఆర్) ఆధ్వర్యంలో ఒక బృందం మూడు రోజులు పాటు తెలంగాణ రాష్ట్రంలో పర్యటించనున్నది. ఇందులో భాగంగా గురువారం హైదరాబాద్ చేరుకున్న మంత్రి పిటిఆర్ బృందం తెలంగాణ మంత్రి కెటిఆర్‌తో సచివాలయంలో సమావేశం అయ్యారు. తెలంగాణ రాష్ట్ర ఐటి ప్రగతిపైన, అందుకు దోహదం చేసిన అంశాలపై అధ్యయనం చేసేందుకు తాము తెలంగాణలో పర్యటిస్తున్నామని మంత్రి పటిఆర్ తెలిపారు. ఐటి శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన అనేక కార్యక్రమాలు, ఐటి పాలసీ, ఐటి అనుబంధం పాలసీలు, పరిశ్రమ బలోపేతం కోసం చేసిన అనేక అంశాలను ఒక పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ రూపంలో తమిళనాడు మంత్రి బృందానికి కెటిఆర్ వివరించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాడు ఐటి పరిశ్రమ హైదరాబాద్ నుంచి తరలి వెళ్తుందన్న ప్రచారం పెద్ద ఎత్తున జరిగిందని, అంతటి ఇబ్బందికరమైన పరిస్థితుల నుంచి తెలంగాణ ఐటి పరిశ్రమ వేగంగా వృద్ధి చెందిందన్నారు. తెలంగాణ రాష్ట్రం ఐటి పరిశ్రమకు అనేక విధాలుగా మద్దతు అందించడం ద్వారా దేశంలో అత్యంత వేగంగా వృద్ధి చెందుతున్న ఐటి నగరంగా హైదరాబాద్ మారిందని మంత్రి కెటిఆర్ తెలిపారు. ఐటితో పాటు ఐటి అనుబంధ రంగాలకు ప్రత్యేకంగా ఒకపాలసీని తయారు చేసిన విధానం గురించి విస్తృతంగా వివరాలు అందించారు. తాము పాలసీలను రూపొందించే క్రమంలో ప్రభుత్వ లక్ష్యాలతో పాటు పరిశ్రమలో ఉన్న భాగస్వాముల ఆలోచనలను కూడా పరిగణలోకి తీసుకున్నామని, వారికి ఎలాంటి సహాయాన్ని ప్రభుత్వం అందిస్తే పరిశ్రమ అభివృద్ధి చెందుతుందో తెలుసుకుని వాటన్నింటిని తమ పాలసీల్లో పొందుపరిచామన్నారు. హైదరాబాద్ నగరంలో ఐటి పరిశ్రమలకు అత్యంత కీలకమన్న విషయాన్ని అర్థం చేసుకున్న తెలంగాణ ప్రభుత్వం, ఇక్కడ భారీ ఎత్తున మౌలిక వసతులు కల్పన చేపట్టామన్నారు. ఐటి శాఖ ద్వారా రాష్ట్రంలోని యువతకు సాధ్యమైనన్ని ఎక్కువ ఉపాధి అవకాశాలు కల్పించాలన్న లక్ష్యం మేరకు తాము పనిచేశామని తెలిపిన కెటిఆర్, మరోవైపు ఐటి శాఖ ద్వారా సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకుని పౌరులకు మరిన్ని సేవలు అందించే విషయంలో కూడా అత్యంత చొరవ చూపమన్నారు. ఈ మేరకు ప్రభుత్వం విధానాల వలన ఆన్‌లైన్ సేవలు, మొబైల్ సేవలు, డిజిటల్ సేవల్లో తెలంగాణ అనేక అంశాల్లో దేశంలోనే అగ్రస్థానంలోఉందన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పలు సాంకేతిక ఆధారిత పౌర సేవలు వివరాలను అందించారు. హైదరాబాద్ నగరంతో పాటు రెండవ ద్వితీయ శ్రేణి నగరాలకు కూడా ఐటి పరిశ్రమను >>2

## రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్‌గా రజనీ సాయిచంద్ బాధ్యతల స్వీకరణ

7లో



## జాబిల్లికి చేరువగా చంద్రయాన్

**శ్రీహరికోట, జులై 20:** అంతర్జాతీయ చంద్రదినోత్సవం రోజు చంద్రయాన్ 3 ఉపగ్రహం చంద్రకక్ష్యకు మరింత చేరువగా మళ్లింది. అమెరికాకు చెందిన నీల్ ఆర్మ్‌స్ట్రాంగ్ చంద్రునిపై మొదటిసారి కాలుమోపిన జులై 20వ తేదీనిప్రపంచ వ్యాప్తంగా మూన్‌డేగా జరుపుకుంటున్నారు. మన ఇస్రో శ్మారస్తవేత్తలు గురువారం నాడే చంద్రయాన్3 నాలుగవ ఆర్బిట్ రైజింగ్ ఆపరేషన్ విజయవంతంగాపూర్తిచేసారు. ప్రస్తుతం నాలుగోరౌండ్‌లోకి ప్రవేశించిన ఉపగ్రహం 71,650 కిలోమీటర్ల పేరనీజీ దూరంలో ఉంది. ఈనెల 14న శ్రీహరికోట నుంచి చంద్రయాన్3ని ప్రయోగించారు. ఆరురోజుల వ్యవధిలోనే చంద్రయాన్ 3 ఊహించని రీతిలో చంద్ర కక్ష్యకు దూసుకువెళ్లడంతో ఇస్రోశాస్త్రవేత్తలు సంతోషం వ్యక్తంచేస్తున్నారు. ఈనెల 25న ఐదోసారి కక్ష్యపెంపును ఇస్ట్రాక్ కేంద్రంనుంచి ఇస్రో అధికారులు మళ్లీ చేపట్టనున్నారు.

## జోరువానలో రోడ్డుపై కిషన్‌రెడ్డి బైఠాయింపు

బాటసింగారం డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల తనిఖీకి వెళ్తున్న కేంద్ర మంత్రిని అడ్డుకున్న పోలీసులు

ఎమ్మెల్యే రఘునందన్ రావు, బుక్క వేణుగోపాల్ అరెస్టు


గురువారం శంషాబాద్ ట్రంపెట్ బ్రిడ్జివద్ద రోడ్డుపై బైఠాయించిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని తరలిస్తున్న పోలీసులు

**శంషాబాద్ జూలై20,ప్రభాతవార్త:** ఢిల్లీ నుండి హైదరాబాద్ విచ్చేసిన బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కేంద్రమంత్రి కిషన్ రెడ్డిని నాటకియ పరిణామాల మధ్యన పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. పోలీసుల చర్యను నిరసిస్తూ కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి హైదరాబాద్ బెంగళూరు జాతీయ రహదారిపై బైఠాయించి నిరసన తెలిపారు. ఆయనతోపాటు దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్ రావు,బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బుక్క వేణుగోపాల్ రోడ్డుపై బైఠాయించడంతో వారిని కూడా పోలీసులు అరెస్టు చేశారు. ఈ సంఘటనతో ఈ ప్రాంతంలో తీవ్ర ఉధృత నెలకొన్నది కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి గురువారం ఉదయం ఢిల్లీ నుండి శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు చేరుకున్నారు. ఆయనను శంషాబాద్‌ఎయిర్‌పోర్టులోనే అరెస్టు చేస్తారని భావించినప్పటికి పోలీసులు అక్కడ ఆయన జోలికి వెళ్లలేదు. ఎయిర్‌పోర్టు రహదారి నుండి శంషాబాద్ ట్రంపెట్ బ్రిడ్జి వద్దకు చేరుకోగానే పోలీసు వాహనాలను కిషన్‌రెడ్డి కాన్వాయ్‌కి అడ్డంగా పెట్టి నిలిపివేశారు. బాటసింగారం వద్ద నిర్మాణంలో ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పరిశీలించడానికి వెళ్తున్న కిషన్ రెడ్డిని పోలీసులు అడ్డగించారు. ఓవైపు జోరుగా వర్షం కురుస్తుండగా మరోవైపు పోలీసులు ఆయనను అదుపులోకి తీసుకోవడానికి ప్రయత్నించారు.ఎలాంటి కారణం లేకుండా కేంద్రమంత్రిని అరెస్టు చేయడం ఏమిటని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.దేశానికి స్వతంత్ర వచ్చి 75 ఏళ్లు అవుతున్న ఇప్పటివరకు అకారణంగా కేంద్ర కేబినెట్ మంత్రులను ఎవరిని అరెస్టు చేయలేదని తెలంగాణరాష్ట్రంలో కల్వకుంట్ల రాజ్యాంగం అమలు చేసూనత నవాబుల పరిపాలనను తలపిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.పోలీసుల >>2

## బిఆర్ఎస్‌పై యుద్ధం షురూ

తొమ్మిదేళ్లలో ఒక్క రేషన్‌కార్డూ లేదు

ప్రగతి భవన్ నుంచే అణిచివేస్తారా?

కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ధ్వజం 7లో

## గుట్టుగా ఇంజినీరింగ్ మేనేజ్‌మెంట్ కోటా సీట్ల షెడ్యూల్

**నేరుగా వెబ్‌సైట్‌లో అప్‌లోడ్**

**30 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తుల స్వీకరణ**

**సెప్టెంబర్ 15లోపు పూర్తయిన అడ్మిషన్లపై నివేదిక**

**షెడ్యూల్‌ను విడుదల చేసిన ఉన్నత విద్యా మండలి**

**హైదరాబాద్, జూలై 20, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీలతోపాటు, ఫార్మసీ కాలేజీల్లో మేనేజ్‌మెంట్ కోటా సీట్ల భర్తీకి తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి షెడ్యూల్‌ను జారీ చేసింది. మేనేజ్‌మెంట్ కోటా సీట్లలో అవినీతి, అక్రమాలు జరుగుతున్నాయని వాటిని నివారించాలని కోరుతూ విద్యార్థి, యువజనసంఘాలతోపాటు కొన్ని రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాలు సైతం ఉన్నత విద్యామండలికి విజ్ఞప్తి చేశాయి. అలాంటి మేనేజ్‌మెంట్ కోటా సీట్ల భర్తీకి సంబంధించిన షెడ్యూల్‌ను ఉన్నత విద్యామండలి మీడియాకు చెప్పకుండా.. చడీ చప్పుడు లేకుండా ఉన్నత విద్యా మండలి వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేసింది. ఉన్నతవిద్యామండలిలో బాధ్యతలు తీసుకుంటనే మీడియాకు చెప్పి ప్రచారం కావాలనుకునే ఉన్నత విద్యా మండలి అవినీతి, అక్రమాలు జరిగే అవకాశం ఉన్న మేనేజ్‌మెంట్ కోటా బీ కేటగిరీ సీట్ల భర్తీకి సంబంధించిన షెడ్యూల్‌ను ఎందుకు మీడియాకు చెప్పకుండా గుట్టుగా వెబ్‌సైట్‌లో పొందుపర్చాల్సి వచ్చిందని విద్యార్థి సంఘులు ప్రశ్నిస్తున్నాయి. ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీల్లో ఉండే సీట్లలో 30 శాతం సీట్లను మేనేజ్‌మెంట్ కోటా బీ కేటగిరిలో ఆయా కాలేజీల యాజమాన్యాలు నేరుగా భర్తీ చేసుకోవడానికి అవకాశం ఉంటుంది. అలాంటి బీ కేటగిరీ సీట్ల భర్తీకి సంబంధించిన షెడ్యూల్‌ను ఉన్నత విద్యా మండలి ఈ నెల 18నే ఎవరికీ తెలియకుండా నేరుగా తమవెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేసింది. మేనేజ్‌మెంట్ >>2

# కుండపోత

కామారెడ్డి నుండి పలు గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. భారీ వర్షానికి నాని కామారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రిలోని డయాగ్నొస్టిక్ గదిలో స్లాబు పెచ్చులు ఊడిపడ్డాయి. ఆ సమయంలో ఎవరూ లేకపోవడంతో ప్రమాదం తప్పింది. నిజామాబాద్ జిల్లాలో వాగుల ఉధృతికి లింగపూర్ రహదారి ధ్వంసమైంది. డిచ్‌పల్లి మండలం బర్దిపూర్ చెరువు అలుగు పారుతుండడంతో స్థానికులు ఆందోళన చెందుతున్నారు. ములుగు జిల్లాలోని ఏజెన్సీ ప్రాంతాల్లో వాగుల ఉధృతికి పలు గ్రామాలు వరద నీటిలో చిక్కుకున్నాయి. వాగుల ఉధృతితో చల్వాక, ఎలిశెట్టిపల్లి తదితర గ్రామాలు, గూడాలు వరద నీటిలో నానుతున్నాయి. భూపాలపల్లి జిల్లాలో విస్తృతంగా వర్షాలు కురుస్తున్నాయి. కాకతీయ ఉపరితల గనుల్లో వర్షపు నీరు చేరి బొగ్గు ఉత్పత్తి పూర్తిగా నిలిచిపోయింది. జిల్లాలోని కేశవాపూర్, పెగడపల్లి మధ్య ఉన్న వాగు ఉధృతంగా పొంగి ప్రవహిస్తుండటంతో వాహనాల రాకపోకలు స్థంభించిపోయాయి. కాళేశ్వరం వద్ద ఉభయ నదుల నుండి వచ్చే వరద నీరు పెరుగుతుండడంత స్థానికులు భయాందోళనలకు గురవుతున్నారు.

**భద్రాచలం వద్ద మొదటి ప్రమాద హెచ్చరిక జారీ**

భద్రాద్రికొత్తగూడెం జిల్లా భద్రాచలం వద్ద గోదావరి గురువారం రాత్రి 7 గంటలకు 43.8 అడుగుల ఎత్తులో ప్రవహిస్తూ 9.67,603 క్యూసెక్కుల వరద నీరు ప్రవహిస్తుంది. అయితే మధ్యాహ్నం 3.19 నిమిషాలకు 43 అడుగులకు చేరుకుని ఉగ్రరూపం దాల్చింది. వరద ఉధృతి 43 అడుగులకు చేరుకోగానే జిల్లా కలెక్టర్ డా.ప్రియాంక అలా అధికారులను అప్రమత్తం చేస్తూ 1వ ప్రమాద హెచ్చరిక ఉత్తర్వులు జారీ చేశారు. భద్రాచలం వద్ద మొదటి ప్రమాద హెచ్చరిక సమయంలో 9,32,288 క్యూసెక్కుల వరద నీరు ప్రవహిస్తుంది. జిల్లా కలెక్టర్ అదికారులను వరద ముంపు ప్రాంతాలలో పర్యటించి ప్రజలను అప్రమత్తం చేయాలని, అవసరమైతే పునరావాస కేంద్రాలకు తరలించాలని సూచించారు. భద్రాచలం నుండి చర్ల వైపు వెళ్ళు జాతీయ రహదారిపై భద్రాచలం శివారులోని రాజుపేట వద్ద నీరు ప్రవహించడంతో భారిగేడ్లు పెట్టి రక్షణ చర్యలు తీసుకోవాలని పోలీసులను ఆదేశించారు. ఇదిలా ఉండగా ఇప్పటికే చర్ల, దుమ్ముగూడెం, వెంకటాపురం, వాజేడు, మండలాలకు రహదారులపై నీరు ప్రవహించడంతో అనేక గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయి డివిజన్ వ్యాప్తంగా ప్రజారవాణా ఎక్కడిక్కడే స్థంభించిపోయింది. జిల్లా కలెక్టర్ ముంపు ప్రాంత ప్రజలు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరిగిన వెనువెంటనే అధికారులకు సమాచారం తెలియజేయాలని జిల్లా కలెక్టర్, ఐటిడిఏ, సబ్ కలెక్టర్, బూర్గంపహాడ్ తహసిల్దార్, దుమ్ముగూడెం తహసిల్దార్, చర్ల తహసిల్దార్, మణుగూరు తహసిల్దార్ కార్యాలయాల్లో కంట్రోల్ రూంలను ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు పరిస్థితులను నిశితంగా పరిశీలిస్తున్నారు.

గురువారం అర్ధరాత్రి 1 గంటలకు 36.80 అడుగులుగా ఉన్న గోదావరి క్రమక్రమంగా పెరుగుతూ ఉదయం 9 గంటలకు 40 అడుగులకు చేరుకుంది. అయితే గోదావరి ఎగువ ప్రాంతమైన లక్ష్మీబ్యారేజ్ (మేడిగడ్డ)కు భారీ స్థాయిలో వరద నీరు చేరడంతో 65 గేట్లు తెరిచి 6,22,600 క్యూసెక్కుల నీటిని గోదావరి దిగువ ప్రాంతానికి విడుదల చేశారు. సరస్వతి బ్యారేజ్ నుండి 15 గేట్లు విడుదల చేసి 18,900 క్యూసెక్కుల నీటిని విడుదల చేయగా గోదావరి ఉపనదులైన తాలిపేరు 25 గేట్లకు గాను 24 గేట్లు తెరిచి లక్ష క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు. అయితే ఇప్పటికే తాలిపేరు 74 మీటర్ల ఎత్తును కలిగి ఉండగా 71 మీటర్ల ఎత్తులో నీటి ప్రవాహం కొనసాగుతుంది. కురుస్తున్న భారీ వర్షాలకు ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రం నుండి భారీ స్థాయిలో వర్షపు నీరు చేరుతుంది. నేడు ఉదయానికి రెండువ ప్రమాద హెచ్చరిక (48 అడుగులు) చేరుకునే అవకాశం ఉన్నట్లు అధికారులు అంచనా వేస్తున్నారు.



గురువారం హైదరాబాద్‌లో ఎడతెరిపిలేని వర్షంతో కిలోమీటర్ల కొద్దీ నిలిచిపోయిన ట్రాఫిక్

భద్రాచలం పట్టణంలో కురిసిన వర్షపు నీరు భారీస్థాయిలో కరకట్ట సమీప ప్రాంతానికి ప్రవేశించింది. స్లూయిస్‌ల వద్ద భారీ మోటార్‌లు ఏర్పాటు చేయకపోవడంతో వర్షపు నీరు కరకట్ట సమీపంలో ఉన్న విస్తా కాంప్లెక్స్‌తో పాటు శ్రీసీతారామచంద్రస్వామి వారి మెట్ల మార్గం, అన్నదానసత్రం, చప్టాదిగువ ప్రాంతాలు మొత్తం వర్షపు నీటితో ముంపుకు గురైంది.

సిద్దిపేట్ జిల్లాలో కురుస్తున్న కుండపోత వర్షాలకు జనజీవనం స్థంభించింది. జిల్లాలోని బస్వాపూర్ వద్ద వాగు ఉధృతంగా ప్రవహిస్తుండటంతో రవాణా సౌకర్యాలు పూర్తిగా ఆగిపోయాయి. సిద్దిపేట్, హన్మకొండ ప్రధాన రహదారి నీట మునిగింది. మోయ తుమ్మెద వాగు ఉధృతంగా ప్రవహించడంతో లో లెవల్ వంతెనపై నుండి వరద నీరు పారుతోంది. ముందు జాగ్రత్తగా పోలీసులు రాకపోకలను నిలిపివేశారు. కొత్తగూడెం జిల్లాలో ఒక మోస్తరు నుండి భారీ వర్షాలు పడుతున్నాయి. జిల్లాలోని ఇల్లెందు నియోజకవర్గంలో వర్షం కారణంగా బొగ్గు ఉత్పత్తికి ఆటంకం ఏర్పడింది. ఇల్లందు, కోయగూడెం ఉపరితల గనుల్లో బొగ్గు తీత నిలిచిపోయింది.

జిల్లాలోని తాలిపేరు ప్రాజెక్టుకు వరద నీరు భారీగా చేరడంతో 18 గేట్లు ఎత్తి 51 వేల క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. దీంతో లోతట్టు ప్రాంతాల వారిని అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరించారు. వికారాబాద్ జిల్లాలో ఎడతెరిపి లేకుండా కురుస్తునన వర్షాలకు పంట పొలాల్లోకి భారీగా వరద నీరు ప్రవేశించింది. జనగామ జిల్లాలోని బచ్చన్నపేట్ మండలంలో కల్వర్టు తెగి కొట్టుకు పోయింది. దీంతో జనగామ నుండి సిద్దిపేట్ వెళ్లే వాహనాలకు అంతరాయం ఏర్పడింది. వరంగల్ జిల్లా వర్ధన్నపేట్ మండలం రామోజీ కుమ్మరిగూడెంలో వర్షానికి నాని ఇళ్లు కూలిపోయింది. ఇంటోని వారంతా పొలం పనులకు వెళ్లిన సమయంలో ఈ ప్రమాదం జరగడంతో ఎవరికీ ఎలాంటి ప్రాణ నష్టం జరగ లేదు. ఏకధాటి వర్షాలతో రామగుండం ఉరితల గనుల్లో బొగ్గు ఉత్పత్తి నిలిచిపోయింది.

SINGAM KUIL VIOLET THURSDAY
DrawDate on:20/07/23

DAY - SINGAM SERIES Dr No:196
1st Prize Rs.100000/- 846415
2nd Prize Rs.7000/- 61983
3rd Prize Rs.3500/-
00033 00191 06448 16562 17039
21060 37540 44598 68115 79098
4th Prize Rs.200/-
1576 1868 2846 5092 5164 5993 6039
7185 8693 9124
5th Prize Rs.100/-
0535 0647 1126 2191 2327 3755 4247
6874 7082 8371
6th Prize Rs.50/-
0093 1363 2990 4073 5422 7646 9083
0108 1424 3002 4086 5687 7837 9091
0201 1428 3054 4167 5698 7875 9139
0229 1736 3156 4293 5861 8040 9192
0259 2078 3177 4491 5949 8077 9194
0567 2084 3262 4503 5985 8173 9269
0739 2116 3334 4550 6216 8555 9482
0817 2177 3625 4702 6411 8591 9558
0890 2232 3693 4705 6921 8617 9830
0921 2244 3704 4717 7016 8806 9908
0939 2389 3719 4767 7320 8842
0958 2501 3756 4807 7389 8888
0999 2580 3863 4904 7483 8926
1175 2886 3967 5226 7576 8927
1177 2948 4056 5290 7605 9025

DAY - KUIL SERIES Dr No:196
1st Prize Rs.100000/- 353521
2nd Prize Rs.7000/- 15095
3rd Prize Rs.3500/-
14561 18636 18690 39675 53175
55947 70947 84305 87358 89882
4th Prize Rs.200/-
0137 0191 1586 4053 4872 5286 5821
5934 6680 9230
5th Prize Rs.100/-
0168 0460 1930 3632 4096 5500 6676
7123 8816 9705
6th Prize Rs.50/-
0042 2091 3259 4833 6758 8031 8876
0173 2231 3267 4866 6814 8038 8897
0599 2337 3432 4925 6848 8287 8946
0637 2370 3495 4958 6878 8371 8984
1393 2660 3623 5051 6928 8381 8987
1407 2740 3742 5128 7140 8480 9097
1618 2770 3939 5141 7142 8528 9276
1678 2782 3961 5144 7169 8551 9298
1730 2868 4032 5380 7200 8567 9505
1808 2981 4085 5498 7212 8583 9944
1913 3015 4107 5519 7473 8661
1991 3016 4123 5628 7684 8696
2005 3048 4126 6221 7773 8796
2042 3072 4185 6347 7784 8814
2060 3095 4476 6719 7939 8835

ROSA DEAR PLATINUM THURSDAY
DrawDate on:20/07/23

DAY - ROSA SERIES Dr No:196
1st Prize Rs.100000/- 269743
2nd Prize Rs.7000/- 96918
3rd Prize Rs.3500/-
03887 13886 26513 27604 40903
45011 56765 62432 86397 98651
4th Prize Rs.200/-
0404 1360 2221 3136 7303 7333 7905
8545 8755 9617
5th Prize Rs.100/-
0384 3188 3809 4173 4513 5792 7922
8394 8828 9291
6th Prize Rs.50/-
0093 1353 3133 4097 5758 7352 8695
0108 1565 3161 4137 5888 7425 8801
0153 1596 3253 4307 6066 7428 9000
0239 1750 3469 4335 6217 7629 9076
0244 1864 3594 4361 6234 7708 9079
0268 1928 3606 4388 6264 7802 9305
0415 2135 3638 4442 6398 7925 9341
0525 2428 3722 4718 6478 7973 9450
0630 2483 3903 4739 6682 8089 9644
0742 2522 3944 4789 6711 8179 9721
0782 2739 3960 4992 6722 8364
0803 2783 3999 5139 6971 8383
1030 2946 4058 5342 7027 8500
1129 3026 4077 5386 7075 8530
1139 3113 4086 5538 7266 8687

DAY - DEAR SERIES Dr No:196
1st Prize Rs.100000/- 459836
2nd Prize Rs.7000/- 49354
3rd Prize Rs.3500/-
06915 09780 10282 14439 20808
23111 31725 60206 67649 93246
4th Prize Rs.200/-
1306 2362 3908 4165 4486 6430 6687
7085 7196 8771
5th Prize Rs.100/-
0190 0530 0698 1404 2923 3784 6094
6210 6277 9904
6th Prize Rs.50/-
0217 2222 3583 4632 6131 7355 9098
0372 2543 3639 4639 6132 7465 9265
0851 2657 3752 4689 6272 7549 9323
0929 2723 3835 4844 6385 7685 9517
0992 3065 3942 4986 6465 7917 9680
1020 3074 3982 5094 6535 8178 9730
1246 3092 3984 5105 6559 8362 9773
1363 3126 4024 5161 6606 8372 9893
1540 3137 4028 5218 6813 8636 9916
1773 3144 4140 5259 6863 8837 9963
1807 3342 4353 5328 6923 8871
1863 3390 4468 5641 6928 8878
1918 3451 4522 5692 7089 8885
2033 3466 4531 6008 7253 8898
2086 3482 4612 6122 7345 9049

THANGAM VAIRAM GAME THURSDAY
DrawDate on:20/07/23

DAY - THANGAM SERIES Dr No:196
1st Prize Rs.100000/- 143672
2nd Prize Rs.7000/- 80388
3rd Prize Rs.3500/-
10633 25477 26118 33443 52981
63934 66468 75497 80393 89495
4th Prize Rs.200/-
0724 2147 3154 3871 3952 3968 4458
8487 9156 9973
5th Prize Rs.100/-
1435 2418 4950 5212 5623 5628 5806
7641 7961 8832
6th Prize Rs.50/-
0113 2691 3990 5390 6807 7976 9466
0250 2790 4219 5516 6977 8063 9506
0813 2810 4244 5642 7063 8301 9610
0992 2895 4495 5646 7115 8323 9616
1084 3008 4573 5698 7214 8384 9644
1368 3032 4638 5775 7229 8587 9850
1409 3078 4702 5912 7302 8696 9895
1442 3312 4773 5934 7364 8767 9947
1604 3318 4954 5996 7396 8896 9956
1724 3419 5027 6034 7435 8942 9979
1881 3461 5167 6290 7646 9124
1961 3475 5175 6622 7755 9176
2347 3724 5188 6628 7841 9203
2414 3774 5337 6683 7857 9238
2688 3828 5364 6724 7863 9327

DAY - VAIRAM SERIES Dr No:55
1st Prize Rs.50000/- 257648
2nd Prize Rs.7000/- 57696
3rd Prize Rs.3500/-
04306 14742 55789 72742 78209
81050 87354 93340 93404 97569
4th Prize Rs.200/-
1713 3307 3851 4202 5964 6489 7188
7529 8127 9847
5th Prize Rs.100/-
0215 0458 0508 0988 2624 3171 4223
4245 6953 9154
6th Prize Rs.50/-
0063 1444 3081 4534 6192 7799 9471
0096 1446 3098 4749 6317 7804 9484
0152 1566 3164 4928 6375 7992 9501
0179 1576 3377 5038 6594 8137 9545
0203 1681 3572 5192 6681 8190 9547
0322 1765 3723 5254 6688 8267 9557
0431 1808 3744 5346 6771 8386 9569
0446 1846 3762 5418 6808 8395 9634
0722 1853 3825 5501 6874 8450 9835
0776 2140 4014 5634 7249 8873 9843
1078 2329 4022 5760 7323 8900
1110 2839 4066 5838 7371 8931
1172 2840 4350 5899 7639 8995
1215 2853 4401 6039 7738 9090
1259 2978 4466 6123 7747 9125

NALLANERAM MANI GAME THURSDAY
DrawDate on:20/07/23

DAY - NALLANERAM SERIES Dr No:196
1st Prize Rs.50000/- 542817
2nd Prize Rs.7000/- 27382
3rd Prize Rs.3500/-
04189 20278 36799 44142 45003
45097 64350 69758 74906 85662
4th Prize Rs.200/-
0030 1514 1992 2330 2390 2622 2932
3445 4939 7934
5th Prize Rs.100/-
0869 2119 3795 5327 6284 7300 7736
7889 8749 9981
6th Prize Rs.50/-
0179 1028 2898 4171 5349 6527 8828
0199 1029 2954 4425 5498 6798 8975
0237 1048 3013 4435 5574 6913 9392
0251 1097 3196 4556 5813 7043 9397
0376 1415 3209 4581 5878 7064 9403
0441 1470 3265 4602 5897 7241 9607
0492 1867 3460 4608 5921 7430 9678
0532 1913 3461 4648 5987 7496 9762
0569 1914 3523 4674 6052 7638 9864
0709 2038 3558 4982 6106 7716 9940
0711 2245 3585 5034 6144 7733
0765 2413 3678 5048 6287 7753
0858 2485 3692 5124 6316 7969
0882 2616 3934 5224 6401 8364
0995 2762 3953 5270 6434 8736

DAY - MANI SERIES Dr No:55
1st Prize Rs.50000/- 492382
2nd Prize Rs.7000/- 02315
3rd Prize Rs.3500/-
13872 22204 45922 56886 67347
72966 75905 81647 92808 99600
4th Prize Rs.200/-
0005 2696 3717 4774 4908 6529 6934
6973 7126 9278
5th Prize Rs.100/-
0277 0278 2228 5254 5267 5797 7411
8524 9809 9932
6th Prize Rs.50/-
0486 2250 4068 5572 7024 8357 9485
0832 2418 4117 5616 7027 8487 9540
0884 2838 4184 5813 7152 8507 9550
1045 2871 4353 5899 7155 8709 9705
1081 3033 4356 6007 7273 8757 9768
1085 3445 4395 6050 7590 8836 9850
1455 3501 4825 6283 7682 8913 9906
1473 3515 4830 6413 7760 8954 9920
1778 3537 4858 6506 7860 8973 9934
1909 3568 5002 6538 7927 9027 9977
2019 3585 5007 6539 7956 9028
2159 3748 5171 6645 8023 9120
2182 3754 5189 6693 8033 9247
2196 3949 5424 6883 8058 9406
2241 4051 5541 6932 8128 9411

KUMARAN VISHNU FIRE THURSDAY
DrawDate on:20/07/23

DAY - KUMARAN SERIES Dr No:196
1st Prize Rs.50000/- 934174
2nd Prize Rs.7000/- 54893
3rd Prize Rs.3500/-
04944 07402 26122 26181 28902
49219 81454 85785 90716 99380
4th Prize Rs.200/-
2525 4588 4833 4992 5910 7122 7510
7974 8940 9168
5th Prize Rs.100/-
0119 1399 2971 3796 4234 4347 4786
5015 5592 9730
6th Prize Rs.50/-
0017 1335 2628 4337 6166 7329 8880
0020 1422 2738 4400 6265 7445 8953
0056 1477 2759 4438 6278 7459 8967
0189 1482 2764 4512 6361 7548 9298
0228 1527 2772 4575 6500 7572 9301
0271 1561 2992 4725 6644 7585 9488
0380 1699 3253 4910 6648 7787 9549
0600 1738 3275 5228 6680 8029 9593
0767 1765 3351 5281 6801 8288 9829
0930 1884 3565 5318 6965 8358 9874
0969 2070 3698 5339 7023 8419
1049 2112 3729 5386 7028 8683
1131 2200 3755 5653 7241 8727
1153 2500 4233 5865 7264 8783
1180 2608 4288 5972 7308 8791

DAY - VISHNU SERIES Dr No:196
1st Prize Rs.50000/- 876582
2nd Prize Rs.7000/- 65234
3rd Prize Rs.3500/-
00713 00738 11591 13101 17755
22542 24032 26396 72159 94873
4th Prize Rs.200/-
0511 1122 2404 3351 3458 3658 4229
4583 6595 7711
5th Prize Rs.100/-
0256 0332 1333 3906 5942 8360 8369
8538 8700 9363
6th Prize Rs.50/-
0276 2270 3673 5511 6434 8001 9320
0334 2326 3765 5527 6481 8179 9400
0565 2346 3793 5534 6494 8230 9459
0625 2748 3895 5650 6786 8303 9485
0675 2800 4104 5655 6886 8391 9664
0811 2863 4124 5808 6964 8465 9691
0815 2907 4460 5831 7023 8529 9805
1121 2982 4514 5875 7122 8540 9851
1303 2990 4552 5919 7196 8545 9888
1312 3012 4699 6125 7450 8598 9965
1316 3282 4725 6132 7504 8751
1422 3319 5050 6195 7571 8761
1443 3457 5272 6209 7708 9073
1748 3589 5450 6221 7823 9110
2166 3600 5485 6402 7994 9167

SWARNALAXMI LION SILVER THURSDAY
DrawDate on:20/07/23

SWARNALAXMI SERIES Dr No:196
1st Prize Rs.50000/- 169807
2nd Prize Rs.7000/- 82725
3rd Prize Rs.3500/-
14401 25519 36619 47717 58959
69145 71863 82205 93153 93386
4th Prize Rs.200/-
0027 0059 0217 2908 2916 4474 5469
7281 8005 9150
5th Prize Rs.100/-
1014 1576 3307 4192 5014 5238 5918
8178 9597 9637
6th Prize Rs.50/-
0131 1780 3431 4940 5998 7241 8955
0341 1864 3451 5066 6156 7502 9140
0391 1950 3724 5175 6441 7529 9266
0467 1978 3755 5198 6491 7582 9517
0698 2038 3790 5201 6501 7624 9560
0749 2231 3828 5235 6557 7637 9600
0847 2315 3951 5436 6639 7808 9659
0924 2360 3983 5447 6650 7822 9692
1024 2429 4154 5574 6754 8033 9735
1158 2522 4252 5578 6784 8145 9796
1221 2620 4319 5707 6785 8468
1392 2622 4358 5729 6910 8768
1403 2668 4811 5809 6926 8903
1478 2848 4879 5836 6993 8931
1731 3181 4916 5948 7054 8934

DAY - LION SERIES Dr No:55
1st Prize Rs.50000/- 681748
2nd Prize Rs.7000/- 68213
3rd Prize Rs.3500/-
13241 24637 35696 46427 46527
57546 68764 79654 81394 92387
4th Prize Rs.200/-
0229 0733 1262 4285 4778 5250 5413
5494 8715 8716
5th Prize Rs.100/-
1507 2774 3315 5160 5955 6070 7275
7944 8692 9962
6th Prize Rs.50/-
0134 1975 3412 4682 5748 6901 9312
0358 2228 3536 4707 5798 7162 9429
0653 2283 3571 4736 5951 7187 9507
0712 2356 3581 4761 6036 7447 9582
0774 2397 3677 4886 6065 7450 9589
0778 2408 3763 5032 6101 7528 9594
0782 2477 3786 5205 6207 7537 9924
0984 2602 3791 5290 6214 7702 9934
0995 2831 3861 5325 6361 8005 9971
1052 2878 3967 5397 6406 8096 9992
1130 2900 4061 5407 6422 8264
1403 2908 4190 5436 6502 8399
1549 3004 4382 5575 6605 8524
1562 3094 4528 5612 6642 8960
1749 3206 4565 5635 6655 9224

# మణిపూర్‌లో దారుణం

జరుగుతున్నందున సామాజిక మాధ్యమాలు భారత చట్టాలకు అనుగుణంగా వ్యవహరించాలి' అని కేంద్రం పేర్కొన్నట్లు సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. మరోవైపు నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించినందుకు ట్విట్టర్‌పై కేంద్రం చర్యలు తీసుకోనున్నట్లు తెలుస్తోంది. సంఘటన పూర్వాపరాలిలా ఉన్నాయి. మణిపూర్ లోయప్రాంతాల్లో గత మే 3వ తేదీ మైతీ మెజార్టీ ఉన్న ప్రాంతంలో కుకీలకు కొండప్రాంతాల్లో మెజార్టీ ఉంది. రెండునెలలుగా ఈరెండుతెగలమధ్య హింసకొనసాగుతున్న సంగతి తెలిసిందే. హింసనుంచి తప్పించుకోడానికి ఒక కుటుంబం సమీపంలోని అరణ్యంలోకి వెళ్లేందుకు బయటికి వచ్చింది. ఈలోపే మే 4వ తేదీన రెండు తెగలమధ్య మళ్లీ హింస రాజుకుంది. ముగ్గురు మహిళలు, 567 ఏళ్ల వ్యక్తి, 19 ఏళ్లకుమారుడు, 21 ఏళ్లకుమార్తె మరో ఇద్దరు మహిళలు ఈ గ్రూపులో ఉన్నారు. 42 ఏళ్ల, 52 ఏళ్ళ మహిళలపై దుండగులు చుట్టుముట్టి వారిని హింసించారు. నాంగ్‌పాక్ సెక్మాయి పోలీస్ స్టేషన్‌పరిధిలోనే ఈ దాడిజరిగింది. పోలీస్‌స్టేషన్‌కు రెండు కిలోమీటర్ల దూరంలోనే వెయ్యిమందికిపైగా ఉన్న గుంపు దాడికి పాల్పడింది. 19 ఏళ్ల యువకుడిని హత్యచేసారు. తన సోదరిని రక్షించాలని ప్రయత్నించిన యువకుడు బలి అయిపోయాడు. 21 ఏళ్ల మహిళను సమీపంలోకి అడవుల్లోకి తీసుకెళ్లా అత్యాచారంచేసారు. అంతేకాకుండా ఇద్దరుమహిళలను పూర్తి వివస్త్రలనుచేసి ఊరేగించినట్లు తెలుస్తోంది. 18వ తేదీ నమోదయిన ఈకేసును నాంగ్‌పాక్ సెక్మాయి స్టేషన్‌కు బదలాయించారు. రెండునెలలుగా ఇంటర్నెట్ బంద్‌కావడంతో ఈ విడియోగురువారం దర్శనమించింది. భారీ ఎత్తున వైరల్ కావడంతో దేశవ్యాప్తంగా తీవ్ర నిరసనలు వ్యక్తం అయ్యాయి. ఈ ఇద్దరినీ వీధుల్లో ఊరేగిస్తూ దుండగులు వారి శరీరభాగాలను తాకుతూ హింసించడం కనిపించిందని విమర్శలు వెల్లువెత్తాయి. ఈసంఘటన పార్లమెంటు ఉభయసభలను కుదిపేసింది. న్యాయవ్యవస్థసైతం జోక్యంచేసుకుని తీవ్ర హెచ్చరికలుచేయడంతో ఇపుడు ఫోకస్ మొత్తం మణిపూర్‌పై మళ్లింది.

**సిఎంకు స్మృతి ఇరానీ ఫోన్..**

ఘటనపై కేంద్ర మంత్రి స్మృతి ఇరానీ తీవ్రంగా స్పందించారు.' మణిపూర్‌లో ఇద్దరు మహిళలపై లైంగిక దాడికి పాల్పడి వారిని నగ్నంగా ఊరేగించిన ఘటన అత్యంత అమానవీయం. దీనిపై వెంటనే రాష్ట్ర సిఎం బీరేన్ సింగ్‌కు ఫోన్ చేసి ఆరా తీశా. ఘటనపై దర్యాప్తు చేపడతున్నామని, బాధ్యులను కఠినంగా శిక్షిస్తామని ఆయన హామీ ఇచ్చారు' అని ఆమె ట్విట్టర్‌లో పేర్కొన్నారు. ఈ ఘటన నేపథ్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి బీరేన్ సింగ్‌పై తీవ్ర విమర్శలు వస్తున్నాయి. ఆయనను పదవి నుంచి తొలగించాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి. ఈ క్రమంలోనే సిఎం స్పందిస్తూ ఘటనను సుమోటోగా పరిగణించి కేసు నమోదు చేశామని తెలిపారు. దర్యాప్తు జరుగుతోందని, నిందితులకు కఠిన శిక్ష పడేలా చూస్తామని తెలిపారు.

**నిందితుడి అరెస్టు..**

ఘటనపై దర్యాప్తు చేపట్టిన పోలీసులు ప్రధాన నిందితుడిని అరెస్టు చేసినట్లు తెలిపారు. వైరల్ అయిన వీడియో ఆధారంగా నిందితుడిని గురువారం అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. మే 4న ఘటన చోటు చేసుకోగా, బుధవారం ఈ వీడియో వైరల్ అయింది. వీడియోలో కనిపించిన మహిళల చుట్టూ కొందరు పురుషులున్నారు. వారంతా కలిసి సమీపంలోని పొలంలో బాధిత మహిళలపై అత్యాచారం చేశారని ఓ ఆదివాసీ సంస్థ ఆరోపించింది.

**' ఇండియా' మౌనంగా ఉండదు: రాహుల్ గాంధీ**

ఘటనపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.' మోడీ మౌనం, చేతకాని తనం వల్లే మణిపూర్‌లో అరాచకాలు జరుగుతున్నాయి. కానీ' ఇండియా' ఉండదు. మణిపూర్ ప్రజలకు మేం అండగా ఉంటాం. శాంతి మన ముందున్న ఏకైక మార్గం' అని కేంద్ర సర్కారుపై ట్విట్టర్‌లో మండిపడ్డారు. ఇలాంటి ఘటన సిగ్గుచేటని ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి వాటిని సహించకూడదని అన్నారు.

**దిగ్భ్రాంతికరం: అక్షయ్ కుమార్**

ఘటనపై బాలీవుడ్ నటుడు అక్షయ్ కుమార్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.' మణిపూర్ ఘటనకు సంబంధించిన వీడియో చూసి ఆవేదన చెందా. నిందితులకు అత్యంత కఠిన శిక్ష పడుతుందని ఆశిస్తున్నాం. అప్పుడే మరొకరు ఇలాంటి పనులు చేయాలని కూడా ఆలోచించలేరు' అని ఆయన ట్వీట్ చేశారు.



గురువారం భద్రాచలం వద్ద ఉధృతంగా వరద గోదావరి

# అప్రమత్తంగా ఉండాలి

భద్రాచలంలో ముంపునకు గురయ్యే అవకాశాలు లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు వీలుగా యుద్ధ ప్రాతిపదికన సహాయ చర్యలు చేపట్టేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. గతంలో వరదల సందర్భంగా సమర్థవంతంగా పనిచేసిన అధికారుల సేవలను వినియోగించుకోవాలని సిఎం తెలిపారు. ప్రస్తుతం హైదరాబాద్ కలెక్టర్‌గా పనిచేస్తున్న దురిశెట్టి అనుదీప్‌ను తక్షణమే బయలుదేరి భద్రాచలం వెళ్లి అక్కడ పరిస్థితులను బట్టి సహాయక చర్యలు చేపట్టేందుకు సిద్ధంగా ఉండానలి సిఎం ఆదేశించారు. రాష్ట్ర సచివాలయంలో పాటు,కలెక్టరేట్‌లో ఎమ్మార్వో కార్యాలయాల్లో కంట్రోల్ రూంలను ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. సహాయక చర్యల కోసం హెలికాప్టర్లను ఎన్డీఆర్ఎఫ్ దళాలను అందుబాటులో ఉంచాలని సిఎం ఆదేశించారు. సిఎం ఆదేశాల మేరకు కంట్రోల్ రూం సహా హెలికాప్టర్లు సంబంధిత సహాయ చర్యలకు అవసరమయ్యే అన్ని ఏర్పాట్లను చేసిన అధికార యంత్రాంగం,భద్రాచలంలో సహాయ చర్యలకు సిద్ధంగా ఉందన్నారు. రెవెన్యూ,పంచయాతీరాజ్, వైద్య ఆరోగ్యశాఖ ,డిసాస్టర్ మేనేజ్మెంట్, సహా సంబంధిత శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలని, ఇందుకు సంబంధించి సమన్వయంతో తక్షణ చర్యలు చేపట్టాలని సిఎం ఆదేశించారు. ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారిని సిఎం కెసిఆర్ ఆదేశించారు. ఎటువంటి పరిస్థితులు తలెత్తినా ఎదుర్కొనేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉండాలని సిఎం కెసిఆర్ స్పష్టం చేశారు.

# తెలంగాణ ఐటి పాలసీపై తమిళనాడు ఆసక్తి

విస్తరించాలన్న లక్ష్యంతో వరంగల్, మహబూబ్‌నగర్, ఖమ్మం, నిజామాబాద్, సిద్దిపేట లాంటి పరిశ్రమలలో ఐటి టవర్లను పూర్తిగా ప్రభుత్వ ఖర్చుతో ఏర్పాటు చేశామన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఐటి పరిశ్రమ అభివృద్ధి కోసం చేపట్టిన విషయాలన్నింటి గురించి సావధానంగా తెలుసుకున్న మంత్రి పిటిఆర్ బృందం తెలంగాణ ప్రభుత్వ విధానాలు, పాలసీలపై ప్రశంసలు కురిపించారు.నూతనంగా తమిళనాడు ఐటి శాఖమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తమకు ఈ పర్యటన ఉపయుక్తంగా ఉంటుందన్న నమ్మకాన్ని వ్యక్తం చేశారు. ఇక్కడి ఆదర్శవంతమైన విధానాలను తమిళనాడులతో అమలు చేసేందుకు ప్రయత్నం చేస్తామన్నారు. హైదరాబాద్ కేంద్రంగా ఐటి పరిశ్రమ ఎదుగురుతున్న తీరు అద్భుతం అని ప్రశంసించిన పిటిఆర్, తెలంగాణ రాష్ట్ర ఐటి శాఖ ద్వారా చేపట్టిన అనేక ఇతర కార్యక్రవలు కూడా తమకు స్పూర్తినిచ్చాయన్నారు. తమ పర్యటనకు అన్ని విధాలుగా సహకరిస్తున్న తెలంగాణ ప్రభుత్వానికి ముఖ్యంగా ఐటి మంత్రి కెటిఆర్‌కు పిటిఆర్ దన్యవాదాలు తెలిపారు. మంత్రి పిటిఆర్ బృందం శుక్రవారం సైతం పర్యటించి ఐటి శాఖల కార్యక్రవలను అధ్యయనం చేసి శనివారం తమిళనాడు వెళ్లనున్నారు.

# ఇంజినీరింగ్ మేనేజ్‌మెంట్ కోటా సీట్ల షెడ్యూల్

కోటా సీట్ల కోసం ఇప్పుడు నోటిఫికేషన్‌ను ఇవ్వాలని ఉన్నత విద్యా మండలి షెడ్యూల్ జారీ చేసింది. కానీ వాస్తవానికి చాలా కాలేజీల్లో అంటే సుమారు 80 నుంచి 90 శాతంకు పైగా కాలేజీల్లో బీ కేటగిరీ సీట్లు భర్తీ అయ్యాయి. ఇప్పుడు ఇచ్చిన షెడ్యూల్‌లో వారి వివరాలను అప్‌లోడ్ చేసి కాలేజీలు చేతులు దులుపుకుంటాయి. ప్రతి ఏడు ఇదేతంతు జరుగుతున్నా ఉన్నత విద్యా మండలి ఇలాగే వ్యవహరిస్తోందని విమర్శలు ఉన్నాయి. ఈ ఏడాదికి 2023-24 విద్యా సంవత్సరానికి సంబంధించి బీటెక్, బీఈ, బీ ఫార్మసీ, డీ ఫార్మసీ సీట్ల భర్తీకి షెడ్యూల్‌ను ప్రటకించింది. ఈ షెడ్యూల్ ప్రకారం ఈ నెల 20 నుంచి 31 వరకు ఆయా కాలేజీలు తమ కాలేజీల్లో బీ కేటగిరిలో సీట్లను భర్తీ చేయనున్నట్లు పేర్కొంటూ మూడు భాషల్లోని లీడింగ్ పత్రికల్లో నోటిఫికేషన్‌ను జారీ చేయాలని సూచించింది. తెలుగు, ఇంగ్లీష్, ఉర్దూ పత్రికల్లో లీడింగ్ పేపర్లలో నోటిఫికేషన్‌ను ఇవ్వాల్సి ఉంటుంది. అలాగే కాలేజీ వెబ్‌సైట్‌లో కూడా నోటిఫికేషన్‌ను పొందుపర్చాలి.

ఈ నెల 31 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులను స్వీకరించాలి. దరఖాస్తులను స్వీకరించిన అనంతరం ఆగస్టు 31 వరకు అడ్మిషన్ల ప్రక్రియను పూర్తి చేయాలని సూచించింది. పూర్తయిన అడ్మిషన్లకు సంబంధించిన వివరాలను సెప్టెంబర్ 15 లోపు ఉన్నత విద్యా మండలికి సమర్పించాలని షెడ్యూల్‌లో పేర్కొంది. రాష్ట్రంలో 155 ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీల్లో లక్షకుపైగా ఇంజినీరింగ్ సీట్లు ఉన్నాయి. వాటిలో మేనేజ్‌మెంట్ కోటా బీ కేటిగిరిలో సుమారు 30వేలకు పైగా సీట్లు ఉంటాయి.

## వారం - వర్జ్యం

**21-7-2023 శుక్రవారం**
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం, అధిక శ్రావణ మాసం, శుక్ల పక్షం, కార్తి పుష్యమి చవితి పూర్తి; మఖ మ.12-01
వర్జ్యం రా.08-50 ల 10-35
రా.కా.ఉ.10-30-12.00
యమగండం మ.3-00 ల 4-30 వ
దుర్ముహూర్తం ఉ.8-24 ల 9-12 వ
మ.12-24 ల 1-12 వ

## వార్తాఫలం

**మేషం:** ప్రయాణం లాభిస్తుంది. కోర్టు వ్యవహారాలు సానుకూలంగా ఉంటాయి.

**వృషభం:** గృహ సౌఖ్యం. వాహన యోగం. క్రయ-విక్రయాలు బాగుంటాయి.

**మిథునం:** పేరు ప్రతిష్ఠలు లభిస్తాయి. ఆర్థికంగా బాగుంటుంది.

**కర్కాటకం:** ఉన్నతాధికారం లభిస్తుంది. సంతానాభివృద్ధి సంతృప్తికరం.

**సింహం:** దేశాంతర ప్రయాణ సూచనలు న్నాయి. మిత్రులను కలుసుకుంటారు.

**కన్య:** బంధు, మిత్రులతో మనస్పర్థలు. వృత్తి రంగాల్లోని వారికి బాగుంటుంది.

**తుల:** ఆరోగ్య సమస్యలుంటాయి. వృథా ఖర్చులు అధికం. ఆలోచనలు అస్థిరం.

**వృశ్చికం:** అకారణంగా ఆందోళన చెందు తారు. వివాదాలకు దూరంగా ఉండండి.

**ధనుస్సు:** ఖర్చులు అధికం. అనుకున్నది సాధించలేకపోవచ్చు. చర్చలు ఫలిస్తాయి.

**మకరం:** రుణాలు తీరుస్తారు. క్రయ-విక్రయాలు ఆర్థికంగా బాగుంటాయి.

**కుంభం:** ఆర్థిక ఇబ్బందులను అధిగమి స్తారు. పనుల్లో ప్రతికూలతలుంటాయి.

**మీనం:** ఉద్యోగులకు ఆర్థికంగా బాగుంటుంది. వ్యాపారులకు యథాతథం.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# ఆరోగ్యం ఎలా ఉంది?

చర్చించాలని ప్రధాని మోడీని ఆమె కోరినట్లు కాంగ్రెస్ సభ్యుడు అధిర్ రంజన్ చౌధరి వెల్లడించారు. మరోవైపు మణిపుర్‌లో మహిళలను నగ్నంగా ఊరేగించిన ఘటనపై తీవ్రంగా స్పందించిన ప్రధాని మోడీ ఆ దారుణానికి పాల్పడిన వారిలో ఏ ఒక్కరినీ వదలమని స్పష్టం చేశారు. ఆ ఘటన140 కోట్ల మంది భారతీయులను సిగ్గుపడేలా చేసిందన్న ఆయన కుమార్తెలకు జరిగిన అన్యాయాన్ని ఎన్నటికీ క్షమించలేమన్నారు.

# కిషన్‌రెడ్డి బైఠాయింపు

తీరుపై ఆయన తీవ్ర స్థాయిలో మండిపడ్డారు.తనని ఇక్కడే చంపేయాలని పోలీసులతో వాగ్వాదానికి దిగారు.ఎవరు ఊహించని విధంగా ఆయన జాతీయ రహదారిపై బైఠాయించడంతో ఆయన వెంట ఉన్న దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్ రావు,బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బుక్క వేణుగోపాల్ వారి అనుచరులు జాతీయ రహదారిపై బైఠాయించడంతో ట్రాఫిక్‌కు తీవ్ర అంత రాయం ఏర్పడింది.ఓవైపు టోల్గేట్ ద్వారా ఔటర్ రింగ్ రోడ్డుపైకి వెళ్లే వాహనాలు మరోవైపు బెంగళూరు జాతీయ రహదారిపై వెళ్లే వాహనాలు నిలిచిపోయా యి. బిజెపి నాయకులు ,కార్యకర్తలు పోలీసులకు వ్యతిరేకంగా బిఆర్ఎస్ ప్రభుత్వానికి ముఖ్యమంత్రి కెసిఆర్‌కు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.అనంతరం రచకొండ సిపి చౌహన్,మహేశ్వరం డిసిపి చింతమనేని శ్రీనివాస్,పోలీసులు కిషన్ రెడ్డిని ,రఘునందన్ రావు ,చింతల రామచంద్రారెడ్డిని బలవంతంగా వాహనాల్లో ఎక్కించి హైదరాబాద్ నగరంలోని బిజెపి కార్యాలయానికి తరలించారు.బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బుక్క వేణుగోపాల్ ఇతర నాయకులు,కార్యకర్తలను నందిగామ పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

# రెండ్రోజులు సెలవులు

ప్రకటించారు. ఇందుకు సంబంధించిన ఆదేశాలు ఇవ్వాలని సీఎస్‌ను ముఖ్యమంత్రి ఆదేశించారు. ఎడ తెరపిలేని వర్షాల కారణంగా జీహెచ్‌సీఎం పరిధిలోని అన్ని రకాల విద్యాసంస్థలు సహా అన్ని ప్రభుత్వ కార్యాలయాలకు శుక్ర, శనివారాలు రెండు రోజులపాటు సెలవులు ప్రకటించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారిని ముఖ్యమంత్రి కె చంద్రశేఖరరావు ఆదేశించారు. వైద్యం, పాల సరఫరా తదితర అత్యవసర సేవలు కొనసాగుతాయని సీఎం తెలిపారు. ఇదే సందర్భంలో ప్రైవేటు సంస్థలు కూడా వారి వారి కార్యాలయాలకు సెలవులు ప్రకటించేలా చర్యలు చేపట్టాలని కార్మికశాఖను సీఎం కేసీఆర్ ఆదేశించారు.

అయితే రాష్ట్రంలోని విద్యా సంస్థలకు గురువారం, శుక్రవారం ఇప్పటికే సెలవులను ప్రకటించిన నేపథ్యంలో జీహెచ్ఎంసీ పరధిలోని విద్యాసంస్థలకు శనివారం కూడా సెలవులు కొనసాగనున్నాయి. విద్యా సంస్థలు తిరిగి సోమవారం ప్రారంభం కానున్నాయి.

# వారంలోపు పదోన్నతుల షెడ్యూల్ ప్రకటించాలి

### లేకపోతే డైరెక్టరేట్ ముట్టడిస్తాం: పిఆర్‌టియు తెలంగాణ

**హైదరాబాద్, జులై 20, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఉపాధ్యాయుల పదోన్నతుల షెడ్యూల్‌ను వారం రోజుల్లో ప్రకటించాలని పీఆర్‌టీయూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. లేకపోతే పాఠశాల డైరక్టరేట్‌ను ముట్టడిస్తామని సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎం చెన్నయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుంకరి భిక్షం గౌడ్ హెచ్చరించారు. బదలీల కేసు మరో వారం రోజులు వాయిదా వేయడం చూస్తుంటే ఈ కేసు కొలిక్కి వచ్చే అవకావం లేదని.. అసెంబ్లీ ఎన్నికలు ముంచుకొస్తున్న తరుణంలో కొందరు స్వార్థపూరితమైన ఆలోచనలతో ఉపాధ్యాయులను రెచ్చగొడుతూ పబ్బం గడుపుతున్నారని వారు మండిపడ్డారు. అనాలోచితంగా బదలీల జీవో చట్టబద్ధతను ప్రశ్నిస్తూ లక్షలు ఖర్చు చేస్తూ ఉపాధ్యాయుల భవిష్యత్‌తో చెలగాటం ఆడుతున్నారని వారు మండిపడ్డారు. ప్రభుత్వం మరొకసారి ఆలోచించి గత 9 సంవత్సరాలుగా ఎలాంటి పదోన్నతులు లేకుండా ఒకటే క్యాడర్‌లో రిటైర్ అవుతున్నారని.. ఏ డిపార్ట్‌మెంట్‌లోనూ లేని ఈ పనిష్మెంట్ ఉపాధ్యాయులకే ఎందుకని వారు ప్రభుత్వానిన, అధికారులును ప్రశ్నించారు. విద్యాధికారులు ప్రభుత్వానికి సరైన విధానాన్ని వివరించి తక్షణమే కోర్టు కేసుతో సంబంధం లేని పదోన్నతుల ప్రక్రియను ప్రారంభించి విద్యారంగాన్ని కాపాడాలని చెన్నయ్య, భిక్షం గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వేలాది జీహెచ్‌ఎంలు, స్కూల్ అసిస్టెంట్స్ ఖాళీగా ఉన్నాయని.. వెంటనే వాటిని భర్తీ చేసి ఇటు ఉపాధ్యాయుల హక్కులను, విద్యార్థుల భవిష్యత్‌ను కాపాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

# మణిపూర్ ఘటన అమానవీయం

- ఓటుబ్యాంకు కోసం విద్వేషం రెచ్చగొట్టడం తగదు
- ప్రజల కోసం పనిచేయని కేంద్రంలోని బిజెపి సర్కార్
- మోడీ అమిత్‌షా, కిషన్‌రెడ్డి క్షమాపణలు చెప్పాలి
- కాంగ్రెస్ ఎమ్మెల్యే సీతక్క

**హైదరాబాద్, జులై 20, ప్రభాతవార్త:** ఈశాన్య రాష్ట్రాల ప్రత్యేక హక్కును కాలరాచి అక్కడి ప్రజలపై అణిచివేత ప్రయోగించి అందినకాడికి దోచుకొని దోస్తులకు పెట్టడానికే ఒక పథకం ప్రకారం బిజెపి పాలకులు మహిళలపై పసిపిల్లలపై అమానవీయంగా దాడులు చేస్తున్నదని కాంగ్రెస్ ఎమ్మెల్యే సీతక్క విమర్శించింది. గురువారం గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడుతూ భారతదేశం అంటేనే భిన్నత్వంలో ఏకత్వం అలాంటి దేశంలో ఓటుబ్యాంకు కోసం బిజెపి విద్వేషం రెచ్చగొడుతుందని ఆమె నిందించారు. మణిపూర్‌లో కుకి గిరిజన మహిళలను ఇద్దరిని నగ్నంగా వూరేగించి సామూహిక అత్యాచారంచేయడంను మోడి ప్రభుత్వం ప్రొత్సహిస్తుందని ఆమె ఆరోపించారు. మణిపూర్ ముఖ్యమంత్రి అంటడు ఇలాంటివి వందలు జరుగుతన్నాయి ఇదేమి కొత్తకాదు, మొదటి కూడా కాదు ప్రధానమంత్రికి ముఖ్యమంత్రికి ఏం జరుగుతుందో కనీసం సమాచారం ఇచ్చి పుచ్చుకోవడం లేదు. దాదాపు నాలుగు నెలలనుంచి మంటలలో వుంటే కొట్లాలు జరుగుతుంటే ప్రధానమంత్రి మౌనవ్రతం పాటిస్తున్నాడు తప్ప ఒక్క రోజు సమస్యగురించి మాట్లాడలేదు ఆ ప్రాంతం సందర్శించలేదు, అక్కడ శాంతిని నెలకొలిపే ప్రయత్నం కూడా చేయలేదు. కనీసం స్పందించన దాఖలాలు లేవు. ఇంత దుర్మార్గంగా మోడి బిజెపి ప్రభుత్వం వ్యవహరించడం వల్లే అక్కడ వందలాది మంది అణగారిన ప్రజలు వందలాది హత్యాచారంకు గురై చనిపోతున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఈశాన్య రాష్ట్రాల స్పెషల్ డెవలప్‌మెంట్ అథారిటి కమిటీ కి తెలంగాణ బిజెపి అధ్యక్షుడు కిషన్ రెడ్డి చైర్మన్‌గా కొనసాగుతున్నాడు. కిషన్‌రెడ్డి ఏనాడు స్పందించలేదు. వాళ్ళకు ఎంతసేపు అక్కడి సంపదకొల్లగొట్టడం ఓట్లు రాజకీయాలే ఇదివారి లక్ష్యం మాత్రమే కానీ ప్రజలను శాంతియుతంగా జీవింపచేద్దాం అనే లక్ష్యం బిజెపిది కాదు. యునైటెడ్ ఇండియా టీమ్ కూడా మణిపూర్ కోసం పని చేస్తుందని, ఆర్మీ, మీడియా బిజెపి చేతుల్లో వుండటంతో అక్కడ కుకి జాతిపై జరుగుతున్న మారణహోమం బయటకు రావడంలేదని ఆమె అన్నారు. మణిపూర్ ప్రజలకు ప్రధానమంత్రి నరేంద్రమోడి, అమిత్‌షా, కిసన్‌రెడ్డి బహిరంగ క్షమాపణలు చెప్పాలని ఆమె అన్నారు. లేదంటే రాజీనాచేసి అక్కడ రాజీ చేసే ప్రయత్నం మరొకరికి ఇవ్వాలని ఆమె డిమాండ్ చేశారు. మానవహక్కులు కాలరాసే ఘటనలు బిజెపి పాలిత రాష్ట్రాలలోనే ఎక్కవగా జరుగుతుంటాయని ఆమె ఈ సందర్భంగా ఉదహరించారు. మేం మోడి నుంచి కూడా పెద్దగా దేశప్రజలు ఆశించడంలేదు. ఆయన 2002, 2003లో గుజరాత్ సిఎంగా ఉన్నపుడు గోద్రా ఘటన సాకుగా చేసి వేలాది మంది మహిళలు తమ మానప్రాణాలను కుటుంబలాలను పోగొట్టుకున్నారు. మతం కులం బిజెపి విద్వేషం రెచ్చగొడుతన్నారు. బాధితలు ఎవరైతే దాడులకు అణిచివేతకు గురవుతున్నవారి బాసటగా కాంగ్రెస్ ఉంటుంది. లౌకిరాజ్యం స్థాపనచేస్తుంది. మహిళలపై అత్యాచార ఘటన జరిగిన 79 రోజులకు ఈ సంఘటన బహిర్గతం అయింది. ఈసంఘటన బహిర్గతం చేసిన సామాజిక మాద్యమాలపై కేసులు పెట్టడానికి బిజెపి ప్రభుత్వం ప్రయత్నం చేయడం ఎలాగుందంటే మేం భయోత్పాతం సృష్టిస్తాం మీరు బయటకు చెప్పుకోవద్దనే విధంగా వుందని ఆమె అన్నారు. మణి పూర్ లో దారుణం జరిగిన తరువాత 79రోజులకు ప్రధా న మంత్రి మోడి స్పందించారని సీతక్క అన్నారు.



గురువారం గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడుతున్న కాంగ్రెస్ ఎమ్మెల్యే సీతక్క

# భారీ వర్షాల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలి

- వైద్య సేవలకు అంతరాయం లేకుండా చూడాలి
- వైద్య, ఆరోగ్య శాఖ అధికారులను ఆదేశించిన మంత్రి హరీశ్‌రావు

**హైదరాబాద్, జులై 20, ప్రభాతవార్త:** రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో వైద్య, ఆరోగ్య శాఖ అధికారులు అప్రమత్తంగా ఉండాలని మంత్రి హరీశ్‌రావు ఆదేశించారు. వైద్య సేవలను అందించడంలో ఎలాంటి అవాంతరాలు ఎదురు కాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని మంత్రి అధికారులను ఆదేశించారు. వైద్య, ఆరోగ్య శాఖ అధికారులతో మంత్రి హరీష్ రావు గురువారం సచివాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్ ను నిర్వహించారు. ఈ సమావేశంలో వైద్య, ఆరోగ్య శాఖ కార్యదర్శి రిజ్వీ, డీఎంఈ రమేష్ రెడ్డి, డీహెచ్ శ్రీనివాసరావు, సీఎం ఓఎస్డీ గంగాధర్, తెలంగాణ వైద్య విధాన పరిషత్ కమిషనర్ డాక్టర్ అజయ్ కుమార్, ఆయూష్ డైరక్టర్ హరి చందనతోపాటు జిల్లాల వైద్యాధికారులు పాల్గొన్నారు. ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాల నేపథ్యంలో వైద్య, ఆరోగ్య శాఖ పూర్తి అప్రమత్తంగా ఉండాలని, ప్రజలకు వైద్య సేవలను అందించడంలో ఎలాంటి అవాంతరాలు లేకుండా చూడాలని మంత్రి అధికారులను ఆదేశించారు. సబ్ సెంటర్ స్థాయి నుంచి హైదరాబాద్‌లోని ప్రధాన ఆసుపత్రుల వరకు వైద్య సిబ్బంది పూర్తి సంసిద్ధతతో ఉండి.. ఏ ఒక్కరికీ ఇబ్బంది కలగకుండా చూడాలన్నారు. సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు ఏజెన్సీ ప్రాంతాల్లో ప్రజలకు ఎవర్జెన్సీ వైద్య సేవలు, అందించే విషయంలో అవసరమైతే హెలికాప్టర్ సేవలు వినియోగించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. ప్రజలకు నిరంతరం వైద్య సేవలు అందించేందుకు గానూ రాష్ట్రస్థాయిలో 24 గంటలు స్టేట్ లెవల్ కమాండ్ కంట్రోల్ సెంటర్ 040- 24651119 ఏర్పాటు చేసినట్టు మంత్రి తెలిపారు. ఇదే విధంగా జిల్లా స్థాయిలో కాల్‌సెంటర్‌ను ఏర్పాటు చేయాలని జిల్లా వైద్యాధికారులను మంత్రి ఆదేశించారు. దానిపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. 108, 102 వాహన సేవలు పూర్తిస్థాయిలో వినియోగించాలన్నారు. గర్భిణులను ఇంటి నుంచి ఆసుపత్రికి.. ఆసుపత్రి నుంచి ఇంటికి చేర్చేందుకు అమ్మఒడి వాహన సేవలను వినియోగించాలన్నారు. కేసీఆర్ కిట్ డేటా ఆధారంగా గర్భిణులు డెలివరీ డేట్‌ను ముందుగానే తెలుసుకొని వారికి అవసరమైన సేవలు అందేలా చూడాలని మంత్రి హరీశ్‌రావు అధికారులను ఆదేశించారు. గర్భిణీలు, డయాలసిస్ పేషంట్లకు వైద్య సేవలు అందించడంలో ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూసుకోవాలన్నారు. కలుషిత ఆహారం విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ హాస్టల్స్ పరిధిలో ఉన్న ఏఎన్ఎం, మెడికల్ ఆఫీసర్ వెళ్లి వాటిని సందర్శించాలన్నారు. పరిశుభ్రత గురించి అవగా హన కల్పించాలన్నారు. ఆసుపత్రులు, వార్డుల పరిసరాల్లో పరిశుభ్రత ఉండేలా చూసుకోవా లన్నారు. జిల్లా, ఏరియా, సీహెచ్‌సీ, ఎంసీహెచ్ ఆసుపత్రుల వారీగా ఎమర్జెన్సీ వైద్య సేవలు అందించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేసుకోవాలని మంత్రి హరీష్ రావు అధికారులను ఆదేశించారు. పీహెచ్‌సీ స్థాయిలో పాముకాటు, తేలు కాటు మందులను తప్పనిసరిగా అందుబాటులో ఉంచుకోవాలన్నారు. ఈ విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవని మంత్రి హెచ్చరించారు. వాతావరణ శాఖ అందించే సూచనలు పాటిస్తూ, ఆయా ప్రాంతాల్లో వైద్య సేవలు అందించేందుకు పూర్తి సిద్ధంగా ఉండాలని మంత్రి అధికారులను ఆదేశించారు. జీహెచ్ఎంసీ పరిధిలో తీసుకోవల్సి న చర్యలపై జిల్లాల పరిధిలోని అధికారులతో ప్రత్యేకంగా మాట్లాడారు. లోతట్టు ప్రాంతాల్లోన ప్రజల ఆరోగ్య పరిరక్షనపై ప్రత్యేక దృష్టి సారించాలని వైద్య, ఆరోగ్య శాఖ అధికారులను మంత్రి ఆదేశించారు.



గురువారం సచివాలయం నుంచి వైద్య, ఆరోగ్య శాఖ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహిస్తున్న మంత్రి హరీశ్‌రావు

# అసెంబ్లీ ఎన్నికల కోసం కాంగ్రెస్ కమిటీ

### రేవంత్, భట్టి విక్రమార్క సహా 26 మందికి చోటు

**హైదరాబాద్, జులై 20, ప్రభాతవార్త:** తెలంగాణలో త్వరలో జరుగబోయే అసెంబ్లీ ఎన్నికలలో సమర్థవంతగా కార్యచరణతో ముందుకు పోవడానికి ఆలిండియా కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ కెసి వేణుగోపాల్ 26 మందితో కూడిన ఒక కమిటీని గురువారం ప్రకటించారు. ఈ ఎన్నికల కమిటీకి చైర్మన్‌గా టిపిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి చైర్మన్‌గా వ్యవహరిస్తారు. భట్టివిక్రమార్క, టి.జీవన్‌రెడ్డి, బి.మహేశ్ కుమార్ గౌడ్, జగ్గారెడ్డి, డాక్టర్ జే,గీతారెడ్డి, మహ్మద్ అజారోద్దీన్ అంజన్ కుమార్, కుందూర్‌జానారెడ్డి, వి. హను మంతరావు, పొన్నాల లక్ష్మ య్య, ఎన్ ఉత్తకుమార్‌రెడ్డి, కోమటి రెడ్డి వెంకటరెడ్డి, సి.దామో దర రాజనరసింహా, మధుయాష్కి, దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, చల్లా వంశీచంద్‌రెడ్డి, ఎస్‌ఏ సంపత్ కుమార్, రేణుకాచౌదరి, పోరిక బలరామ్ నాయక్, పోడెం వీరయ్య, దనసారి అనుసూయ, మహ్మద్ అలీ షబ్బీర్ అలీ, పొంగులేటి శ్రీని వాసరెడ్డి, ప్రేమ్‌సాగర్, ఎం. సుతా రావ్ ముదిరాజ్, దీనిలో కార్యవర్గ సభ్యులుగా ప్రదేశ్ యూత్ కాంగ్రెస్‌ప్రసిడెంట్, ఎన్ఎస్ యుఐ ప్రసిడెంట్, స్టేట్ సేవాదళ్ చీఫ్ ఆర్గనైజర్ కొనసాగుతారు.

# మాజీమంత్రి చిలుకూరి రామచంద్రారెడ్డి మరణం

### నిస్వార్థ రాజకీయ జీవితం అందరకీ ఆదర్శం



సి. రామచంద్రారెడ్డి(ఫైల్)

**ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త:** ఆదిలాబాద్ జిల్లాకు చెందిన మాజీ మంత్రి చిలుకూరి రామచంద్రారెడ్డి కొద్దిసేపటి క్రితం నిమ్స్ ఆసుపత్రిలో మరణించారు. ఆయన వయస్సు 78 సంవత్సరాలు కొద్దిరోజుల క్రితం అనారోగ్యంతో నిమ్స్‌లో చేరిన రామచంద్రా రెడ్డ బ్రెయిన్ స్ట్రోక్ రావడంతో ఆకస్మికంగా మరణించారు. ఆయన ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్‌లో నాలుగు సార్లు ఎమ్మెల్యేగా, రెండు సార్లు మంత్రిగా పనిచేశారు.

రామచంద్రా రెడ్డి ఆకస్మిక మృతి పట్ల టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. కాంగ్రెస్ సీనియర్ నాయకులు మాజీ మంత్రి రామచంద్రా రెడ్డి మరణం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు అని ఆయన అన్నారు. రామచంద్రా రెడ్డి జీవిత కాలం ప్రజాసేవకు అంకితమయ్యారని నిజాయితీ, క్రమశిక్షణతో రాజకీయాలు చేసి గొప్ప వ్యక్తి రామచంద్రా రెడ్డి అని ఆయన అన్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకురాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నా అని రేవంత్ రెడ్డి అన్నారు. చిలుకూరి రామచంద్ర రెడ్డి కోదాడలో 4వ ఏప్రిల్ 1944లో వ్యవసాయ కుటుంబంలో జన్మించారు. ఆయన తండ్రి చిలుకూరి వెంకటరెడ్డి, రామచంద్రరెడ్డి తన జీవిత కాలంలో అనేక పదవులు అలంకరించారు. పంచాయతీ సమితి ప్రెసిడెంట్‌గా, ఫారెస్ట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ స్టేట్ మెంబర్‌గా, ఎమ్మెల్యేగా, ఇరిగేషన్ మినిస్టర్‌గా ఎలాంటి కలంకం లేకుండా ప్రజలకు నిస్వార్థ సేవలను అందించారు. వయోభారం కారణంగా క్రియాశీలక రాజకీయాల్లో పాల్గొనలేకపోయిప్పటికి పార్టీ కార్యక్రమాల్లో పాల్గొంటూ వచ్చారు. ఆయన లేని లోటు కాంగ్రెస్ పార్టీకి తీరని నష్టం.

# పార్లమెంట్‌లో బిసి బిల్లుపెట్టేలా చర్యలు తీసుకోండి

### ఎఐసిసి అధ్యక్షుడు మల్లికార్జునఖర్గేకు ఎంపి ఆర్.కృష్ణయ్య వినతి

**హైదరాబాద్, జులై 20, ప్రభాతవార్త:** చట్టసభల్లో బిసిలకు యాభైశాతం రిజర్వేషన్లు కల్పించేవిధంగా అన్ని ప్రతిపక్ష పార్టీలతో మాట్లాడి పార్లమెంట్‌లో బిసిబిల్లు పెట్టేవిధంగా చర్యలు తీసుకోవాలని జాతీయ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గేను ఎంపి ఆర్.కృష్ణయ్య కోరారు. ఈమేరకు గురువారం ఢిల్లీలోని ఖర్గేకార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి 14డిమాండ్లతో కూడిన వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ బెంగళూరులతో 26పార్టీల నేతలు నిర్వహించిన భారత జాతీయ ప్రజాస్వామ్య సమ్మిళిత కూటమిలో జనగణనలో కులగణన చేపట్టాలని పార్టీ నిర్ణయం తీసుకోవడం హర్షనీయమన్నారు. ఇదే సందర్భంలో కేంద్రంలో బిసిలకు ప్రత్యేక మంత్రిత్వశాఖ ఏర్పాటు చేసేవిధంగా ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని కోరారు. అంతేకాకుండా బిసి ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు కల్పించాలని, పంచాయితీ రాజ్ సంస్థల్లో బిసిల రిజర్వేషన్‌ను 50శాతానికి పెంచాలన్నారు. అలాగే బిసిల విద్యా, ఉద్యోగ రిజర్వేషన్లపై ఉన్న క్రిమిలేయర్‌ను తొలగించాలని.. అలాగే ఎస్సీ, ఎస్టీ యాక్ట్ మాదిరిగానే బిసిలకు సైతం సామాజిక రక్షణ ,భద్రతకు యాక్ట్ తెచ్చే విధంగా కేంద్రంపై ఒత్తిడి తేవాలన్నారు. ఖర్గేను కలిసినవారిలో జాతీయ కన్వీనర్ గుజ్జకృష్ణ, నందగోపాల్, రాజ్‌కుమార్, బాషయ్య తదితరులు ఉన్నారు.

# మణిపూర్‌లో శాంతియుత పరిస్థితులు ఏర్పడేలా చూడాలి

### హింసాకాండకు పాల్పడుతున్న వారిపై కఠినచర్యలు తీసుకోవాలి: సిపిఎం రాష్ట్ర కమిటీ

**హైదరాబాద్, జులై 20, ప్రభాతవార్త:** మణిపూర్‌లో గత రెండున్నర నెలలుగా అడ్డుఅదుపు లేకుండా కొనసాగుతున్న జాతుల హింసను నివారించి శాంతియుత వాతావరణ పరిస్థితులు ఏర్పడేలా చర్యలు తీసుకోవాలని సీపీఎం తెలంగాణ రాష్ట్ర కమిటీ డిమాండ్ చేస్తుంది. హింసాకాండకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం డిమాండ్ చేశారు. గిరిజన మహిళలను నగ్నంగా ఊరేగించి వారిపై లైగింకదాడికి పాల్పడి, అందులో ఇద్దరిని దారుణంగా హత్య చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్టు తెలిపారు. దోషు లను కఠినంగా శిక్షించడంతోపాటు రాష్ట్రంలో చెలరేగుతున్న హింసను నివారించి సాధారణ పరిస్థితులు నెలకొనేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మణిపూర్‌లో పరిస్థితిని అదుపు చేయడంలో డబులు ఇంజన్ల బీజేపీ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. అక్కడి పరిస్థితులపై వ్యాఖ్యానించడానికి, స్పందించడానికి దేశ ప్రధాని ఇన్ని రోజులు పట్టడం శోచనీయమన్నారు. చివరకు సుప్రీంకోర్టు స్పందించి హింసను నివారించడానికి మీరు చర్యలు తీసుకుంటారా? మేము తీసుకోవాలా? అని కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించాల్సి న పరిస్థితికి దిగజారిందన్నారు.

మణిపూర్ రాష్ట్రంలో శాంతి భద్రతలను నెలకొల్పడంలో ముఖ్యమంత్రి బీరెన్ సింగ్ నేతృత్వంలోని బీజేపీ ప్రభుత్వం ఉదాసీనంగా వ్యవహరించిందని.. సంక్లిష్టంగా మారుతున్న హింసాకాండను నియంత్రిం చలేదని తమ్మినేని విమర్శిం చారు. రిజర్వేషన్ల సమస్యను సక్రమంగా పరిష్కరించకుండా వావాద స్పందం చేసి ఘర్షణ వాతావరణం నెలకొల్పడానికి బీజేపీ రాష్ట్ర ప్రభుత్వం కారణమైందని తమ్మినేని మండిపడ్డారు.

దేశ వ్యాప్తంగా ఆందోళన రేకెత్తిస్తున్న ఈ సమస్యను పరిష్కరించడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అన్ని రకాల చర్యలు తీసుకోవాలని.. ఏమాత్రం ఆలస్యం చేసినా ఈ పరిణామాల దుష్ప్రభావం మిగతా ఈశాన్య రాష్ట్రాలపై పడే ప్రమాదం ఉందని తమ్మినేని వీరభద్రం హెచ్చరించారు.


తెలంగాణ ప్రభుత్వం
ఫారం-6
ప్రాథమిక ప్రకటన

జిల్లా కలెక్టర్ వారి కార్యాలయము (భూసేకరణ) నాగర్‌కర్నూల్ జిల్లా భూసేకరణ, పునరావాస, పునఃస్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార హక్కు చట్టము 2013 (చట్టం 30/2013) సెక్షన్ 11(1) మరియు తెలంగాణ రాష్ట్ర భూసేకరణ, పునరావాస, పునఃస్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార నియమావళి 2014 రూల్ 19 (1) ప్రకారము

సంఖ్య : G2/791/2023 తేది: 28.06.2023.
గెజిట్ నెం.84/2023

నాగర్‌కర్నూల్ జిల్లా వంగూర్ మండలములోని వంగూర్ గ్రామ పరిధి నందు ఈ క్రింది షెడ్యూల్‌లో ఉదహరించిన ఎ. 0.20 గుంటలు భూమి మహాత్మాగాంధీ ఎత్తిపోతల పథకం క్రింద ప్రజా ప్రయోజనార్థం అనగా డిస్ట్రిబ్యూటరీ కెనాల్-82 (MJR-12/MIR-1) నిమిత్తం సేకరించవలసిన అవసరం ఉన్నదని జిల్లా కలెక్టర్ నాగర్‌కర్నూల్‌గారు భావిస్తున్నారు. కాబట్టి ఎ.లు. 0.20 గుం. భూమి డిస్ట్రిబ్యూటరీ కెనాల్-82 (MJR-12/MIR-1) నిమిత్తం భూసేకరణ ద్వారా సేకరించుటకుగాను ప్రాథమిక ప్రకటన చేయడమైనది. సేకరించడానికి నిర్ధారించిన భూముల వివరాలు సంక్షిప్తంగా క్రింది ప్రకారం గలవు.

షెడ్యూల్
గ్రామము : వంగూర్ మండలం : వంగూర్ జిల్లా : నాగర్‌కర్నూల్

DIPR RO.NO: 458/LA/PP/Advt/Pub/2023-24

తెలంగాణ ప్రభుత్వం
ఫారం-VII
(Declaration) రూఢీ ప్రకటన
షెడ్యూల్
గ్రామము : ఉప్పల్ మండలం : వంగూర్ జిల్లా : నాగర్‌కర్నూల్

DIPR RO.NO: 463/LA/PP/Advt/Pub/2023-24

తెలంగాణ ప్రభుత్వం
ఫారం -VII (ప్రకటన)
(30/2013- చట్టం యొక్క 19(1) సెక్షన్ మరియు నిబంధన-19 యొక్క ఉప నిబంధన (1) చూడండి)
రూఢీ ప్రకటన

నెం.28/2023 తేది: 04.07.2023
నెం. జి/164/2023 తేది: 04.07.2023

భూసేకరణలో పునరావాస, పునరాశ్రయంలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార హక్కు నియమావళి 2013 చట్టం

తెలంగాణ ప్రభుత్వానికి/మహాత్మా గాంధీ కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ పథకం బుద్దారం రైట్ మెయిన్ కెనాల్ K.M. 0.000 to KM 26.775 కొరకు భూమి ఎకరములు 0-30 గుంటలు వనపర్తి జిల్లాలో పెద్దమందడి మండలంలో గల పామిరెడ్డిపల్లి గ్రామం పరిమితిలో అవసర నిమిత్తం సేకరించనైనది. భూసేకరణ పునరుపాధి పునరావాస కల్పనకు పారదర్శకత మరియు హేతుబద్ధమైన పరిహారాన్ని పొందే హక్కు చట్టం 2013 సెక్షన్ 19(1) అనుసరించి ఇట్టి రూఢీ ప్రకటన జారీ చేయనైనది.

పైన పేర్కొన్న ప్రాజెక్టు కోసం వనపర్తి జిల్లాలో పెద్దమందడి మండలంలో గల పామిరెడ్డిపల్లి గ్రామం ఎ.0-30 గుంటల భూమి సేకరించనైనది, దీని వివరాల వివరణ ఈ క్రింద తెలియజేయబడింది.

షెడ్యూల్

పైన చూపిన భూసేకరణ చేయు భూముల యొక్క ప్లాన్ ఏదైన పని దినములలో మరియు కార్యాలయము పని వేళలలో భూసేకరణ ప్రత్యేక ఉప కలెక్టర్ భీమా ప్రాజెక్ట్, ఆర్.ఎల్.ఐ.ఎస్.పి.-2 పెబ్బేర్ గారి కార్యాలయములో పరిశీలించుకొను నిమిత్తము అందుబాటులో ఉండును.

సం/- ప్రత్యేక ఉప కలెక్టర్, భూసేకరణ ఆర్.ఎల్.ఐ.ఎస్.పి., యూనిట్-2, పెబ్బేరు | సం/-అదనపు కలెక్టర్, వనపర్తి | సం/-జిల్లా కలెక్టరు వనపర్తి

DIPR RO.NO: 449/LA/PP/Advt/Pub/2023-24

తెలంగాణ ప్రభుత్వం
రెవిన్యూ (భూసేకరణ) శాఖ
ఫారం-6
(ప్రాథమిక నోటిఫికేషన్)
(చట్టం-30/2013లోని సెక్షన్ 11(1) లోని సబ్‌రూల్-1 రూల్ 19 ప్రకారం)
మరియు
కలెక్టర్, అదనపు కలెక్టర్, స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ), స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ (భూసేకరణ)

ఫైల్ నం. బి/121/2021 తేది: 17.06.2023

తెలంగాణ ప్రభుత్వము/జిల్లా కలెక్టర్, నల్గొండ గారి ఆదేశానుసారం నల్గొండ జిల్లా, భూమి ప్రజా ప్రయోజనార్థం నిమిత్తం అనగా ప్యాకేజీ--HLC to LLC Link Canal పెద్దవూర మండలములోని నాయినావాణికుంట మజీర తుంగతుర్తి గ్రామములో ఏ.యం.ఆర్.పి వరద కాలువ నిమిత్తం ఈ దిగువ చూపిన భూమి అవసరము అయియున్నదని భావించినందున భూసేకరణ పునరుపాధి, పునరావాస కల్పనకు పారదర్శకత మరియు హేతుబద్ధమైన పరిహారాన్ని పొందే హక్కు చట్టం, 2013లోని సెక్షన్ 11(1) అనుసరించి ప్రకటన జారీచేయనైనది.

నల్గొండ గారి అనుమతి లేకుండా ప్రాథమిక ప్రకటన జారీ చేసిన తేదీ నుండి ఆ ప్రకటనలో ఉదహరింపబడిన భూములకు సంబంధించి ఎటువంటి కొనుగోలు, అమ్మకం, తనఖా మొదలగు చర్యలు చేపట్టరాదు.

భూసేకరణ విషయంలో సంబంధిత భూ యజమానులు ఏదైనా అభ్యంతరములున్న యెడల చట్టంలోని సెక్షన్ 15 ప్రకారం జిల్లా కలెక్టర్, నల్లగొండ/స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ (భూ. సే.) ఏ.యం.ఆర్.పి., యూనిట్-1, నల్లగొండగార్లకు లిఖితపూర్వకంగా తెలియ చేయవలసి ఉన్నది. ఇట్టి ప్రకటన జారీ చేసిన (60) దినములలోపల ఏమైనా అభ్యంతరములున్న యెడల వారి అభ్యంతరములు లిఖితపూర్వకంగా తెలియచేయవలసి ఉన్నది.

సం/- ప్రత్యేక ఉప కలెక్టర్, (భూ. సే), ఏ.యం.ఆర్.పి., యూనిట్-1, నల్గొండ. | సం/-జిల్లా కలెక్టర్, నల్గొండ.

DIPR Ro.NO: 455/LA/PP/Advt/Pub/2023-24

తెలంగాణ ప్రభుత్వం
పురపాలక సంఘ కార్యాలయము: నల్లగొండ
కొటేషన్ నోటీస్

నోటీస్ నెం. E1/1132/MCN/NLG/2023-24 తేది: 19.07.2023

విషయము: నల్లగొండ పురపాలక సంఘం-ఇంజనీరింగ్ విభాగము-నల్లగొండ పురపాలక సంఘం, నల్లగొండ పట్టణము యందు ఫినాయిల్, యంఓ ఆయిల్.యల్., కింగ్‌ఫాగ్, బయోటెక్స్ ఆయిల్ & మాలథిన్ ఆయిల్ వర్షాకాలము దృష్ట్యా పారిశుధ్య నిర్వహణకు సరఫరా కోసం అవసరమైన Non-SSR Items కు గాను తయారీదారులు/సరఫరాదారులు/కాంట్రాక్టర్‌ల నుండి కొటేషన్లు ఆహ్వానించనైనది- కొటేషన్-గురించి. తెలియజేయునది ఏమనగా పురపాలక సంఘం, నల్లగొండ యందు డిజిటల్ వాల్ పెయింటింగ్ కోసం అవసరమైన Non-SSR Items కుగాను తయారీదారులు/సరఫరాదారులు/కాంట్రాక్టర్‌ల నుండి కొటేషన్లు ఆహ్వానించనైనది. అట్టి Non-SSR Items యొక్క పూర్తి వివరాలు పురపాలక సంఘ కార్యాలయ నోటీస్ బోర్డు నందు ఉంచనైనది మరియు ఇట్టి కార్యాలయ ఇంజనీరింగ్ విభాగం నందు సంప్రదించగలరు. (Cell.No.9849906790) కొటేషన్లు సాంకేతిక మంజూరికై రేట్లు గావించుటకు మాత్రమే కోరడమైనది. క్ర.సం. పనిపేరు, కొటేషన్ రేట్: 1.లైట్ ఫినాయిల్ యొక్క సరఫరా మరియు బట్వాడా లీటర్ ఒక్కంటికి. 2. దోమ లార్విసైడ్ ఆయిల్ యొక్క సరఫరా మరియు బట్వాడా-లీటర్ ఒక్కంటికి. 3. దోమ లిక్విడ్ కింగ్ ఫాగ్ యొక్క సరఫరా మరియు బట్వాడా-లీటర్ ఒక్కంటికి. 4. బయోటెక్ ఫైలార్విసైడ్ యొక్క సరఫరా మరియు బట్వాడా-లీటర్ ఒక్కంటికి. 5.దోమ లిక్విడ్ మలాథియాన్ యొక్క సరఫరా మరియు బట్వాడా-లీటర్ ఒక్కంటికి. కావున వివిధ అధీకృత కాంట్రాక్టర్ల నుండి కొటేషన్లను తేది: 24.07.2023న మధ్యాహ్నం 3.00గం.లలోపు పురపాలక సంఘ కార్యాలయము యందు సమర్పించవల్సిందిగా తెలియజేయడమైనది. తయారీదారులు/సరఫరాదారులు/కాంట్రాక్టర్లు కొటేషన్లను దిగువ తెలుపబడిన విధంగా సమర్పించగలరు.

సం/-. కమిషనర్, పురపాలక సంఘం, నల్లగొండ.

DIPR.No.4466-PP/CL/Advt/1/2023-24 తేది: 20.07.2023

వార్త

నీ స్నేహితుల్ని నువ్వు మలకన చేయకు. అలానే నీవు కూడా వారికి మలకన అవ్వకు.
-పుల్లర్

# ప్రశ్నపత్రాల వ్యాపారం!


శతకోటి దరిద్రాలకు అనంతకోటి ఉపాయాలు. కష్టపడకుండా తెల్లవారే సరికి లక్ష్మిపుత్రులై కోట్లకు పడగెత్తాలనే కొందరి దురాశ అన్ని రంగాలతోపాటు విద్యా రంగంలో పెచ్చరిల్లుతుండడంతో లక్షలాది మంది విద్యార్థుల జీవితాలు ప్రశ్నార్థకంగా మారుతున్నాయి. ఇంకొక పక్క ఉద్యోగాలకు జరిగే పరీక్షాపత్రాలు కూడా లీక్ కావడంతో లక్షలాది మంది నిరుద్యోగుల పరిస్థితి ఆందోళనకరంగా తయారవుతున్నది. అందుబాటులోకి వచ్చిన సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించుకొని, ప్రశ్నపత్రాలు సంపాదించుకొని, పరీక్షల్లో కొందరు విద్యార్థులు, ఉద్యోగార్థులు అందలం ఎక్కిపోతుంటే దళారులు కోట్లాది రూపాయలు దండుకుంటున్నారు. వాల్యుయేషన్‌లో మార్కులు వేయించుకొని కొందరు, ఏకంగా జవాబుపత్రాలనే మార్చివేసే ప్రయత్నంలో మరికొందరు ఇలాఎవరికి ఎక్కడవీలైతే అక్కడ అక్రమాలకు పాల్పడేందుకు ఆరాటపడుతుండడంతో రాత్రింబవళ్లు కష్టపడి చదువుకుంటున్న విద్యార్థులు, నిరుద్యోగుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారుతున్నది. ఈ పరీక్షలు, ఆ పరీక్షలు అనికాదు దేశవ్యాప్తంగా ఎన్నో పరీక్షా ప్రశ్నపత్రాలు లీక్ అవుతున్న విషయం వెలుగు చూసింది. గత ఏడెనిమిదేళ్లలో దేశవ్యాప్తంగా డెబ్భైకి పైగా లీకేజీలు కావడంతో దాదాపు కోటిన్నరమంది విద్యార్థులు, నిరుద్యోగులు బాధితులైనట్లు అంచనావేస్తున్నారు. ప్రభుత్వ ఉద్యోగాల ఎంపిక పరీక్షలకు సంబంధించి రాజస్థాన్‌లో గత దశాబ్దకాలంలో ఇరవైఆరుసార్లు ప్రశ్నపత్రాలు కొందరు దళారులు అమ్ముకున్నట్లు వెలుగుచూసింది. ముఖ్యంగా ఉత్తరప్రదేశ్, పశ్చిమ బెంగాల్, గుజరాత్, బీహార్ లాంటి రాష్ట్రాల్లో పోటీ పరీక్షాపత్రాలు ఎన్నో లీక్‌అయ్యాయి. తెలంగాణ పబ్లిక్‌సర్వీస్ కమిషన్ టిఎస్‌పిఎస్‌సిలో పనిచేసే కొందరు ఉద్యోగులే పరీక్షాపత్రాలను అమ్ముకున్నారనే విస్తుపోయే విషయాలు వెలుగులోకి వచ్చాయి. దాదాపు నాలుగున్నర లక్షల మందికిపైగా హాజరైన గ్రూప్-1 ప్రిలిమ్స్, ఎఈ, ఎఈఈ, డిపిఒ తదితర పరీక్షలు ప్రభుత్వం రద్దుచేసి తిరిగి పరీక్షలు నిర్వహించాల్సి వచ్చింది. ఆదిలో ఈ ప్రశ్నపత్రాల లీక్ కొందరికే పరిమితమైందని భావించినా దర్యాప్తు సంస్థలు తవ్వేకొద్దీ విస్తరిస్తున్నది. ఇప్పటివరకు దాదాపు వంద మందినిపైగా పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. దర్యాప్తులో లోతుకువెళ్లే కొద్దీ ఆశ్చర్యకరమైన విషయాలు వెలుగుచూస్తున్నాయి. విదేశాల్లో ఉన్నవారు కూడా ఈ ప్రశ్నపత్రాలు అందుకొని పరీక్షలు రాసేందుకే అక్కడ నుండి వచ్చి రాసివెళ్లారంటే ఎంతవరకు వెళ్లిందో ఊహించుకోవచ్చు. ఈ పరీక్షాపత్రాల వ్యాపారంలో కోట్లాది రూపాయలు చేతులు మారినట్లు దర్యాప్తు అధికారులు కనుగొన్నారు. ఇవేకాదు రైల్వే రిక్రూట్‌మెంట్‌కు సంబంధించిన ప్రశ్నపత్రాలు లీక్ అయిన సందర్భాలు కూడా ఎన్నో ఉన్నాయి. ఇక విద్యార్థుల భవిష్యత్‌కు కీలకమైన ఎంసెట్ పరీక్షాపత్రాలు ఎన్నిసార్లు లీక్ అయ్యాయో చెప్పలేం. నిరుద్యోగులకు సంబంధించిన అనేక ప్రశ్న పత్రాలు లీక్ అవుతున్నాయి. అయితే ఇవి లీక్ అయినట్టు వెలుగుచూస్తున్న సందర్భాల్లోనే ప్రభుత్వం చర్యలకు ఉపక్రమించడం, రద్దుచేయడం లాంటివి చేస్తున్నది. ఎంతోమంది నిరుద్యోగులు, విద్యార్థుల భవిష్యత్తు అగమ్య గోచరంగా మారుతున్నది. ఏ పార్టీ అధికారంలోఉన్నా, ఎవరు పాలనాపగ్గాలు చేపట్టినా ఈ పరీక్షల నిర్వహణలోమాత్రం అవకతవకలు నివారించలేకపోతున్నారు. ప్రశ్నపత్రాలు లీక్‌అయి బయటపడకుండా ఉంటే ఆ ప్రశ్నపత్రాలు కొన్నవారు అందలమెక్కిపోతున్నారు. ప్రశ్నపత్రాల జవాబులను కంఠస్తం చేసిన ప్రబుద్ధులు ఎలాంటి కష్టం లేకుండా ఉద్యోగాలు సంపాదించుకుని పైకివెళ్లిపోతుంటే సంవత్సరాల తరబడి శ్రద్ధాశక్తులతో కష్టపడి చదివిన మెరికల్లాంటి విద్యార్థులు వెనుకబడిపోతున్నారు. చదువే జీవన్మరణ సమస్యగా రాత్రింబవళ్లు కృషిచేస్తున్న విద్యార్థులు, నిరుద్యోగుల భవిష్యత్ గురించి ఆలోచిస్తే హృదయం ద్రవించక తప్పదు. నిత్య అధ్యయనంతో విజ్ఞానం ఆర్జించి పరిశోధనతో మేధాసంపత్తిని పెంచుకోవాల్సిన విద్యావిధానండబ్బుతో కొనుక్కునే స్థాయికి దిగజారడం అత్యంత దురదృష్టకరం. పరీక్షల్లోఅక్రమాలు విద్యారంగ ప్రమాణాలతోపాటు దేశాభివృద్ధికి కూడా గండి కొడుతున్నాయనేది కాదనలేని వాస్తవం. ఇందుకు దళారులను మరెవరినో నిందించేకంటే పరీక్షలు సమర్థవంతంగా నిర్వహించలేని పాలకపెద్దలను తప్పుపట్టాలి. తమకళ్లముందే కొందరు దళారులు అతిస్వల్పకాలంలో కోట్లకు పడగెత్తడం చూసి ఆ ఉన్నతి తాము కూడా సాధించాలనే ఆశ పెరగడం సహజం. ఆ ఆశ అత్యాశగామారి దురాశగా రూపాంతరం చెందినప్పుడు ఇలాంటి అక్రమాలకు అదుపు ఉండదు. అందుకే వారిని విమర్శించేకంటే ముందు ఈ పరీక్షలు సమర్థవంతంగా నిర్వహించేందుకు వేలాది రూపాయల జీతం తీసుకుంటున్న అధికారులను నిలదీయాలి. ప్రభుత్వం కళ్లుతెరిచి ఈ దోపిడీని అరికట్టేందుకు నడుం కట్టాలి. అన్ని పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి. అక్రమాలకు బాధ్యులైన వారిని ఉద్యోగాల నుంచి తొలగించడమేకాకుండా క్రిమినల్ ప్రాసిక్యూషన్ చేయాలి. వారి ఫొటోలను పత్రికలకు, వాల్‌పోస్టర్ల ద్వారా ప్రచురించి ప్రజలకు తెలియచేయాలి. ప్రభుత్వం అంతకఠినంగా వ్యవహరించకపోతే డబ్బులతో పరీక్షాపత్రాలు కొని అందలమెక్కాలనుకునే ఆశపడేవారికి, ప్రశ్నపత్రాల వ్యాపారంచేసేవారికి భయం ఉండదు. రాత్రికిరాత్రే ఈ పరీక్షాపత్రాల వ్యాపారంలో కుబేరులు కావాలనుకునే దళారుల దురాశలకు అడ్డుకట్ట వేయాల్సిన అవసరం ఉంది. ప్రశ్నపత్రాల తయారీ, వాటి భద్రత, పరీక్ష నిర్వహణకు సంబంధించి పటిష్టమైన వ్యవస్థను రూపొందించడంతోపాటు విస్పష్ట విధివిధానాలు కూడా రూపొందించాలి.

పరికరాలు తుప్పుపట్టినట్లే మనసు కూడా తుప్పుపడుతుంది. అశ్రద్ధ చేయబడిన తోట కలుపుతో నిండినట్లే అశ్రద్ధ చేయబడిన సామర్థ్యం వాడి నశిస్తుంది.



ఎథెల్ ఆరోపిజ్

ప్రదేశం, పరిస్థితులు గాక, మనసు ఒక్కటే మానవునికి ఆనందాన్ని కాని, బాధలను కాని తెస్తుంది.



లా ఎస్ట్రంజ్

# ప్రజావాక్కు

## ధరలను తగ్గించండి

ప్రస్తుతం నిత్యావసర సరుకుల ధరలు ఠారెత్తిస్తున్నాయి. కూరగాయల ధరలు అయితే కొండెక్కి సామాన్య, మధ్యతరగతి కుటుంబాల వారు ఏమి కొనలేని, తినలేని పరిస్థితి ఏర్పడింది. బియ్యంనుంచి పప్పుల వరకూ అన్ని ధరలు అమాంతం పెరిగిపోవడంతో వంటింటికి ఆ సెగ తగులుతోంది. సంపాదించిన మొత్తం కూరగాయలు, నిత్యావసరాలకే వెచ్చించాల్సి వస్తుండడంతో రోజు గడవడమే కష్టంగా మారుతోంది. ఇకరోజువారి కూలీల పరిస్థితి మరింత దారుణంగా మారింది. మధ్యతరగతి వారి సంపాదన అంతా ఇల్లు గడవడానికే సరిపోతుండగా, ఇక పిల్లలచదువులు, వైద్యం ఖర్చులకు ప్రతి నెలా వారు అప్పులు చేయాల్సి వస్తోంది. రైతు బజారులు సగంఖాళీగా దర్శనమిస్తున్నాయి. ప్రభుత్వం తక్షణం స్పందించి రైతు బజార్లలో ప్రత్యేక కౌంటర్లద్వారా కూరగాయలు, నిత్యావసర సరుకులు విక్రయించడంతోపాటు ఇష్టారాజ్యంగా ధరలుపెంచేస్తున్న వ్యాపారులపై కఠినచర్యలు తీసుకోవాలి.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

## భయప్రదర్శన

జాతీయస్థాయిలో వివిధపార్టీలు రెండు గ్రూపులుగా భయప్రదర్శన చేయడం తాజావార్త. ఎదుటి వారిదే భయప్రదర్శన, తమది మాత్రం బలనిరూపణ అనిఎవరికి వారు అనుకోవచ్చు. కాగా ఇరువురిదీ ఒకే తరహా ప్రదర్శన. అయితే ఎక్కువ భయం ఎన్డీయేది కావొచ్చు. ఎందుకంటే 2019 నుండివారు ఇంతవరకూ ఇలా కలిసి గ్రూప్ ఫొటో దిగిందే లేదు. ఎంతసేపూ బిజెపి సోలో పర్ఫార్మెన్స్ కనబడింది. ఎంతమంది వస్తారో రండి మేం ఒంటిచేత్తో ఎదిరిస్తాం తరహాసూపర్ హీరో డైలాగులే ఉండేవి. ఇప్పుడు ఏకాయెకి 38 పార్టీలు అన్నీ కలిసి ఒకే చోట. ఇక రెండో భయప్రదర్శన ప్రతిపక్షాల గ్రూపుది. 26 పార్టీలు కలిసి రెండోసారి బెంగళూరులో కలిశాయి.

-డా.డి.వి.జి.శంకరరావు, పార్వతీపురం

## మొక్కలు నాటాలి

ప్రస్తుతంప్రపంచ జనాభావిపరీతంగా పెరిగిపోయింది. జనాభా పెరిగిపోవడంవల్ల నివాసాలు, పంటపొలాలు ఏర్పాటు చేసుకోవడానికి, విలువైన ఖనిజాల కోసం గనుల తవ్వకం మానవుడు తన స్వార్థం కోసం, విలాసాల కోసం చెట్లను నరికి వేయడం వలన అడవులు కుదించుకుపోతున్నాయి. ఇలాంటి అనర్థాలు జరగకముందే ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి తమ వంతుగా కనీసం ఒక్కొక్కరు వంద మొక్కలైన నాటాలి.

-సురేష్, ఖానాపురం, కర్నూలు

## ఉపాధ్యాయుల సమస్యలు తీర్చండి

తెలంగాణ రాష్ట్రంలో ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలు దీర్ఘకాలంగా పెండింగ్‌లోఉన్నాయి. నూతన పీఆర్సీ కమిషన్ వెంటనే ఏర్పాటు చేయాలి. ఐఆర్ ప్రకటించాలి. పెండింగ్ డీఏలను విడుదల చేయాలి. బదలీలు, ప్రమోషన్లు వెంటనేకల్పించాలి. ప్రతి నెలా ఒకటో తేదీన వేతనాలు ఇవ్వాలి. 317 జీవోతో స్థానికత కోల్పోయిన ఉద్యోగ, ఉపాధ్యాయులను ఒకేసారి కాకున్నా, కనీసం దశలవారీగానైనా సరే స్థానిక జిల్లాల బదలీకి ఉత్తర్వులు జారీ చేయాలి. సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పింఛను విధానాన్ని అమలుచేయాలి. సంపాదిత సెలవుల నగదు, మెడికల్ రీయింబర్స్‌మెంట్, పిల్లలఫీజురాయితీ, జిపిఎఫ్ అడ్వాన్సులు, పాక్షిక విత్‌డ్రాయల్స్ తదితర బిల్లులు నెలలు దాటినా శాంక్షన్ కావడం లేదు. ఈ-కుబేర్‌లో బిల్లులు పెండింగ్‌లో పెట్టకుండా వెంటనే మంజూరు చేయాలి. నగదు రహితవైద్యం అందించేందుకు జారీచేసిన హెల్త్‌కార్డ్స్ ఎందుకూ పనికి రాకుండాపోయాయి. ఉద్యోగుల, ఉపాధ్యాయుల పెండింగ్ సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి.

-పిన్నింటి బాలాజీరావు, హనుమకొండ

## జెండా.. అజెండా!

తెలంగాణ రాష్ట్రంలోని 119నియోజకవర్గాలకు 2024లో ఎన్నికలుజరగనున్నాయి. రాష్ట్రంలోఉన్న జాతీయస్థాయి రాజకీయ పార్టీలు, రాష్ట్రంలో ప్రాంతీయ పార్టీలు రాబోయే ప్రభుత్వం మాదంటే మాదని అంచనా వేసుకుంటున్నాయి. ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో ముఖ్యమంత్రి అభ్యర్థుల కోసం ఆయా పార్టీల ప్రణాళికలు అజెండాలు రూపొందిస్తున్నాయి. కార్యకర్తల మనోభావాలను పరిగణనలోకితీసుకుని అందులో కొంత మంది దగ్గరనుంచి మేనిఫెస్టోలు రూపొందిస్తున్నాయి. పాత సంక్షేమ పథకాలను సమీక్షిస్తూ కొన్నింటిని రద్దు చేస్తూ మరికొన్నింటిని మారుస్తూ రూపొందిస్తున్నాయి.

-ఈదునూరి మహేష్, వరంగల్‌జిల్లా

## మహిళలకు రక్షణ ఏది?

రాష్ట్రంలో మహిళలపై హత్యలు, అత్యాచారాలు లైంగికదాడులు, కిడ్నాప్‌లు, యాసిడ్‌దాడులు రోజురోజుకు పెరిగిపోతున్నాయి. ముఖ్యంగా దళిత, గిరిజన బలహీన వర్గాలకు చెందిన మహిళలెన్నో అవమానాలకు గురవుతున్నారు. అధికార పార్టీకే చెందిన దళిత, గిరిజన మహిళా సర్పంచ్‌లు ప్రజాప్రతినిధులు వివక్షకు గురవుతున్నారు. మరోవైపు తగినంత మంది పోలీసు సిబ్బంది లేక నేరాలను అదుపుచేయడం, నేరస్తులను పట్టుకొని శిక్షించడం కష్టమైపోతున్నది.

-ఎన్.రఘురామ్, నల్గొండజిల్లా

# సాంకేతిక నైపుణ్య శిక్షణతోనే అభివృద్ధి సాధ్యం!

చైనా ఈరకంగా అమెరికా, బ్రిటన్, వంటి దేశాలను అధిగమించి అగ్రపథాన పరుగులు పెడుతుంది అంటే కారణం సాంకేతికపరమైన నైపుణ్యాల శిక్షణ కార్యక్రమాలు అమలు చేయడం వల్లనే. జపాన్‌కి ఎన్నో ఒడిదుడుకులు ఎదురైనా ప్రకృతి ప్రకోపానికి విలవిల్లాడినా కదురుకుని నిలబడిదంటే కారణం ఆ దేశం సాంకేతికతతో కూడిన నైపుణ్యాలను పాఠశాల దశనుండే అన్వయం చేస్తూ విద్యా బోధన చేస్తుంది. అసంఘటిత రంగంలో పనిచేస్తున్న కార్మికులకు ఉపాధి హామీదొరకని వారిని గుర్తించి మార్కెట్ అవసరాలకు అనుగుణంగా శిక్షణ అందించాలి. ప్రభుత్వాలు, పాలకులు, అధికారులు ఎప్పటికప్పుడు నిత్యనూతనంగా ఉండటానికి ప్రయత్నం చేస్తూ మారుతున్న ప్రపంచ అవసరాలకు అనుగుణంగా యువతకి శిక్షణను అందించగలిగితే భారత్ అగ్రపథాన దూసుకెళ్లడం ఖాయం.

గంప శ్రీనివాస్

ఏ దేశమైనా అభివృద్ధి పథంలో పయనించాలంటే ఆ దేశం ఆర్థికంగా, సామాజికంగా వృద్ధి సాధించాలి. దేశం అన్ని రంగాలలో అభివృద్ధి సాధించాలంటే యువత అన్ని రంగాలలో ముందు ఉండాలి. యువకులు అందివచ్చిన అవకాశాలను పుణికిపుచ్చుకుని, దేశాభివృద్ధిలో పాలుపంచుకున్నప్పుడు దేశం సర్వతోముఖాభివృద్ధి సాధిస్తుంది అనేది నిర్వివాదాంశం. యువతలో నైపుణ్యాలను అభివృద్ధి చేసి తద్వారా స్వయం సమృద్ధి, సాధికారత కల్పించి ఉపాధి అవకాశాలను మెరుగుపరచాలనే సంకల్పంతో ఐక్యరాజ్యసమితి అనేక సంస్కరణలకు శ్రీకారం చుట్టింది. ప్రపంచంలోని అన్ని దేశాలు ఈ అంశాన్ని గుర్తించాలని సూచించింది. నైపుణ్యాలను అభివృద్ధి పర్చుకునేందుకు యువకులకు శిక్షణ కల్పించి ప్రోత్సాహకాలు కల్పించాలని సూచించింది. ఈ అంశానికి ఉన్న ప్రాధాన్యతను గుర్తించిన భారతదేశం సైతం అందుకు అనుగుణంగా అనేక కార్యక్రమాలకు రూపకల్పన చేసింది. 2023 సంవత్సరానికి గాను 'పరివర్తనాత్మక భవిష్యత్తు కోసం నైపుణ్యం కలిగిన ఉపాధ్యాయులు, శిక్షకులు, యువతను' అను నేపథ్య అంశంతో ముందుకు రావడం జరిగింది. యువతలో నైపుణ్యాలను పెంపొందించడానికి ఉపాధ్యాయులలో, శిక్షకులలో మార్పు తీసుకురావాలని భావించి అందుకు అనుగుణంగా చర్యలు తీసుకోవాలని భావిస్తోంది. కొవిడ్ అనంతర పరిణామాల్లో భాగంగా యువతకి స్వయం ఉపాధి అవకాశాలను మెరుగుపరచడానికి ప్రధాన మంత్రి కౌశల్ వికాస యోజన అనే కార్యక్రమం ద్వారా దేశవ్యాప్తంగా ఎంపిక చేసిన ప్రదేశాలలో ప్రధానమంత్రి కౌశల్ కేంద్రాలను ఏర్పాటు చేసి నైపుణ్యాలను అభివృద్ధి పరిచేందుకు శిక్షణను ఇస్తుంది. దేశంలోని 37 నైపుణ్య రంగ సంస్థలు, 33 జాతీయ నైపుణ్యశిక్షణా కేంద్రాలు, సుమారు 15వేల ఐటిఐలు యువతలో నైపుణ్యాలను వృద్ధి చేసేందుకు జాతీయ నైపుణ్య అభివృద్ధి సంస్థలో నమోదు చేసుకుని నైపుణ్యాలను అభివృద్ధి చేసేందుకు ప్రత్యేక శిక్షణ ఇస్తూ ప్రోత్సహిస్తున్నారు. అందరికీ సరైన ఉపాధి అవకాశాలను కల్పించి తద్వారా ఉత్పాదకతను పెంపొందించడానికి ప్రభుత్వం కృషి చేస్తోంది. ఈ కార్యక్రమం ద్వారా పైలట్ ప్రాజెక్టు దశలో 8 రాష్ట్రాల్లో 13 పారిశ్రామిక క్లస్టర్‌లను ఏర్పాటు చేసి తద్వారా అప్రెంటిషిప్‌ను ప్రోత్సహించాలని నిర్ణయించింది. ఈ కార్యక్రమంలో భాగంగా 13,394 మంది అధికారులకు శిక్షణ ఇచ్చింది. కర్మయోగి ప్రారంభ్ పోర్టల్ ద్వారా నూతనంగా విధుల్లో చేరిన వారికి వృత్తిపరమైన నైపుణ్యాలు వృద్ధి చేసేందుకు సుమారుగా 400 ఆన్‌లైన్ కోర్సులను అందుబాటులోకి తీసుకురావడం జరిగింది. జమ్మూకాశ్మీర్‌లోని యువత ఉపాధి లేకపోతే తీవ్రవాదం పెరుగుతుందని భావించి ఉడాన్ పథకం ద్వారా పారిశ్రామిక నైపుణ్యాలను వృద్ధి చేయడానికి కేంద్రహోంశాఖ ఆధ్వర్యంలో ఎన్‌ఎస్‌డిసి కృషి చేస్తుంది. ఈ కార్యక్రమం ద్వారా జమ్మూకాశ్మీర్‌లో అనతికాలంలోనే 24వేల ఉద్యోగాలను కల్పించారు. ఐఐఎంసిల ద్వారా ప్రపంచవ్యాప్తంగా కార్మికుల కొరతను గుర్తించి అసంఘటిత రంగాలలోని కార్మికులకు శిక్షణ ఇప్పించి ఒమన్, యూఏఈ, ఖతార్ వంటి దేశాలలో ఉపాధి కల్పించడం జరుగుతుంది. మేక్ ఇన్ ఇండియా కార్యక్రమం ద్వారా అనేక అంకుర సంస్థలకు అంకుర్పారణ జరిగి విశేషమైన ఉత్పాదకత పెరిగింది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం యువతలో నైపుణ్యాలను పెంపొందించడానికి టాస్క్ తెలంగాణ అకాడెమీ ఫర్‌స్కిల్ అండ్ నాలెడ్జ్ అనే కార్య



క్రమం ద్వారా యువతకి నైపుణ్యాలను అభివృద్ధి పరిచే కార్యక్రమానికి 2014లో శ్రీకారం చుట్టి శిక్షణ కార్యక్రమాలను ఏర్పాటు చేసింది. తెలంగాణ ఎంటర్‌పెన్యూర్షిప్ అనే ప్రోగ్రాంను ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్, టాస్క్ కలిసి నిర్వహిస్తూ యువతలో నైపుణ్యాలు అభివృద్ధి చేయడానికి వారు అంకుర సంస్థలు ఏర్పాటు చేసుకోవడానికి వెన్నుదన్నుగా నిలుస్తుంది. మార్కెట్‌లో ఒకవైపు ఉద్యోగాలకు పోటీ పెరుగుతోంది. మరోవైపు పారిశ్రామిక రంగాన్ని నైపుణ్యాల లేమి వెన్నాడుతోంది. ఈ నేపథ్యంలో డిగ్రీ చదువుతున్న యువత ప్రత్యేక నైపుణ్యాలను సొంతం చేసుకోవడానికి ప్రభుత్వం కొత్త కోర్సులు ప్రవేశపెట్టింది. యువతకు కొలువులు దక్కకపోవడానికి కారణం విద్యాసంస్థలు, పరిశ్రమల మధ్య అనుసంధానం లేమితోపాటు అనుభవపూర్వక అభ్యసనం లేకపోవడమేనని వివిధ సర్వేల్లో వెల్లడయింది. ఈ లోపాలను సరిదిద్దేందుకు కేంద్ర ప్రభుత్వంలోని పలు సెక్టార్ స్కిల్ కౌన్సిళ్లతో కలిసి విద్యాశాఖ ఈసారి అప్రెంటిస్‌షిప్ ఎంబెడెడ్ కోర్సులను ప్రవేశపెట్టింది. ఈ కోర్సుల్లో చేరిన విద్యార్థులు మూడు రోజులు కళాశాలలో తరగతులకు హాజరవుతారు. మరో మూడు రోజులు ఆ విద్యాసంస్థతో అనుసంధానమైన పరిశ్రమలు, స్టోర్లు, కార్యాలయాల్లో పని చేస్తారు. దీనికి స్టయిఫండ్‌గా నెలకు ఏడువేల నుంచి పదివేల వరకు చెల్లిస్తారు. ఈ కోర్సులకు అనుగుణంగా ప్రత్యేక సిలబస్‌ను రూపొందిస్తున్నారు. మొత్తం 103 ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలల్లో ఈ కోర్సులకు అనుమతి ఇవ్వాలని ఉన్నత విద్యా మండలి నిర్ణయించగా తొలి విడత నాటికి 39 కళాశాలలే ముందుకు వచ్చాయి. రెండో విడతకు మరికొన్ని పెరగగా మూడో విడతకు వాటి సంఖ్య 64కు పెరిగింది. అందులో ఒయు పరిధిలోనే 33 కళాశాలలు ఉండగా వాటిలో 19 ప్రైవేట్ కళాశాలలున్నాయి. అయితే భారతదేశం దేశవాళి మార్కెట్‌ను మాత్రమే కాకుండా అంతర్జాతీయ మార్కెట్ అవసరాలకు అనుగుణంగా అవకాశాలను మెరుగుపరుచుకుని ముందుకు వెళ్లాల్సిన అవసరం ఎంతైనాఉంది. యువరక్తంతో తొణికిసలాడుతూ ఉరకలేస్తున్న యువత భారత్ విశ్వావ్యాప్తంగా ఉన్న డిమాండ్‌కి అనుగుణంగా ముందుకు వెళ్లాలి. యువత వల్లే దేశఅభివృద్ధి సాధ్యపడుతుంది. యువత నైపుణ్యాలు వృద్ధి చేసుకుని అందివచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకుని ముందుకు వెళితే దేశ పురోగతికి దోహదపడుతుంది. భారతదేశం నైపుణ్యాలను విశేషమైన రీతిలో అభివృద్ధి చేసుకుంటే దేశం అన్ని రంగాల్లో పురోభివృద్ధి సాధించి సంపన్న దేశాల సరసన నిలవడానికి ఎంతోకాలం పట్టదు. అయితే ఇంకా అభివృద్ధి చెందిన దేశాలతో పోలిస్తే మన దేశం నైపుణ్యాల వృద్ధి విషయంలో ఇంకా పురోగతి సాధించాలి. ఇది మన విద్యావిధానంలో భాగమవ్వాలి. వృత్తివిద్యా కోర్సులను పాఠశాల విద్యలోనే సమ్మిళితం చేయాలి. మెరుగైన కమ్యూనికేషన్ స్కిల్స్‌ని పాఠశాల విద్యతోనే అందించాలి. సృజనాత్మకతతో కూడిన ఆలోచనలతో ముందుకు వచ్చిన వారికి ప్రోత్సాహకాలు, రాయితీలు కల్పించి వారు పరిశ్రమలు నెలకొల్పేలా ప్రోత్సహించాలి. చిన్న చిన్న దేశాలు సైతం నైపుణ్య శిక్షణ ద్వారా ఏ విధంగా ముందుకు వెళ్తున్నాయి అనేది గమనిస్తే మన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇంకా ఆ దిశగా సరైనస్థాయిలో కృషి చేయాల్సిన అవసరం ఉందని అనిపిస్తుంది. నేడు చైనా ఈ రకంగా అమెరికా, బ్రిటన్, వంటి దేశాలను అధిగమించి అగ్రపథాన పరుగులు పెడుతుంది అంటే కారణం సాంకేతికపరమైన నైపుణ్యాల శిక్షణ కార్యక్రమాలు అమలు చేయడం వల్లనే. జపాన్‌కి ఎన్నో ఒడిదుడుకులు ఎదురైనా ప్రకృతి ప్రకోపానికి విలవిల్లాడినా కదురుకుని నిలబడిదంటే కారణం ఆ దేశం సాంకేతికతతో కూడిన నైపుణ్యాలను పాఠశాల దశ నుండే అన్వయం చేస్తూ విద్యాబోధన చేస్తుంది. అసంఘటిత రంగంలో పనిచేస్తున్న కార్మికులకు ఉపాధి హామీ దొరకని వారిని గుర్తించి మార్కెట్ అవసరాలకు అనుగుణంగా శిక్షణ అందించాలి. ప్రభుత్వాలు, పాలకులు, అధికారులు ఎప్పటికప్పుడు నిత్యనూతనంగా ఉండటానికి ప్రయత్నం చేస్తూ మారుతున్న ప్రపంచ అవసరాలకు అనుగుణంగా యువతకి శిక్షణను అందించగలిగితే భారత్ అగ్రపథాన దూసుకెళ్లడం ఖాయం. ●

# రష్యా, ఉక్రెయిన్ యుద్ధం ఆగేదెప్పుడు?

కనుమ ఎల్లారెడ్డి

దాదాపు సంవత్సరకాలం నుండి రష్యా, ఉక్రెయిన్ దేశాలు పట్టు వీడటం లేదు. ప్రతీకారజ్వాలలు రేగుతూనే ఉన్నాయి. రెండు దేశాల మధ్య సయోధ్య అనే మాటే వినబడడం లేదు. శాంతికి అన్ని దారులు మూసుకుపోయాయి. ఈ దిశలో ఉక్రెయిన్ తాజాగా వేర్చ్ వంతెనను పేల్చివేసింది. వంతెన పాక్షికంగా దెబ్బతినింది. గతంలో కూడా ఉక్రెయిన్, రష్యా నల్ల సముద్రంపై నిర్మించిన రైలువంతెనను పేల్చివేసినట్లు సమాచారం. దీనికి ప్రతిగా రష్యా, ఉక్రెయిన్‌లోని పలు పట్టణాలను ధ్వంసం చేసింది. వేర్చ్ వంతెనను పేల్చివేసిన ఉక్రెయిన్ చాలా సాహసంతో వ్యవహరించింది. అమెరికా, బ్రిటన్ దేశాల సాయంతో, ఆ దేశాల ఒత్తిడితో ఉక్రెయిన్ ఈ పని చేసి ఉంటుందని భోగట్ట. ఇలా ఈ వంతెనపై దాడి జరగడం ఇది రెండవసారి. అందుకే రష్యా అక్కడ భారీ భద్రతను పెంచింది. అయినా దాడి జరగడం గమనార్హం. ఈ దాడికి రష్యా స్పందించింది. ప్రస్తుతం ఈ వంతెనపై ఎటువంటి రాకపోకలు జరగడం లేదని పేర్కొంది. అసలు వంతెన దెబ్బతినిందా? లేదా అనేది ఇక్కడ ప్రశ్న. రష్యా ఎంతో ప్రతిష్టాకరంగా భావించే ఈ వంతెనను అమెరికా, బ్రిటన్ దేశాలు ఉక్రెయిన్‌కు సాయం అందించడంతో రెండు భారీ పేలుళ్లు జరిగినట్లు తెలుస్తోంది. రష్యా అనుమానించినట్లుగా ఈ కుట్రలో ఉక్రెయిన్‌తోపాటు అమెరికా, బ్రిటన్ హస్తం కూడా ఉన్నట్లు భావిస్తుంది. వంతెన దెబ్బతినడమా విజయం అని ఉక్రెయిన్ చెబుతోంది. ఇలా రష్యా, ఉక్రెయిన్ తమ శక్తి సామర్థ్యాలూ తెలుపుకుంటున్నాయి. యుద్ధం ఆగిపోవాలని వాళ్లు కోరుకోవడం లేదు. ఉక్రెయిన్ ఎటూ 'నాటో'లో చేరడం లేదు. చేరడానికి దరఖాస్తు చేసింది అంతే. ప్రస్తుతం ఎట్టి పరిస్థితుల్లోనూ ఉక్రెయిన్‌కు అవకాశం ఉండదు. దీనిని రష్యా గమనిస్తే చాలు. అంతేకాని ఎందుకీ దాడులు ప్రజాస్వామ్యవాదులు సంధించే ప్రశ్న ఇది. అమెరికా, బ్రిటన్




దేశాల సహకారంతోనే ఉక్రెయిన్ ఈ దాడిచేసిందని తెలుస్తోంది. అందు నిమిత్తమే ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ రష్యా నరమేధానికి ఇది పరాకాష్ఠ అని వ్యాఖ్యానించాడు. రష్యా మాపై చేస్తున్న దాడులన్నీ క్రూరమైనవే అని జెలెన్‌స్కీ పేర్కొన్నారు. ఇలా దాడులు, ప్రతిదాడులు చేసుకుంటూ ఉంటే ఇక యుద్ధం ఎలా ఆగుతుంది. యుద్ధం ఆపాలనే టర్కీ చాలా తహతహలాడుతోంది. కాని ఇది ఇంకా ఉధృతం అయ్యే విధంగా ఉంది. ఇప్పుడు ఏదేశం కూడా రష్యా, ఉక్రెయిన్‌కు చెప్పే సాహసం చేయవు. ఎందుకంటే గతంలో మాదిరి ఇప్పుడు పరిస్థితులు లేవు. రష్యా ఇంకా పేట్రేగిపోవచ్చు. రెండు దేశాలకు అసలు యుద్ధం ఆపాలి అనే ధ్యాసే లేదు. ఏవో కొన్నిదేశాలు మాత్రమే యుద్ధం ఆగాలి అని కోరుకుంటున్నాయి. ఒకవేళ యుద్ధం ఆగితే అది కలలోమాటే. ఇక్కడ మనకు ఇటలీ నియంత ముస్సోలిని చెప్పినమాట గుర్తుకువస్తోంది. ఆయన చెప్పినట్లు ప్రపంచ శాంతి పిచ్చి వాని కల' అన్నది నూటికి నూరుపాళ్లు నిజం. ఇప్పుడు విశ్వంలో ఏ దేశం శాంతిగాఉంది? ప్రతిదేశం అభద్రత భావంతోనే ఉన్నాయి. దేశాలమధ్య సఖ్యత కూడా కొరవడుతోంది. ఇప్పుడు రష్యా, ఉక్రెయిన్ యుద్ధం కావొచ్చు. రేపు మరోయుద్ధం కావొచ్చు. ఇక శాంతి ఎక్కడ? అంతా అశాంతే. ఇటువంటి పరిణామాలు ఏర్పడినప్పుడు దేశాలు ఎలాప్రగతి సాధిస్తాయి? ఎలా ఆర్థిక స్థిరత్వం సాగిస్తాయి? రష్యా, ఉక్రెయిన్ దేశాలకు మానవతా దృక్పథమే లేదు. ఒకదాన్ని మించి మరొకటి దాడులు, ప్రతిదాడులతో రెచ్చిపోతున్నాయి. ఉక్రెయిన్ ఇంతలా ధైర్యంగా దాడులు చేయడం అంటే అమెరికా, బ్రిటన్ దేశాలు చేస్తున్న సహాయమే. లేకపోతే ఏనాడో రష్యాది పైచేయి అయ్యేది. దరిమిలా యుద్ధం ఆగి ఉండేది. నాటోలో చేరం మా దేశ రక్షణ ఇక రష్యా చూసుకుంటుందని జెలెన్‌స్కీ ప్రకటన చేసిఉంటే రష్యాకు అంగీకారమై ఉండేది. నిజానికి ఇక్కడ యుద్ధం ఇంకా కొనసాగుతుంది అనుకుంటే అది అమెరికా చలువే. ప్రస్తుతం కనుచూపు మేరలో యుద్ధం ఆగిపోయే పరిస్థితి లేదు. పైపెచ్చుదాడులు ప్రతిదాడులతో రెండు దేశాలు చెలరేగవచ్చు. ●

# ఆన్‌లైన్ మోసాలను అరికట్టలేరా?

డి.జె మోహనరావు

ఎప్పుడైతే బ్యాంకింగ్ రంగం డిజిటలీకరణ జరిగిందో ఖాతాదారులు నగదు లావాదేవీలు ఇంటి నుండే జరుపుతున్నారు. ఇవన్నీ తక్కువ కాలంలోనే జరగడం వలన ఎక్కువ ఖాతాదారులు ఆన్‌లైన్‌లో నగదు కార్యకలాపాలు చేయడం అలవాటు చేసుకున్నారు. ఇక కొవిడ్ పరిస్థితుల్లో చాలా మంది ఆన్‌లైన్ వైపే మొగ్గుచూపారు. ఇదే అదునుగా చాలా మంది మోసగాళ్లు ఖాతాదారులను మోసం చేసి మన నగదును మనకు తెలియకుండా కాజేస్తున్నారు. ఒక వ్యక్తి బ్యాంకు ఖాతా నుండి ఇంటర్నెట్ మాధ్యమం ద్వారా డబ్బులు దొంగలించడాన్నే ఆన్‌లైన్ మోసం అని చెప్పొచ్చు. మోసగాళ్లు రకరకాల పద్ధతులను అనుసరించి డబ్బులను కాజేస్తారు. నకిలీ క్రెడిట్ లేదా డెబిట్ కార్డులు ఇంటర్నెట్ బ్యాంకింగ్, యుపిఐల ద్వారా ప్రధానంగా మోసాలు జరుగుతున్నాయి. ఎటిఎం యంత్రాలలోకి పాడ్ కనిపించేలా చిన్న రహస్య కెమెరాను అమర్చి మనం పిన్‌ను నమోదు చేసినప్పుడు పసిగట్టి స్కిమ్మింగ్ పద్ధతిలో నకిలీ ఎటిఎం కార్డులను తయారు చేసి ఖాతా నుండి నగదును తీయడం లేదా ఆన్‌లైన్ లేదా ఆఫ్‌లైన్ ద్వారా షాపింగ్ చేసుకుంటారు. బ్యాంకు ఖాతాకు అనుసంధానం చేసిన ఫోన్ నెంబర్ సిమ్‌ని స్వైపింగ్ లేదా క్లోనింగ్ చేసి నకిలీ సిమ్‌ని పొంది ఓటిపిలు వచ్చేటట్లు చేసుకొని ఖాతాలోని నగదును కొల్లగొడతారు. ఫిషింగ్ అంటే బ్యాంకు లేదా ఈ కామర్స్ సైట్‌లను పోలిన వెబ్ సైట్‌లను రూపొందించి వీటిని వినియోగించేటప్పుడు వాటి ద్వారా ఖాతాదారుని వివరాలు తెలుసుకొని మోసానికి పాల్పడతారు. విషింగ్ పద్ధతి ఉపయోగించి ఇంకా బ్యాంకుల నుండి అధికారుల మాదిరిగా ఫోన్ చేసి కార్డ్ బ్లాక్ అయిందో, ఇ-కెవైసి చేయాలనో, వినియోగదారుల కార్డుల వివరాలు, పిన్ నెంబరులను తెలుసుకొని ఓటిపిల ద్వారా ఖాతాలోని నగదును ఖాళీ చేస్తారు. ఇప్పుడు అందరూ ఎక్కువగా రకరకాల యుపిఐల ద్వారా బ్యాంకు లావాదేవీలు చేస్తున్నారు. మోసగాళ్లు దొంగ క్యూఆర్‌లను ఫోన్లకు పంపించి దాని ద్వారా అకౌంట్‌లోని డబ్బులను తీస్తున్నారు. మన ఖాతాకు ఎంతో కొంత నగదును పంపించి పొరపాటుగా వచ్చేసిందని, ఆ నగదును యుపిఐ ద్వారా తిరిగి పంపమని ప్రాధేయపడతారు. ఇది నిజమే అనుకొని వారి ఖాతాకు నగదును తిరిగి పంపుతారు. ఇదే అదనుగా మోసగాళ్లు వారి పని వారు కానిస్తారు. అలాగే కొన్ని సంస్థలు లేదా టోల్‌ఫ్రీ నంబర్‌ను తెలుసుకోవడానికి ఆన్‌లైన్‌లో శోధిస్తారు. మోసగాళ్లు ముందుగానే మనం వెతుకుతున్న నంబర్లకు బదులుగా నకిలీ ఫోన్ నంబర్లను ఉంచుతారు. వినియోగదారుడు ఆ నెంబర్ యధార్థమైనదేనని నమ్మి కాల్ చేస్తే తనదైన శైలిలో మోసగాళ్లు నగదును మాయం చేసేస్తారు. ప్రతీ ఒక్కరూ ఇప్పుడు ఫేస్‌బుక్, ఇన్‌స్ట్రాగ్రామ్, ట్విట్టర్ వంటి సామాజిక మాధ్యమాలు వాడుతున్నారు. ఇదే అదనుగా మన స్నేహితుడు మాదిరిగానే అత్యంత అవసరం



ఉందని కొంత మొత్తాన్ని అప్పు కావాలని నమ్మబలుకుతారు. మనం నమ్మి ఆన్‌లైన్‌లో నగదును పంపిస్తే ఇక అంతే. ఇంకా వ్యక్తిగత ఫొటోలను అసభ్యకరంగా మార్పులు చేసి బెదిరించి డబ్బులు గుంజుతున్నారు. కొంత మంది యువత అసభ్యకరమైన వెబ్‌సైట్లను చూస్తారు. అప్పుడు ఆ వెబ్‌సైట్ నుండి కొన్ని రకాల మాల్వేర్లను వారి వ్యక్తిగత మొబైల్ లేదా కంప్యూటర్‌లోకి చొప్పిస్తారు. అది ఇక అక్కడే తిష్ట వేసి వ్యక్తిగత సమాచారాన్ని లేదా ఆన్‌లైన్‌లో బ్యాంకింగ్ చేసేటప్పుడు సమాచారాన్ని మోసగాళ్లకు చేరవేస్తుంది. వారు ఆన్‌లైన్ బ్యాంకింగ్ వివరాలు దొంగలించి నగదును కాజేస్తారు. తక్కువ రేటుకే కొన్ని రకాలైన వస్తువులు విక్రయిస్తానని మన ఫోన్లకు యస్‌ఎమ్‌ఎస్ లేదా ఈమెయిల్‌కు లింక్‌లను పంపుతారు. ఇది క్లిక్ చేయగానే మన అకౌంట్లో డబ్బులు తీసేసుకుంటారు. గేమ్స్, అశ్లీల యాప్‌లను లింకుల ద్వారా డౌన్‌లోడ్ చేసేటప్పుడు మన బ్యాంకింగ్ వివరాలను తస్కరించి ఖాతాలను ఖాళీ చేస్తారు. ఇక లాటరీ వచ్చిందని, రీఛార్జ్ ఉచితమని, పెట్రోల్, ఉచితమని రకరకాలైన సందేశాన్ని పంపించి అవి క్లిక్ చేయగానే వారి పని వారు చేస్తారు. ఇక మనకు మిగిలింది జీరో అకౌంట్ మాత్రమే. ఇలాంటి సమస్యలను పరిష్కరించాలంటే ఖాతాదారులు ముందుగానే అవగాహన కలిగి ఉండాలి. ప్రభుత్వం ఇలాంటి సమస్యలపై ప్రసార మాధ్యమాల ద్వారా అవగాహన కల్పించాలి. గ్రామాల్లో నివసిస్తున్నవారికి ఇలాంటి మోసాలపై ఎక్కువగా అవగాహన ఉండదు. వారికి ఇలాంటి సమస్యలు ఎదురైనప్పుడు ఎలా పరిష్కరించుకోవాలోఅవగాహన కార్యక్రమాల ద్వారా తెలియచేయాలి. బ్యాంకులో ఖాతా తెరిచినప్పుడే బ్యాంకు అధికారులు కూడా ఇటువంటి మోసాలపై ఖాతాదారులకు అవగాహన కల్పించేలా ప్రభుత్వం కొంతమంది సిబ్బందిని ఏర్పాటు చేయాలి. గ్రామాల్లోని యువత ఎక్కువగా ఫోన్ ఉపయోగిస్తూ గేమ్స్ ఆడుతూ ఉంటారు. ఆన్‌లైన్ గేమింగ్ ద్వారా కూడా ఖాతాల్లో ఉన్న డబ్బులు ఖాజేస్తారు. ఇలా డబ్బులు పోగొట్టుకున్న సంఘటనలు చాలా ఉన్నాయి. ఎటిఎంలలో నగదు తీసేటప్పుడు రహస్య పిన్‌ను ఎవరికీ కనిపించకుండా కీబోర్డుపై ఒత్తాలి. శివారు ప్రాంతాల్లో ఉన్న కేంద్రాల నుండి కాక జనావాసాలు ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో ఉన్న ఎటిఎంల నుండి నగదును తీసుకోవాలి. అనుమానితులు ఉంటే అక్కడ నగదు తీసుకోకూడదు. ఏ ఒక్క బ్యాంకు అధికారి కాల్ చేసి ఖాతాకు సంబంధించిన వివరాలు అడగరు. అలాగే మనకు వచ్చే ఓటిపిలు ఎవరితో చెప్పకూడదు. ఆన్‌లైన్‌లో లావాదేవీలు చేసేటప్పుడు బ్యాంకుకి సంబంధించిన వెబ్‌సైట్ మాత్రమే ఉపయోగించాలి. ఆన్‌లైన్ ఫోన్ నంబర్లను నమ్మకూడదు. అనుమానిత లింక్లను తెరవకూడదు. యుపిఐలతో జాగ్రత్తగా లావాదేవీలు చేయాలి. సామాజిక మాధ్యమాల్లో వ్యక్తిగత సమాచారాన్ని ఫొటోలను ఉంచకూడదు. అసభ్యకరమైన సైట్‌లను తెరవకూడదు. ఉచితాలని, లాటరీలని నమ్మకూడదు. ఇంట్లో ఉండే చిన్న పిల్లలకు ఫోన్ ఇచ్చేటప్పుడు జాగ్రత్తగా ఉండాలి. మొబైల్‌ని లాక్ చేసుకోవాలి. ఇక ఏదైనా అక్రమ లావాదేవీలు జరిగితే వెంటనే బ్యాంకుకు ఫోన్ చేసి తెలపాలి. ●

ఎడిట్ పేజీకి..
ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com



## మణిపూర్ ఘటనపై సుప్రీం చీఫ్ జస్టిస్ సీరియస్

**న్యూఢిల్లీ, జులై 20:** మణిపూర్‌లో జరిగిన అఘాయిత్యాన్ని దేశ సర్వోన్నత న్యాయస్థానం తీవ్రంగాపరిగణించింది. ఘటన చాలా బాధాకరమని పేర్కొంటూ, నేరస్తులను శిక్షించే విషయంలో ఇప్పటివరకు ఏం చేయలేకపోయారని కేంద్ర,మణిపూర్ రాష్ట్ర ప్రభుత్వాలపై చీఫ్ జస్టిస్ డివై చంద్రచూడ్ నేతృత్వంలోని బెంచ్ గురువారం మండిపడింది. మీడియా, సామాజిక మాధ్యమాల్ల వైరల్ అయినదృశ్యాలు, కథనాల ఆధారంగా మణిపూర్ ఘటనను సుమోటాగా స్వీకరించిన సుప్రీంకోర్టు, సదరు వీడియో దిగ్భ్రాంతికి గురి చేసేదిలా ఉందన్న సిజెఐ నేతృత్వంలోని ధర్మాసనం, నిందితులపై ఎలాంటి చర్యలు తీసుకున్నారో తెలియజేయాలని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలను ఆదేశించింది. మహిళలను హింసకు సాధనాలుగా ఉపయోగించడం అంగీకరించలేని విషయం. ఇది మానవహక్కుల ఉల్లంఘనే అవుతుందని పేర్కొంది. మే4వ తేదీన ఈ ఘటన జరిగిందని అంటున్నారు.అలాంటప్పుడు ఇంతకాలం ఎలాంటి చర్యలు తీసుకున్నారు? మీకు కొంత సమయం ఇస్తున్నాం. ఈలోపు చర్యలు తీసుకోండి. లేదంటే మేం రంగంలోకి దిగుతాం. ప్రజాస్వామ్యానికి ఇది ఆమోదకరమైన విషయం కాదు అని పేర్కొంటూ, తదుపరి విచారణను వచ్చే శుక్రవారానికి సుప్రీంకోర్టు వాయిదా వేసింది. మణిపూర్ కీచక పర్వంపై దేశం రగిలిపోతున్న వేళ, ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి బీరేన్‌సింగ్ గురువారంఉదయం లైవ్ ద్వారా స్పందించారు. 'ఘటనపై బాధగాఉంది. మానవత్వానికి వ్యతిరేకమైన ఈఘటనలను ప్రతీ ఒక్కరూఖండించాలి.నిందితులను వెంటనే అరెస్టుచేయాలని పోలీసులను ఆదేశించా.మరణశిక్ష పడేలా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుంది' అని ఆయన తెలిపారు.

## తమిళనాడు బాలాజీ పిటిషన్‌పై సుప్రీం విచారణ

**న్యూఢిల్లీ, జులై 20:** మనీలాండరింగ్ కేసులో అరెస్టయిన తమిళనాడు మంత్రి వి సెంథిల్ బాలాజీ దాఖలు చేసిన పిటిషన్‌పై శుక్రవారం విచారణ జరపనున్నట్టు సుప్రీంకోర్టు తెలిపింది. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ తనను కస్టడీలోకి తీసుకొని దర్యాప్తు చేయడాన్ని సమర్థిస్తూ మద్రాస్ హైకోర్టు ఇచ్చిన ఆదేశాలను సర్వోన్నత న్యాయస్థానంలో సెంథిల్ బాలాజీ సవాల్ చేశారు. బాలాజీ తరపున సీనియర్ అడ్వకేట్ కపిల్ సిబల్ వాదనలు వినిపిస్తూ ఈడీ ఏ సమయంలోనైనా బాలాజీని కస్టడీలోకి తీసుకునే అవకాశం ఉందని, ఈ పిటిషన్లపై వెంటనే విచారణ జరపాలని కోరారు. ఈడీ తరఫున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వాదనలు వినిపిస్తూ, మద్రాస్ హైకోర్టు ఆదేశాల్లో కొన్ని అంశాలను వ్యతిరేకిస్తూ ఓ పిటిషన్‌ను ఈడీ కూడా దాఖలు చేసిందని, దీన్ని కూడా కలిపి విచారించాలని కోరారు.దీంతో ఈ పిటిషన్లపై శుక్రవారం విచారణ జరిపేందుకు సిజెఐ జస్టిస్ డివై చంద్రచూడ్ అంగీకరించారు. బాలాజీ అరెస్టును మద్రాస్ హైకోర్టు జులై 14న సమర్థించింది. ఇద్దరు న్యాయమూర్తులు భిన్నాభిప్రాయాలను వ్యక్తం చేయగా, మూడో న్యాయమూర్తి బాలాజీ అరెస్టును సమర్థించారు. బాలాజీ ఆసుపత్రిలో ఉన్న కాలాన్ని 15 రోజుల కస్టోడియల్ ఇంటరాగేషన్ నుంచి మినహాయించాలని ఈడీ చేసిన డిమాండ్ సరైనదేనని హైకోర్టు తెలిపింది. కాగా బాలాజీ 2014లో ఏఐఏడీఎంకే ప్రభుత్వంలో రవాణా శాఖ మంత్రిగా పని చేసినప్పుడు అవినీతి కుంభకోణానికి పాల్పడినట్లు కేసు నమోదైంది. ఆయన 2018లో డీఎంకేలో చేరారు.

### గుజరాత్‌లో ఘోరం..యాక్సిడెంట్‌ను చూడబోతే..

## 9 మంది మృతి..13 మంది పరిస్థితి విషమం





**గాంధీనగర్, జులై 20:** గుజరాత్ అహ్మదాబాద్ నగరంలో ఘోర ప్రమాదం చోటు చేసుకుంది. సర్ఖేజ్-గాంధీనగర్ హైవేపై ఉన్న ఇస్కాన్ వంతెనపై జరిగిన డబుల్ యాక్సిడెంట్‌లో 9 మంది దుర్మరణం పాలయ్యారు. మరో 13 మంది పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలిపింది. పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం, బుధవారం అర్ధరాత్రి దాటాక ఓ డంపర్ వాహనాన్ని ఓ డంపర్ ట్రక్కు వెనకాల నుంచి ఢీ కొట్టడంతో యాక్సిడెంట్ జరిగింది. ఆ సమయంలో జనం గుమిగూడి ఆ యాక్సిడెంట్‌ను చూస్తున్నారు. ఆ సమయంలో ఓ జాగ్వార్ కారు జనాల మీదకు దూసుకెళ్లింది. ఐకానిక్ బ్రిడ్జ్ యాక్సిడెంట్‌లో గాయపడ్డ వాళ్లను వెంటనే ఆసుపత్రికి తరలించగా, 9మంది మృతి చెందారు. మృతుల్లో ఓ కానిస్టేబుల్ కూడా ఉన్నట్లు తెలుస్తోంది. మరో 13 మంది పరిస్థితి విషమంగా ఉంది. ఇదిలా ఉండగా, జాగ్వార్ కారు మితిమీరిన వేగంతో దూసుకొచ్చినట్లు అధికారులు వెల్లడించారు. ఘటనపై గుజరాత్ ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు రూ.4 లక్షల పరిహారం, గాయపడిన వాళ్లకు రూ.50 వేల సాయం రాష్ట్రప్రభుత్వం తరపున అందిస్తున్నట్లు ప్రకటించారు. కారు నడిపింది ఉండి ప్రముఖుడైన ప్రజ్ఞేష్ పటేల్ కుమారుడు తాత్యా పటేల్ అని తెలుస్తోంది. ఘటన తర్వాత కొందరు ఆ యువకుడిని చితకబాదిన దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఆ తర్వాత అతన్ని పోలీసులు ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు.



## కొండచరియలు విరిగిపడి 15 మంది మృతి!

**ముంబై, జులై 20:** మహారాష్ట్రలో భారీ వర్షాల కారణంగా కొండచరియలు విరిగిపడి పలువురు ఆదివాసీలు మృతి చెందారు. రాయగఢ్ జిల్లాలోని ఖలాపూర్ సమీపంలోని కొండప్రాంతంలో బుధవారం అర్ధరాత్రి ఈ ప్రమాదం చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం, అర్ధరాత్రి కురిసిన భారీ వర్షం కారణంగా ఇర్షల్‌వాడి కొండపై ఉన్న గ్రామంలోని 30 ఇళ్లపై మట్టిపెళ్లలు, కొండరాళ్లు పడ్డాయి. దీంతో గృహాలు నేలమట్టం అయ్యాయి. ఈ ప్రమాదంలో కనీసం 15 నుంచి 20 మంది మృతి చెందినట్లు సిఎం ఏక్‌నాథ్ షిండే వెల్లడించారు. దాదాపు 100 మంది శిథిలాల కింద చిక్కుకుపోయి ఉండొచ్చని అనుమానిస్తున్నారు. సమాచారం అందుకున్న పోలీసులు వాహనాల్లో గ్రామానికి వెళ్లేందుకు సరైన మార్గం లేకపోవడంతో కాలినడకనే ప్రమాద స్థలానికి చేరుకున్నారు. దాదాపు 75 మందిని సురక్షిత ప్రాంతానికి తరలించారు. ఈ ప్రమాదంపై స్పందించిన రాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే గురువారం ఉదయం ఘటనా స్థలానికి చేరుకున్నారు. శిథిలాల కింద చిక్కుకున్నవారిని కాపాడేందుకు రక్షణ చర్యలు వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. దీంతో ఎన్డీఆర్ఎఫ్ చెందిన రెండు బృందాలతో పాటు ముంబై నుంచి నౌకాదళ సిబ్బంది కూడా రంగంలోకి దిగారు. 'బాధితులను రక్షించేందుకు పోలీసులు, జిల్లా యంత్రాంగం నుంచి దాదాపు 100 మందికి సిబ్బంది సహాయక చర్యల్లో పాల్గొన్నారు. ఎన్ఐఆర్ఎఫ్, స్థానికులు, కొన్ని స్వచ్ఛంద సంస్థల నుంచి కూడా సాయం తీసుకుంటున్నాం' అని రాయగఢ్ పోలీసులు తెలిపారు. భారీ వర్షాల కారణంగా భారత వాతావరణ శాఖ రాయగఢ్, పాల్ఘర్ జిల్లాలో రెడ్అలర్ట్ ప్రకటించింది. సహాయక చర్యల కోసం ఎన్డీఆర్ఎఫ్ రాష్ట్రం అంతటా 12 బృందాలను ఏర్పాటు చేసింది. రాయగఢ్, రత్నగిరి, కొల్హాపూర్, సాంగ్లీ, నాగపూర్, థానే జిల్లాల్లో ఒక్క బృందాన్ని మోహరించింది.

# 29 మందితో రాజస్థాన్ ఎన్నికల కమిటీ

### సీఎం గెహ్లోత్; మాజీ డిప్యూటీ పైలట్‌లకు కూడా సభ్యత్వం

**న్యూఢిల్లీ,జులై 20:** కాంగ్రెస్ పార్టీ రానున్న అసెంబ్లీ ఎన్నికలకోసం నియమించిన 29 మంది రాష్ట్ర ఎన్నికల కమిటీలో పార్టీ రాష్ట్ర చీఫ్ గోవింద్ సింగ్ దోతాస్రా ఛైర్మన్‌గా వ్యవహరిస్తారు. ముఖ్యమంత్రి అశోక్ గెహ్లోత్, ఆయన మాజీ డిప్యూటీ సచిన్‌పైలట్‌లు కూడా కమిటీలో సభ్యులుగా ఉన్నారు. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లిఖార్జున్ ఖర్గే ప్రదేశ్ ఎన్నికల కమిటీని ఆమోదించినట్లు పార్టీ ప్రకటించింది. పార్టీ నాయకులు రఘువీర్ మీనా, రఘుశర్మ, హరిస్ చౌదరి, ప్రతాప్‌సింగ్ కచారియావాస్, రామేశ్వర్‌దూది, మోహన్‌ప్రకాష్, లాల్‌చంద్ కటారియాలు ప్యానెల్‌లో సభ్యులుగా ఉంటారు. ఈనెల 6వ తేదీ కాంగ్రెస్ హైకమాండ్ ఢిల్లీలోనిర్వహించిన సమావేశం తర్వాత ప్రదేశ్ కాంగ్రెస్‌కమిటీ వివిధ కమిటీలను నియమించింది. ఖర్గేతోపాటు రాహుల్‌గాంధీ, రాజస్థాన్ ఇన్‌ఛార్జి సుఖ్జీందర్ రణధావా, గోవింద్ సింగ్ దోతాస్రా, సచిన్‌పైలట్ అనేక మంది ఎమ్మెల్యేలు,మంత్రులు కూడా ఈసమావేశంలో పాల్గొన్నారు.అసెంబ్లీ ఎన్నికల వ్యూహాత్మక సమావేశంగా నేతలు అభివర్ణించారు. ముఖ్యమంత్రి గెహ్లోత్ తన మడమలకు గాయాలవుతున్నప్పటికీ ఆయన సమావేశానికి హాజ రయ్యారు. ఈ భేటీ తర్వాత రాజస్థాన్ ఎన్నికలకు అన్నివర్గాలు సమైక్యంగా ముందుకు కదిలాయన్న సంకేతాలిచ్చారు. పార్టీ క్రమశిక్షణ తప్పినవారిపై కఠినచర్యలు ఉంటాయని, క్రమశిక్షణ వేటు తప్పదని కూడా హైకమాండ్ హెచ్చరించింది.



అయితే పార్టీపరంగా ముఖ్యమంత్రి అభ్యర్థిఎవరన్నది ఎన్నికలు పూర్తయ్యాకే నిర్ణయించాలని నిర్ణయించింది. పార్టీ అధ్యక్షుడు మల్లిఖార్జున్‌ఖర్గే సలహా మేరకు తాను పైలట్‌పై ప్రారంభించిన యుద్ధాన్ని నిలిపివేస్తున్నట్లు ప్రకటించారు. అసెంబ్లీ ఎన్నికలకుగాను సమిష్టిగా ముందుకు పోవడం ఒక్కటే మార్గమని ఆయన చెప్పారు. కాగా కాంగ్రెస్ నాయకత్వం రాజస్థాన్‌ను ఎలాగైనా మళ్లీ సాధించుకోవాలన్న పట్టుదలతో ఉంది. గెహ్లోత్, ఆయన మాజీ డిప్యూటీ పైలట్‌ల మధ్య సయోధ్యను కుదిర్చి ఎన్నికల్లో ఐకమత్యంగా ముందుకుపోవాలని మార్గనిర్దేశనం చేయడంతో ఇపుడు రెండు వర్గాలు కూడా ఎన్నికల్లో పోటీకి, ప్రచారానికి సిద్ధం అవుతున్నాయి.



# చీతాల మృత్యువాత

## కేంద్రంపై సుప్రీంకోర్టు ప్రశ్నల వర్షం

**న్యూఢిల్లీ, జులై20:** ప్రాజెక్ట్ చీతాలో భాగంగా విదేశాల నుంచి తీసుకొచ్చిన చీతాలు ఒక్కొక్కటిగా మరణిస్తుండటంపై సుప్రీంకోర్టు ఆందోళన వ్యక్తం చేసింది. దీనిపై వివరణ ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. భారత్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ ప్రాజెక్టులో భాగంగా నమీబియా, దక్షిణాఫ్రికాల నుంచి 20 చీతాలను తీసుకొచ్చారు. వాటిని మధ్యప్రదేశ్‌లోని కునో పార్క్‌లో విడిచిపెట్టారు. ఇందులో ఇప్పటి వరకు 8 చీతాలు మరనించాయి. మరో రెండు చీతాల ఆరోగ్య పరిస్థితి ఆందోళనకరంగా ఉన్నట్లు సమాచారం. ఈ నేపథ్యంలో కేంద్రంపై సుప్రీంకోర్టు ప్రశ్నలు సంధించింది. విదేశాల నుంచి తీసుకొచ్చిన వాటిలో 40 శాతం చీతాలు మృత్యువాత పడ్డాయని, ఇది మంచి సంకేతం కాదని పేర్కొంది. వరుసగా మృత్యువాత పడుతున్నప్పటికీ ఇంకా వాటిని కునో నేషనల్ పార్కులోనే ఎందుకు ఉంచుతున్నారని, వేరే చోటకి తరలించే ప్రయత్నాలు ఎందుకు చేయడం లేదని ఆరా తీసింది. దీనిపై కూలంకషంగా వివరణ ఇవ్వాలని కేంద్రాన్ని ఆదేశిస్తూ తదుపరి విచారణను ఆగస్టు 1కివాయిదా వేసింది. ప్రాజెక్ట్ చీతా ప్రారంభదశలో జాతీయ పులుల సంరక్షణ మార్గదర్శనం చేయాలంటూ కేంద్రం నియమించిన నిపుణుల సంఘం దాఖలు చేసిన పిటిషన్‌పై ఈ రోజు సుప్రీంకోర్టు విచారణ చేపట్టింది. త్రిసభ్య ధర్మాసనం ఎదుట కేంద్రం తరఫున ఆదనపు సొలిసిటర్ జనరల్ ఐశ్వర్య భాటి వాదనలు వినిపించారు. ప్రాజెక్టు చేపట్టకముందే చీతాల మరణాల గురించి కేంద్రం చర్చించిందని, వాతావరణ పరిస్థితుల కారణంగా కొన్నిచీతాలు మృత్యువాత పడతాయని ముందుగానే ఊహించిందని కోర్టుకు తెలిపారు. మరోవైపు నిపుణుల కమిటీ తరఫున సీనియర్ న్యాయవాది ప్రశాంత్ చంద్రసేన్ వాదనలు వినిపించారు. ఇప్పటి వరకు ఎన్ని చీతాలు మృత్యువాత పడ్డాయని జస్టిస్ బిఆర్ గవాయ్ ఆయన్ను ప్రశ్నించారు. 8చీతాలు మృతి చెందినట్లు అత్యున్నత న్యాయస్థానానికి వివరించారు. 40శాతం చీతాలు మృత్యువాత పడినప్పటికీ కేంద్రం ఎందుకు నివారణ చర్యలు చేపట్టడంలేదని సుప్రీంకోర్టు ప్రశ్నించింది. వాటిని వేరే చోటకితరలించే మార్గాలను పరిశీలించాలని సూచించింది. మరోవైపు ప్రాజెక్టు చీతా పూర్తి వివరాలను నిపుణుల కమిటీకి అందచేయాలని కమిటీ చేసిన సూచనలు, సలహాలను పరిగణనలోకి తీసుకునేలా కేంద్రాన్ని ఆదేశించాలని ప్రశాంత్ చంద్రసేన్ న్యాయస్థానాన్నికోరారు. వాదనలు విన్న ధర్మాసనం చీతాల మరణానికి గల కారణాలపై పూర్తి వివరాలను న్యాయస్థానానికి సమర్పించాలని కేంద్రాని ఆదేశించింది. ప్రాజెక్ట్ చీతాలో భాగంగా కేంద్ర ప్రభుత్వం రెండు విడతల్లో నమీబియా, దక్షిణాఫ్రికాల నుంచి 20 చీతాలను భారత్‌కు తీసుకొచ్చింది.

ఈ క్రమంలోనే నమీబియా, దక్షిణాఫ్రికాల నుంచి 20 చీతాలను భారత్‌కు తీసుకొచ్చింది. ఈ క్రమంలోనే నమీబియా నుంచి తీసుకొచ్చిన సాశా అనే ఆడచీతా మార్చి 27న దక్షిణాఫ్రికా నుంచి తీసుకొ చ్చిన ఉదయ్ అనే మగచీతా ఏప్రిల్ 23న మృత్యువాతపడ్డాయి. దక్షిణాఫ్రికా నుంచి తీసుకొచ్చిన చీతాల్లో ఒకటైన ఆడ చీతా దక్ష మే 9న మృతిచెందింది. అదే నెలలో జ్వాల అనే చీతాలకు పుట్టిన నాలుగు కూనల్లో మూడు చనిపోయాయి. ఈ నెలలో రెండుమరణాలతో కలిపి మొత్తం 4 నెలల వ్యవధిలో చీతాల మరణాల సంఖ్య ఎనిమిదికి చేరింది.

# నకిలీ పేరుతో ఖాట్మండులో హోటల్ బుక్ చేసిన సచిన్ మీనా

**న్యూఢిల్లీ, జులై 20:** పబ్జీ ప్రేమలో కొత్త విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. ఉత్తరప్రదేశ్ యువకుడు సచిన్ మీనా, పాకిస్థాన్ మహిళ సీమా హైదర్‌ను ముందుగా నేపాల్‌లో కలిసినట్లు తెలిసింది. వారు భారత్‌కు రావడానికి ముందు కొద్ది రోజుల పాటు నేపాల్ రాజధాని ఖాట్మాండులోని ఓ హోటల్‌లో ఉన్నట్లు పోలీసుల విచారణలో తేలింది. ఇదే విషయాన్ని సదరు హోటల్ యజమాని కూడా ధ్రువీకరించాడు. సచిన్, సీమాలు ఉన్న న్యూ వినాయక హోటల్ యజమాని గణేశ్ తాజాగా ఓ వార్తా సంస్థతో మాట్లాడాడు.' మార్చిలో సచిన్, సీమాలు మా హోటల్‌కు వచ్చారు. వారు రోజుల పాటు ఇక్కడే ఉన్నారు. వారు హోటల్ గది నుంచి సాయంత్రం మాత్రం బయటికి వచ్చే వారు. హోటల్‌కు సచిన్ ముందుగా రిజిస్టర్‌లో తన పేరును శివాన్ష్‌గా నమోదు చేశాడు. మరుసటిరోజు తన భార్య వస్తుందని చెప్పాడు. సీమా హోటల్‌కు వచ్చేటప్పుడు ఆమె ఒంటరిగానే వచ్చింది. కానీ హోటల్ గది ఖాళీ చేయడానికి ఒకరోజు ముందుగానే ఆమె వెళ్లిపోయింది. తర్వాత సచిన్ హోటల్ గది ఖాళీ చేశాడు. భారత్ కరెన్సీలో సచిన్ హోటల్ అద్దె చెల్లించాడు అని గణేశ్ తెలిపాడు.

మరోవైపు మార్చి 10న సచిన గోరఖ్‌పుర్ నుంచి ఖాట్మండ్ వెళ్లి హోటల్



గదిని బుక్ చేసినట్లు తమ విచారణలో వెల్లడైందని ఉత్తరప్రదేశ్ పోలీసులు తెలిపారు. సచిన్‌ను కలుసుకునేందుకు షార్జా మీదుగా సీమా నేపాల్ చేరుకుని, ఆ తర్వాత భారత్‌కు వచ్చినట్లు పోలీసులు గుర్తించారు. సచిన్‌తో ఉండేందుకు ఆమె పాకిస్థాన్‌లోని కొత్త ఇంటిని అమ్మేసినట్లు విచారణలో వెల్లడైంది. అయితే సీమా తన నలుగరు పిల్లలతో కలిసి భారత్‌లో అక్రమంగా నివసిస్తున్నట్లు యుపి ఎటిఎస్ పోలీసులు గుర్తించారు. దీంతో ఖాట్మండ్ వచ్చినప్పుడు తనతో ఎవరూ లేరని హోటల్ యజమాని చెప్పడంపై పోలీసులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు సీమా సోదరుడు పాక్ సైన్యలో పనిచేస్తున్నాడని ఆమె భర్త గులాం హైదర్ వెల్లడించాడు. అయితే యుపి ఎటిఎస్ పోలీసుల విచారణలో తన సోదరుడు పాక్ సైన్యంలో చేరాలని అనుకున్నాడని సీమా చెప్పినట్లు సమాచారం.

# నిందితులకు మరణశిక్షకైనా వెనుకాడం: మణిపూర్‌ఘటనపై సిఎం బీరేన్‌సింగ్

**ఇంపాల్, జులై 20:** మణిపూర్ కొండప్రాంతాల్లోని రెండుజాతులమధ్య రగులుతున్న వైరం సామాన్య పౌరులపైకి పాకింది. అభం శుభం తెలియని పౌరులు ముఖ్యంగా మహిళలు అత్యాచారాలు, హింసకు లోనవుతున్నారు. మరికొందరు దుండగుల చేతుల్లో చనిపోతున్నారు. గిరిజన మహిళలను అత్యాచారంచేసిన నగ్నంగా ఊరేగించిన విడియో సంఘటనపై సేనాపతి జిల్లాలోని ఒక ప్రధాన నిందితుడిని అరెస్టుచేసారు. నిందితులను ఉపేక్షించే ప్రశ్నేలేదని, మరణశిక్షవరకైనా వెళతామని ముఖ్యమంత్రి బీరేన్‌సింగ్ స్పష్టం చేసారు. మరోపక్క సుప్రీంకోర్టు సైతం ఈ సంఘటనను సువోమోటోగా స్వీకరించింది. విచారణకు ఆదేశించింది. కఠిన చర్యలు తీసుకోకుంటే సుప్రీంకోర్టు స్వయంగా జోక్యంచేసుకోవాల్సి ఉంటుందని చీఫ్‌జస్టిస్ హెచ్చరించారు. కేంద్రం, మణిపూర్‌ప్రభుత్వాలకు అల్టిమేటమ్ ఇస్తూ కుట్రదారులను అరెస్టుచేయకపోతే న్యాయవ్యవస్థ చర్యలు తీసుకుంటుందని చెప్పారు. రాజ్యసభ, లోక్‌సభలు కూడా దద్దరిల్లాయి.

**జంతర్‌మంతర్‌లో మహిళా కాంగ్రెస్ నిరసన:** మణిపూర్ సంఘటనపై రాజధానినగరంలో మహిళా కాంగ్రెస్ అధ్వర్యంలో నిరసన ప్రదర్శన నిర్వహించారు. జంతర్‌మంతర్‌వద్ద ధర్నానిర్వహించి మోడీ ప్రభుత్వం అన్ని రంగాల్లోను విఫలంఅయిందని ఆరోపించారు. ప్రధానమంత్రి విదేశీపర్యటనలు చేస్తున్నారని, కాని మణిపూర్ సందర్శిం చేందుకు ఆయనకు సమయం దొరకడంలేదని అన్నారు. మణిపూర్‌ఘటనపై ఢిల్లీ సిఎం అరవింద్‌కేజ్రీవాల్ మాట్లాడుతూ ప్రధాని మోడీ తీవ్రస్థాయిలో జరిగిన సంఘటనలపై మౌనంగా ఉంటారని ఆయన బలహీనతలు తెలిసిపో తున్నాయని ఒక సాహసవంతుడయిన నాయకుడు ధైర్యంగాముందుకు వస్తాడని, అయితే మోడీ మాత్రం మౌనంగా ఉంటారని అన్నారు. దేశ ప్రతిష్టను ఈ విడియో దిగజార్చిందని రెండునెలలుగా రాష్ట్రంరావణకాష్టంగా మండిపోతున్నా ఎవ్వరూ పట్టించుకోలేదనిఆయన పేర్కొంటూ కేంద్రంఇందుకు బాధ్యతవహించాలని ఆరోపించారు.

## మణిపూర్ ఘటన దేశానికి సిగ్గుచేటు: ప్రధానిమోడీ



**న్యూఢిల్లీ, జులై 20:** పార్లమెంట్ వర్షాకాల సమావేశాలకు ముందు ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా మణిపూర్‌లో ఇద్దరు మహిళలను నగ్నంగా ఊరేగించిన ఘటనపై ఆయన తీవ్రం గా స్పందించారు. ఈ ఘటన దేశానికి సిగ్గుచేటని అన్నారు. ఈ ఘటనకు పాల్పడిన వారిలో ఏ ఒక్కరినీ వదిలిపెట్టబోమని తెలిపారు. 'మణిపూర్‌లో ఇద్దరు మహిళలపై అమానవీయ ప్రవర్తన నా హృదయాన్ని తీవ్రంగా కలచివేసింది. ఈ ఘటన 140 కోట్ల మంది భారతీయులను సిగ్గుపడేలా చేసింది. ఆ మణిపూర్ కుమార్తెలకు జరిగిన అన్యాయాన్ని ఎన్నటికీ క్షమిం చలేం. మహిళల భద్రత విషయంలో రాజీపడబోం. నిందితులను విడిచిపెట్ట బోమని భారత ప్రజలకు భరోసా ఇస్తున్నా. ఈ ఘటనపై రాజకీయాలకు అతీతంగా స్పందించాలి. నిందితులను శిక్షించేం దుకు చట్టం పూర్తి శక్తితో పనిచేస్తుంది' అని మోడీ తెలిపారు. మణిపూర్‌లో పోరుబాటపట్టిన వర్గానికి చెందిన ఇద్దరు మహిళలపై కొందరు అత్యంత దుర్మార్గంగా ప్రవర్తించి, వారిని నగ్నంగా ఊరేగించిన ఘటన యావత్ దేశాన్ని దిగ్భ్రాంతికి గురిచేసిన విషయం విదితమే. మే 4న జరిగిన ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.

## దేశంలో కరోనా తాజా కేసులు-51

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,జూలై20:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 51 కేసులు నమోదయ్యాయి. మృతి నమోదు కాలేదు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారినపడిన మొత్తం బాధితుల సంఖ్య 4,49,95,055 కు చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్ల డించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటివరకు 4,44,61, 664 మంది కోలుకోగా 1476 మంది దేశంలోని వివిద ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెం దినవారి సంఖ్య 5,31,915కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81శాతంగా ఉంది. దేశంలో కరోనాకారణంగా మరణాల రేటు 1.18శా తంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,70,031కి చేరగా,80,21,400మంది వరకు కోలుకున్నారు.1,48,556 మంది ప్రాణాలు కోల్పోయారు. కేరళలోకరోనా పాజిటీవ్ కేసులసంఖ్య 69,07, 079కి చేరింది. అందులో 68,34,087మంది కోలుకున్నారు. 71,945మంది మరణించారు.

## రెజ్లర్లపై లైంగిక వేధింపుల కేసులో బ్రిజ్‌భూషణ్‌కు బెయిల్

**న్యూఢిల్లీ, జులై 20:** మహిళా రెజ్లర్లను లైంగికంగా వేధించాడనే ఆరోపణలు ఎదుర్కొంటున్న బిజెపి ఎంపి, జాతీయ రెజ్లింగ్ సమాఖ్య మాజీ అధ్యక్షుడు బ్రిజ్‌భూషణ్ శరణ్‌సింగ్‌కు ఊరట లభించింది. ఈ కేసులో అతడికి ఢిల్లీ కోర్టు రెగ్యులర్ బెయిల్ మంజూరు చేసింది. అతడితో పాటు డబ్ల్యుఎఫ్‌ఐ మాజీ సహాయ కార్యదర్శి వినోద్ తోమర్‌తో సింగ్‌కు కూడా న్యాయస్థానం బెయిలిచ్చింది. ఈ కేసులో తనకు బెయిల్ మంజూరు చేయాలని బ్రిజ్ భూషణ్ పిటిషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. దీనిపై ఢిల్లీ రౌస్ అవెన్యూ కోర్టు గురువారం విచారణ జరిపింది. విచారణ నిమిత్తం బ్రిజ్ భూషణ్ నేడు కోర్టుకు హాజరయ్యారు. నిందితుల బెయిల్ అభ్యర్థనను ఢిల్లీ పోలీసులు వ్యతిరేకించలేదు. దీంతో వీరికి రూ.25 వేల వ్యక్తిగత పూచీకత్తుపై వీరికి బెయిల్ మంజూరు చేస్తున్నట్లు న్యాయస్థానం వెల్లడించింది. ఈ సందర్భంగా కోర్టు కొన్ని షరతులు విధించింది. ముందస్తు అనుమతి లేకుండా నిందితులు దేశం విడిచి వెళ్లరాదని స్పష్టం చేసింది. ఈ కేసులో సాక్షులను ప్రభావితం చేయరాదని పేర్కొంది. బ్రిజ్‌భూషణ్ అనేక మంది మహిళా రెజ్లర్లను లైంగికంగా వేధించాడని ఆరోపిస్తూ వినేశ్, సాక్షి మాలిక్, బజరంగ్ వంటి అగ్రశ్రేణి రెజ్లర్లు ఢిల్లీలో నిరసన చేసిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే సుప్రీంకోర్టు ఆదేశాలతో ఢిల్లీ పోలీసులు అతడిపై కేసులు నమోదు చేశారు. వినోద్ తోమర్‌పైనా వివిధ సెక్షన్ల కింద కేసులు పెట్టారు. వాటిపై దర్యాప్తు చేపట్టి జులై 15న కోర్టులో ఛార్జిషీటు దాఖలు చేశారు. అయితే బ్రిజ్ భూషణ్ కాల్ రికార్డింగ్‌ల విశ్లేషణలో ఆయన బెదిరింపులకు పాల్పడినట్లు ఎలాంటి ఆధారాలు లేవని పోలీసులు తెలిపారు. అందుకే ఆయనను అరెస్టు చేయలేదని పేర్కొన్నారు. దీంతోపాటు ఏడేళ్ల శిక్ష పడే అవకాశం ఉన్న కేసుల్లో ఆరోపణలను ఎదుర్కొంటున్న వ్యక్తులు విచారణకు సహకరిస్తే వారిని అరెస్టు చేయవద్దని గతంలో కోర్టు చెప్పిన తీర్పును ప్రస్తావించారు. మరోవైపు బ్రిజ్‌భూషణ్ బెదిరించారని చెప్పేందుకు ఆధారాలు సమర్పించాలని రెజ్లర్లకు ఎన్నిసార్లు సూచించినా వారు ఇవ్వలేదని ఢిల్లీ పోలీసులు చార్జిషీట్‌లో పేర్కొన్నారు.

## దేశంలో ఆంధ్రప్రదేశ్‌లోనే పెట్రోధరలు టాప్!




**న్యూఢిల్లీ,జులై 20:** పెట్రోలు ధరలు ఆంధ్రప్రదేశ్‌లోనే ఎక్కువ ఉన్నట్లు కేంద్రం ప్రకటించింది. లీటరుకు 111.87 రూపాయలు చొప్పున వసూలు చేస్తున్నట్లు తేలింది. డీజిల్‌ధరల్లో లక్షద్వీప్ తొలిస్థానంలో నిలిస్తే ఏపి రెండో స్థానంలో 99.61 రూపాయలుచొప్పున వసూలుచేస్తున్నట్లు తేలింది. పెట్రోలు, డీజిల్, ఇతర పెట్రోలియం ఉత్పత్తులను దేశమంతా ఒకే ధరల విధానం ప్రవేశపెట్టే అవకాశం ఉందా అని రాజస్థాన్ బిజెపి ఎంపి రాహుల్ కశ్వాన్ అడిగినప్రశ్నకు కేంద్ర పెట్రోలియంశాఖమ ంత్రి హర్‌దీప్‌సింగ్ లోక్‌సభకు ఇచ్చిన లిఖితపూర్వక సమాధానంలో వెల్లడించారు. దేశవ్యాప్తంగా ఒకే చమురుధరల విధానం ఇప్పటి వరకూ లేదన్న ఆయన రాష్ట్రాల్లో పన్నుల ఆధారంగా ధరలు నిర్ణయిస్తారని చెప్పారు. ఇందులోభాగంగా జులై 18 వరకూ వివిధరాష్ట్రాల రాజధాని నగరాలు, ముఖ్యపట్టణాల్లో ఉన్న పెట్రోలు,డీజిల్‌ధరల వివరాలను వెల్లడించిన కేంద్రం ఎపిలో రిఫరెన్స్ సిటీగా అమరావతిని పేర్కొంటూ ధరలుసేకరించింది. అమరావతిలో లీటరు పెట్రోలుధర 111.87గా ఉంటే డీజిల్‌ధర 99.61గా ఉందని కేంద్రం వెల్లడించింది. తెలంగాణలోని హైదరాబాద్‌లో లీటరు పెట్రోలు 109.66కాగా డీజిల్‌ధర 97.82గా ఉంది. రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల వారీగా డీజిల్‌ధరలతో పాటు 2020 ఏప్రిల్‌నుంచి ఇప్పటివరకూ ఢిల్లీనగరంలో పెరిగిన ధరల వివరాలతో వేరువేరుగా పట్టికలను కేంద్రం విడుదల చేసింది.

## చైనా అధ్యక్షుడిని కలిసిన 100 యేళ్ల అమెరికా మిత్రుడు!



**బీజింగ్, జులై20:** పేరు మోసిన దౌత్యవేత్తల్లో ఒకరైన అమెరికా మాజీ విదేశాంగ మంత్రి హెన్రీ కిసెంజర్ చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్‌తో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా కిసెంజర్ మాట్లాడుతూ తాను ఒక పౌరుడి హోదాలో చైనాను సందర్శిస్తున్నట్లు పేర్కొన్నారు. కానీ బీజింగ్‌లో ఆయనకు లభించిన ఆతిథ్యం, జరిగిన సమావేశాలను బట్టి అమెరికా, చైనా మధ్య తెరవెనుక దౌత్యంలో పాత్ర పోషిస్తున్నట్లు నిపుణులు అంచనా వేస్తున్నారు. పశ్చిమ బీజింగ్‌లోని దయూతై గెస్ట్ హౌస్‌లో చైనా అధ్యక్షుడు షీజిన్‌పింగ్ స్వయంగా కిసెంజర్‌కు స్వాగతం పలికారు. మేము మా పాత మిత్రులను ఎప్పటికీ మర్చిపోము. చైనా, అమెరికా మైత్రి బలోపేతానికి, ఇరు దేశాల ప్రజల మధ్య స్నేహబంధం పెరగడానికి మీ సహకారాన్ని ఎన్నటికి మరిచిపోము అని చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ వ్యాఖ్యానించారు. ఇందుకు స్పందించిన కిసెంజర్ ఇరు దేశాల బంధం ప్రపంచశాంతి, మానవజాతి అభివృద్ధికి కీలకమన్నారు. చైనా దౌత్య వర్గాల్లో ఈ గెస్ట్‌హౌస్‌కు చాలా ప్రాధాన్యముంది. ఈ సమావేశంపై చైనా నుంచి ఓ సంక్షిప్త ప్రకటన మాత్రమే వెలువడింది. కిసెంజర్‌ను ఓ లెజెండ్‌గా అభివర్ణించింది. చైనాలో అడుగుపెట్టిన కిసెంజర్ చైనా దౌత్యవేత్త వాంగ్ యి, అమెరికా ఆంక్షల పరిధిలో ఉన్న రక్షణ మంత్రి లి షాంగ్‌పూతో భేటీ అయ్యారు. ఈ సమావేశాలపై చైనా ప్రభుత్వం ఆచితూచి స్పందించింది. రెండు మహాశక్తులు పరస్పరం గౌరవించుకుంటూ సహకరించుకొంటూ కలిసి నడవాలని వాంగ్ యీ, లి షాంగ్‌పూ ఈ ప్రకటనలో పేర్కొన్నారు. ఇక కిసెంజర్ పర్యటనపై అమెరికా విదేశాంగశాఖ కూడా స్పందించింది. ఆయన చైనా యాత్రపై జూన్‌లోనే తమ విదేశాంగ మంత్రి బ్లింకెన్‌కు బీజింగ్ సమాచారం అందించిందని తెలిపింది. ఇటీవల కాలంలో చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ విదేశీ అతిధులను అతి తక్కువగా కలుస్తున్నారు. కొన్ని వారాల క్రితం అమెరికా విదేశాంగ మంత్రితో భేటీ అయి ఆయన తాజాగా కిసెంజర్‌ను కలవడం ఈ పర్యటనకు ఉన్న ప్రాముఖ్యాన్ని తెలియజేస్తోంది. 1971లో తొలిసారి కిసెంజర్ బీజింగ్‌ను సందర్శించిన సమయంలో దయూతై గెస్ట్ హౌస్‌లోనే ఆయనకు ఆతిథ్యం ఇచ్చారు. ఆ పర్యటనలో చైనా ప్రీమియర్ ఝూవో ఎన్‌లైతో భేటీ అయ్యారు. ఈ భేటీకి పాక్ మధ్యవర్తిత్వం వహించింది. తాజాగా అమెరికా, చైనా సంబంధాలు దిగజారిన సందర్భంగా కిసెంజర్ పర్యటన ప్రత్యేకతను సంతరించుకొంది. ఇప్పటి వరకు కెసెంజర్ దాదాపు 100 సార్లకు పైగా చైనాను సందర్శించారు.

## భారత్ అమెరికా బంధం మరింత పటిష్టం



**వాషింగ్టన్, జులై 20:** భారత్‌తో అమెరికా బంధం మరింత బలోపేతం అయ్యిం దని శ్వేతసౌధం పేర్కొంది. ప్రధాని మోడీ నాలుగు రోజుల అంటే జూన్ 20 నుంచి 24 వరకు అమెరికా పర్యటన గత నెల విజయవంతంగా ముగిసిన విషయం విదితమే. ప్రధాని పర్యటన జరిగిన దాదాపు నెల రోజుల తర్వాత శ్వేతసౌధం ఆయన పర్యటనను మరోసారి గుర్తుచేసుకుంది. గత నెలలో జరిగిన ప్రధాని మోడీ అధికారిక పర్యటన చాలా ముఖ్యమైనది. భారత్– అమెరికా బంధం మునుపటి కంటే మరింత దృఢంగా మారింది. ఇరు దేశాలు కుదుర్చుకున్న కీలకమైన ఒప్పందాలు ఇప్పటికే అమలవుతున్నాయి. మరికొన్ని అమలు చేస్తున్నాం. భారత్‌తో ఈ బంధం ఇలాగే మున్ముందూ కొనసాగుతుందని ఆశిస్తున్నాం అని శ్వేత సౌధం ప్రెస్ సెక్రటరీ కరీన్ జీన్–పియర్ మీడియాకు తెలిపారు.

## బెలారస్‌లో ప్రిగోజిన్ ప్రత్యక్షం

### టెలిగ్రామ్ చానళ్లలో దృశ్యాలు వైరల్

**మాస్కో, జులై 20:** ఇటీవల రష్యా సైనిక నాయకత్వంపై చేసిన తిరుగుబాటు చేసిన వాగ్నర్ బాస్ ప్రిగోజిన్ మొదటిసారి బయట కనిపించాడు. అందుకు సంబంధించిన ఓ వీడియో ఒకటి టెలిగ్రామ్ ఛానళ్లలో ప్రత్యక్షమైంది. తరువాత ఆ వీడియో ప్రిగోజిన్ అకౌంట్‌లోనూ పోస్టు అయింది. సాయుధ తిరుగుబాటు విఫలమైన కొన్నివారాల తరువాత ప్రిగోజిన్ బెలారస్‌లో బహిరంగంగా తిరిగాడు. వాగ్నర్ దళాల అనుకూల టెలిగ్రామ్ ఛానళ్లలో ప్రత్యక్షమైన వీడియోలో మాట్లాడుతున్న వ్యక్తి ప్రిగోజిన్ అని కొందరు చెబుతున్నారు. ఆ వ్యక్తి వాగ్నర్ సైనికులను స్వాగతిస్తూ రష్యా, ఉక్రెయిన్ యుద్ధంపై మాట్లాడాడు. మీకు స్వాగతం. మీ అందరినీ పలకరించడం నాకు సంతోషంగా ఉంది. బెలారస్‌కు స్వాగతం. మనం గౌరవప్రదంగా పోరాడాం. రష్యా కోసం మనం ఎంతో చేశాం అంటూ ప్రిగోజిన్‌లా కనిపిస్తున్న వ్యక్తి వీడియోలో మాట్లాడుతున్నాడని కొన్ని అంతర్జాతీయ మీడియా సంస్థలు పేర్కొన్నారు. ఈ వీడియోలో వెలుతురు చాలా తక్కువగా ఉంది. బహుశా అది సాయంత్రం తీసి ఉండవచ్చని భావిస్తున్నారు. తొలుత వాగ్నర్ అనుకూల టెలిగ్రామ్ ఛానళ్లలో వైరలైన ఈ దృశ్యాలు తరువాత ప్రిగోజిన్ అకౌంట్‌లోనూ ప్రత్యక్షమయ్యాయి. ప్రస్తుతం యుద్ధం జరుగుతున్న తీరు అవమానకరంగా ఉందని, అందులో మనం పాల్గొనాల్సిన అవసరం లేదని వీడియోలోని వ్యక్తి చెబుతున్నాడు. అయితే తమ శక్తిని నిరూపించుకునే సమయం కోసం వేచి చూద్దామని చుట్టూ ఉన్న సేనలతో పేర్కొన్నాడు. వారంతా ఆఫ్రికా వెళుతున్నట్లు చెబుతూ సమయం వచ్చినపుడు తిరిగి ఉక్రెయిన్‌లో అడుగుపెడదామని మాట్లాడుకున్నారు. కొన్ని శాటిలైట్ దృశ్యాలు, సామాజిక మాధ్యమ వీడియోల ప్రకారం కొందరు వాగ్నర్ యోధులు ఓ కాన్వాయ్‌లో బెలారస్‌లో అడుగుపెట్టినట్లు తెలుస్తోంది. మరో రెండుకాన్వాయ్‌లు ఆ సైనికస్థావరానికి వెళ్లనున్నట్లు సమాచారం. అంతకు ముందు బెలారస్ అధ్యక్షుడు అలెగ్జాండర్ లుకషెంకో ఓ సందర్భంలో మాట్లాడుతూ తమసైన్యానికి శిక్షణఇవ్వాలని వాగ్నర్ ప్రైవేట్ సైన్యానికి విజ్ఞప్తి చేశాడు.

## ఢిల్లీ ఆర్డినెన్స్ కేసు రాజ్యాంగ ధర్మాసనానికి సిఫార్సు

**న్యూఢిల్లీ, జులై20:** దేశ రాజధాని ఢిల్లీలో ప్రభుత్వ అధికారుల నియామకాలు, బదిలీల విషయంలో కేంద్రం తీసుకొచ్చిన ఆర్డినెన్స్ రాజ్యాంగబద్ధతను సవాల్ చేస్తూ ఆప్ ప్రభుత్వం సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. సిజెఐ జస్టిస్ డీవై చంద్రచూడ్, జస్టిస్ పిఎస్ నరసింహా, జస్టిస్ మనోజ్ మిశ్రాలతో కూడిన ధర్మాసనం గురువారం ఈ పిటిషన్‌పై విచారణ చేపట్టింది. ఈ క్రమంలోనే కేసును రాజ్యాంగ ధర్మాసనానికి సిఫార్సు చేస్తున్నట్లు తెలిపింది. దీనికి సంబంధించిన పూర్తి వివరాలను సుప్రీంకోర్టు వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచుతామని వెల్లడించింది.

# అక్రమ మద్యం సరఫరాదారులపై పిడి చట్టం

**పొరుగు రాష్ట్రాల నుంచి మద్యం తెస్తే**

**లక్ష జరిమానా.. ఐదేళ్ల జైలు**

**విమానాశ్రయం రైల్వే, బస్సు స్టేషన్‌లలో**

**తనిఖీలు తీవ్రం : మంత్రి శ్రీనివాస్‌గౌడ్**

**హైదరాబాద్, జులై 20, ప్రభాతవార్త:** అక్రమంగా ఇతర రాష్ట్రాల నుంచి దిగుమతిచేసుకొని సరఫరా చేసే వ్యక్తులపై పిడియాక్ట్ చట్టం వినియోగించి ఉక్కుపాదం మోపాలని రాష్ట్ర ఎక్సైజ్, క్రీడా, పర్యాటక సాంస్కృతిక, పురావస్తు, యువజన సర్వీసు శాఖ మంత్రి డా.వి. శ్రీనివాస్‌గౌడ్ అధికారులను ఆదేశించారు.1968 ఎక్సైజ్ చట్టం ప్రకారం ఇతర రాష్ట్రాల నుంచి చిన్న పరిమాణంలో మద్యం తెచ్చిన నేరమే అని ఆయన చెప్పారు. ఇతర రాష్ట్రం మద్యం కలిగి ఉన్న వ్యక్తిని సెక్షన్34 (1) ప్రకారం ఐదు సంవత్సరాలు జైలు లక్షరూపాయల జరిమానా విధించాలని మంత్రి శ్రీనివాస్‌గౌడ్ అధికారులకు ఆదేశాలు జారీచేశారు. గురువారం హైదరాబాద్‌లోని బిఆర్ అంబేద్కర్ సచివాలయంలో ఆయన రాష్ట్ర ప్రొహిబిషన్ ఎక్సైజ్ శాఖలపై ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. రాష్ట్రంలోకి వచ్చే రవాణా మార్గాలపై అధికారులు నిఘా పెట్టాలని ఆయన కోరారు. ముఖ్యంగా విమానాశ్రయం, రైల్వేస్టేషన్లు, బస్టాండులు, ఇతర రవాణా మార్గాల ద్వారా రాష్ట్రానికి వచ్చే అక్రమమద్యం అరికట్టడానికి పూర్తిస్థాయిలో విస్తృత తనిఖీలు చేయాలని మంత్రి ఆదేశించారు. అక్రమ మద్యం నియంత్రణ కోసం పోలీస్, రెవెన్యూ, ఆర్టీఏ అధికారుల సహకారం తీసుకోవాలని మంత్రి గౌడ్ ఆదేశించారు. ఆయా డిపార్ట్‌మెంట్ సమన్వయంతో గుడుంబా, బెల్లం సరఫరాను అరికట్టే చర్యలు సత్ఫలితాలు ఇస్తాయని ఆయన వివరించారు. అక్రమ మద్యం రవాణాపై అవగాహన పెంచడానికి బస్సురవాణా ఆపరేటర్లకు అంతర్రాష్ట్ర బస్సు ఆపరేటర్లు, రైల్వేస్టేషన్, బస్టాండ్ నిర్వాహకులు కలిసి నోటీసులు అందజేయాలని ఆయన చెప్పారు. ఫంక్షన్‌హాల్ యజమానులకు, కన్వెన్షన్ సెంటర్ నిర్వాహకులకు బ్యాంకెట్‌హాల్ నిర్వాహకులకు అక్రమ మద్యం సరఫరా పై అవగాహన కలిపించాలని మంత్రి కోరారు. డిఫెన్స్ క్యాంటిన్ మద్యం బయటి వ్యక్తులకు విక్రయించేవారిపై నిఘా పెట్టాలని కోరారు. పార్సల్ సర్వీసు కేంద్రాలు కార్గొసర్వీసులు ఇతర రాష్ట్రాలనుంచి మద్యం తరలింపుకుండా నిఘాను పెంచాలని కోరారు. సమర్థవంతంగా పనిచేసే ఎక్సైజ్ అధికారులకు అర్హులకు పదోన్నతులు ఆర్థికపరమైన లబ్ధి వంటివి కలిపిస్తామని తెలిపారు.ఈ సమీక్షలో కమిషనర్ అజయ్‌కుమార్, జాయింట్ కమిషనర్లు ఖురేషి, కెఎబి శాస్త్రీ సహాయక కమిషనర్ చంద్రయ్యగౌడ్, శ్రీనివాస్, ఇఎస్ సత్యనారాయణ, పి.రవీందర్‌రావు, అరుణ్‌కుమార్ విజయభాస్కర్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.



గురువారం సచివాలయంలో ప్రొహిబిషన్ ఎక్సైజ్ శాఖలపై ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం నిర్వహిస్తున్న మంత్రి వి. శ్రీనివాస్‌గౌడ్


# సుప్రీంకోర్టులో ఓటుకు నోటు కేసు విచారణ.. ఆగస్టు 28కి వాయిదా

**హైదరాబాద్, జులై 20, ప్రభాతవార్త:** ఓటుకు నోటు కేసు విచారణ ఆగస్టు 28కి వాయిదా వేసినట్లు జస్టిస్ సంజీవ్‌ఖన్నా,జస్టిస్ బేలా ఎం. త్రివేది సుప్రీంకోర్టు ధర్మాసనం ప్రకటించింది.తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ఓటుకు నోటు కేసుపై గురువారం న్యూఢిల్లీలోని సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. ఓటుకు నోటు వ్యవహారంపై రేవంత్‌రెడ్డి బిఆర్ఎస్ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య దాఖలు చేసిన పిటీషన్ ఆగస్టు28కి వాయిదా వేశారు. అనివార్యకారణాల వల్ల కేసు విచారణను వాయిదా వేయాలని సుప్రీం కోర్టుకు రేవంత్‌రెడ్డి తరుపు న్యాయవాదులు లేఖలు రాశారు. దీనికి తెలంగాణ ప్రభుత్వం తరుపు న్యాయవాదులు అభ్యంతరం తెలిపారు. రేవంత్ తరుపు న్యాయవాదులు లేఖ పంపిన సమాచారం మాకు తెలియదని కేసు తీవ్రత దృష్ట్యా వెంటనే విచారణ జరుపాలని తెలంగాణ ప్రభుత్వం తరుపు న్యాయవాదులు కోరారు, అయితే జస్టిస్ సంజీవ్ ఖన్నా,జస్టిస్ బేలా ఎం త్రివేది తెలంగాణ ప్రభుత్వ న్యాయవాదుల అభ్యర్థనను త్రోసిపుచ్చినది . ఆగస్టు 28 విచారణ వాయిదా వేసింది. మరోసారి వాయిదా కోరవద్దని జస్టిస్‌లు ఖరాఖండిగా రేవంత్ న్యావాదులకు తెలిపారు.

# రైతు ఖాతాల్లో ఇంకా జమకాని 'రైతుబంధు' డబ్బులు

## సిఎం కెసిఆర్‌కు కోమటిరెడ్డి వెంకటరెడ్డి లేఖ

**హైదరాబాద్, జులై 20, ప్రభాతవార్త:** రైతులకు వానకాలం పంటకు సంబంధించిన రైతుబంధు డబ్బులు పూర్తి స్థాయిలో ఎపుడు ఇస్తారని తెలంగాణ ప్రభు త్వాన్ని కాంగ్రెస్ ఎంపి కొమటిరెడ్డి వెంకటరెడ్డి ప్రశ్నించారు. ఈమేరకు ముఖ్యమంత్రి కెసిఆర్‌కు ఎంపి బహిరంగలేఖ రాశారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభమైనా ఇంకా రైతుబంధు ఖాతాల్లో జమకాకపోవడంతో రైతులు ఇబ్బంది పడుతున్నారని ఆయన లేఖలో పేర్కొన్నారు. రైతులు డబ్బులు లేక చాలాచోట్ల విత్తనాలుకొనుగోలు చేయడంలేదని ఆయన తెలిపారు,రైతు ప్రభుత్వం అని గొప్పలు చెప్పుకోవడం కాదు చేతల్లో చూపించాలని హితవు చెబుతూ లేఖను రాశారు. రైతుబంధు ఖాతాల్లో జమైనా కొన్ని బ్యాంకులు రుణం పద్దుకింద వాటిని మళ్లించి రైతులకు డబ్బులు ఇవ్వడంలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.రుణమాఫీ చేసి వుంటే ఇలా రైతులకు డబ్బులు ఇవ్వకుండా బ్యాంకులు మోకాలడ్డు పెట్టేఅవకాశం వుండేది కాదు.రైతులకు వెంటనే రుణమాఫీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు.రైతు రుణమాఫీ కోసం ఉద్యమ కార్యచరణ ప్రకటిస్తామని ఆయన హెచ్చరించారు.



గురువారం గాంధీభవన్‌లో మాట్లాడుతున్న కిసాన్ కాంగ్రెస్ జాతీయ ఉపాధ్యక్షుడు కోదండరెడ్డి

# ఉత్తర తెలంగాణ జిల్లాలో భారీగా వర్షాలు కురిసే అవకాశం

**ఎన్‌డిఆర్ఎఫ్ బృందాలు సిద్ధం, అధికారులు అప్రమత్తంగా ఉండాలి**

**కలెక్టర్లు, అధికారులక సిఎస్ శాంతికుమారి ఆదేశం**



**హైదరాబాద్, జులై 20, ప్రభాతవార్త:**రాష్ట్రంలోన ప్రధానంగా ఉత్తర తెలంగాణ జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపినందున, వివిధ శాఖల ఉన్నతాధికారులు, సంబంధిత జిల్లాల కలెక్టర్లు అప్రమత్తంగా ఉండాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో చేపట్టాల్సి న అత్యవసర చర్యలపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి అధికారులతో అత్యవసర సమావేశం ఏర్పాటుచేశారు. ముఖ్యమంత్రి కెసిఆర్ ఆదేశాల మేరకు సచివాలయంలో నిర్వహించిన ఈ సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు అధర్‌సిన్హా, రజత్‌కుమార్, సునీల్ వర్మ, రెవెన్యూ శాఖ ముఖ్యకార్యదర్శి నవీన్‌మిట్టల్, సింగరేణి సిఎండి శ్రీధర్, విపత్తుల నివారణ శాఖ కార్యదర్శి రాహుల్‌బొజ్జ, వ్యవసాయ శాఖ కార్యదర్శి రఘునందన్‌రావు, అగ్నిమాపక, విపత్తుల నిర్వహణ శాఖ డిజి నాగిరెడ్డి, జిఎడి కార్యదర్శి శేషాద్రి, జిహెచ్‌ఎంసి కమిషనర్ రోనాల్డ్ రోస్, సమాచార శాఖ స్పెషల్ కమిషనర్ అశోక్ రెడ్డి, ఈఎన్‌సి గణపతిరెడ్డితో పలు, నీటిపారుదల, పంచాయతీరాజ్, రోడ్లు భవనాల శాఖ ఈఎన్‌సిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిఎస్ శాంతికుమారి మాట్లాడుతూ రానున్న 48గంటలలో రాష్ట్రంలో భారీగా వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. ఈ నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. వివిధ శాఖల ఉన్నతాధికారులు, సంబంధించి జిల్లా కలెక్టర్లు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. ఉమ్మడి మెదక్, ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్ జిల్లాలో భారీ వర్ష సూచన ఉందని, అదేవిధంగా దక్షిణ తెలంగాణ జిల్లాల్లో ఒక మోస్తరు వర్షం ఉంటుందని తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో, సమాయపడేందుకు వీలుగా వరంగల్, ములుగు,కొత్తగూడెంలలో ఎన్‌డిఆర్ఆఫ్ బృందాలను ఉంచామన్నారు. ఇప్పటి వరకు రాష్ట్రంలో ఏవిధమైన నష్టం వాటిల్లలేదని, ముఖ్యంగా రాష్ట్రంలో చెరువులు, కుంటలకు నష్టం వాటిల్లలేదని, గ్రామీణ ప్రాంతాలలో రహదారుల పరిస్థితి మెరుగ్గానే ఉందన్నారు. రాష్ట్రంలోని అన్ని ప్రాజెక్టులలోనూ 50శాతం నీటి నిల్వలుమాత్రమే ఉన్నందున భారీ వరద వచ్చిన ఇబ్బందులు లేదన్నారు. అయినప్పటికీ అన్ని రిజర్వాయర్లు చెరువుల వద్ద తగు ముందు జాగ్రత్త చర్యలను చేపట్టినట్లు తెలిపారు. భద్రాచలం వద్ద గోదావరి 41.3 అడుగుల మేర ప్రవహిస్తుందని, గురువారం రాత్రి వరకు ఒకటవ నెంబర్‌ప్రమాద సూచి జారీ అయ్యే అవకాశం ఉందన్నారు.రాష్ట్రంలో కురుస్తున్న ఈ వర్షాలు వ్యవసాయానికి అత్యంత అనుకూలంగా ఉన్నాయన్నారు.

రాష్ట్రంలో గత నాలుగేళ్లలో ఏవిధమైన అతిసార వ్యాధి, ఇతర అంటు వ్యాధుల వ్యాప్తి లేదన్నారు. అయినప్పటికీ ముందు జాగ్రత్త చర్యగా ప్రతి గ్రామ పంచాయతీ, మున్సిపాలిటీల్లోని మంచినీటి ట్యాంకులలో విస్తృత స్థాయిలో క్లోరినేషన్‌చేపట్టాలన్నారు.



ఉద్యోగులు విద్యా శాఖ కమిషనర్ కార్యాలయం ముట్టడిలో మాట్లాడుతున్న రాచాల యుగేందర్‌గౌడ్

# కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాల ఉద్యోగులను తక్షణమే రెగ్యులరైజ్ చేయాలి

## బిసి పొలిటికల్ ఎఎసి ఛైర్మన్ రాచాల డిమాండ్

**హైదరాబాద్ (సైఫాబాద్), జులై 20, ప్రభాతవార్త:** కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాలల్లో పనిచేస్తున్న ఉద్యోగులను తక్షణమే రెగ్యులరైజ్ చేయాలని బిసి పొలిటికల్ ఎఎసి ఛైర్మన్ రాచాల యుగందర్‌గౌడ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆ పాఠశాలల ఉద్యోగులు తమ సమస్యలను పరిష్కారించాలని డిమాండ్ చేస్తూ గురువారం పాఠశాల విద్యా శాఖ కమిషనర్ కార్యాలయాన్ని ముట్టడించారు. ఈ సందర్భంగా యుగేందర్‌గౌడ్ మాట్లాడుతూ గత 23 సంవత్సరాలుగా కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాలలో ఉద్యోగులు పనిచేస్తున్నారని సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం వారికి సమాన పనికి సమాన వేతనం కల్పించకుండా వెట్టిచాకిరి చేయించుకుంటున్నదని ఆరోపించారు. కాంట్రాక్ట్ ఉద్యోగులను క్రమబద్దీకరిస్తామని గతంలో ప్రభుత్వం ఇచ్చిన హామీని అమలు చేయకుండా ఉద్యోగ భద్రత కల్పించకుండా వేదింపులకు గురి చేస్తున్నదని ఆరోపించారు. టీచీంగ్, నాన్ టీచీంగ్ ఉద్యోగులకు హెల్త్ కార్డులు పంపిణి చేయాలని, నగదు రహిత వైద్యం అందించాలని, పిఇటి, ఎఎన్‌ఎం, కంప్యూటర్ ఇన్‌స్ట్రక్టర్‌లను సిఆర్టీలుగా ప్రమోట్ చేయాలని, పిఆర్సీ సిఫార్సు చేసిన విధంగా వేతనాలు పెంచడంతోపాటు రెగ్యులర్ ఉద్యోగులతో సమానంగా సెలవులు మంజూరు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ నెలాఖరులోగా ఉద్యోగులన సమస్యలను పరిష్కారించకపోతే పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని, వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో కెసిఆర్ ప్రభుత్వాన్ని ఓడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మహిందర్‌నాయుడు, రవిప్రసాద్‌గౌడ్, డి.కృష్ణయ , హామీద్, తిమ్మప్ప, హనుమంతు తదితరులు పాల్గొన్నారు. ఈ ముట్టడిలో వివిధ జిల్లాల నుంచి వచ్చిన ఉద్యోగులు వర్షాన్ని సైతం లెక్కచేయకుండా పాల్గొన్నారు.

# మూవీ టవర్స్ రోడ్డుపై కుర్రకారు కార్‌రేసింగ్

**ఆరు కార్లు సీజ్ చేసిన పోలీసులు**

**పట్టుబడిన వారంతా బడాబాబుల బిడ్డలే**

**రేసర్లను అరెస్టు చేయని పోలీసులు!**

**హైదరాబాద్ (నార్సింగి), జులై 20, ప్రభాతవార్త :** వారంతా రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లోని బడా బాబుల బిడ్డలు. కోట్లాది రూపాయలను వెచ్చించి రిచ్ రేసింగ్ కార్లను కొని, నగర శివారుల్లోని కోకాపేట్ మూవీ టవర్ వద్ద కార్ రేసింగ్‌లకు పాల్పడుతున్నారు. కార్ రేసింగ్‌లకు అనుమతి లేదని తెలిసినా, మమ్మల్ని ఎవరు ఏమి చేయలేరన్న ధీమాతో ట్రాఫిక్ నిబంధనలు యధేచ్ఛగా ఉల్లంఘించారు. దీంతో స్వయంగా నార్సింగి ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ మధుసూధ్‌రెడ్డి కార్ రేసింగ్‌లకు పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలంటూ నార్సింగి పోలీసులకు ఫిర్యాదు చేశారు. రంగంలోకి దిగిన నార్సింగి పోలీసులు 4.రేసింగ్ కార్లు, రెండు ఇన్నోవ కార్లను పట్టుకొని సీజ్ చేశారు. కార్ రేసింగ్‌లకు పాల్పడుతున్న వారిని ట్రాఫిక్ నిబంధనలపై కౌన్సిలింగ్‌కు పంపారు. పోలీసులు సీజ్ చేసిన కార్లలో రెండు మహారాష్ట్ర, ఒకటి పాండిచ్చేరి రిజిస్ట్రేషన్ నెంబర్లతో ఉన్నాయి. 2.ఇన్నోవా కార్లు, బెంజ్, ఆడి, ఫెరారి కార్లను సీజ్ చేసినట్లు పోలీసులు తెలిపారు. సాధారణ ప్రజలు ఎవరైనా ఓవర్ స్పీడ్‌తో వెళితే పోలీసులు కేసులు పెడుతున్నారు. రేసింగ్‌కు అనుమతి లేని రోడ్లపై రేసింగ్‌లు చేస్తు హాల్‌చల్ చేసిన వారిపై పోలీసులు సాధారణ కేసులు పెట్టడం వెనుక ఏమైనా ఒత్తిడులున్నాయా? అన్న అనుమానాలు వస్తున్నాయి. రేసర్లను అరెస్టు చేయకపోవడంతో చట్టం అందరికి సమానం కాదా? సామాన్యులకు ఓ రూలు, బడా బాబులకు మరోరూలు ఉందా? అన్న చర్చ జరుగుతుంది. సంఘటన జరిగిన ఆరు రోజుల వరకు కార్ రేసింగ్‌ల విషయంను దాచి పెట్టడంలో మతలాబు ఏమిటో పోలీసులకే తెలియాలి. ఈ విషయంపై నార్సింగి ఇన్‌స్పెక్టర్ శివకుమార్‌ను వివరణ అడిగితే కార్లను సీజ్ చేశామని, రేసర్లను అరెస్టు చేయలేదని, ఆరుగురిని కౌన్సిలింగ్‌కు పంపించామని తెలిపారు.

# బంగాళాఖాతంలో మరో అల్పపీడనం

**ఇప్పటికే కొనసాగుతున్న ఉపరితల ఆవర్తనం**

**తెలంగాణకు అతిభారీ వర్ష సూచన**

**హైదరాబాద్, జులై 20, ప్రభాతవార్త:** బంగాళాఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడింది. ఇది మరింత బటపడే అవకాశం ఉందని వాతావరణ శాఖ వెల్లడించింది. ఇప్పటికే బంగాళాఖాతంలో ఉపరితల ఆవర్తనం ఏర్పడి దాని ప్రభావంతో తెలంగాణలో కుండపోత వర్షాలు కురుస్తున్నాయి. తాజాగా మరో అల్పపీడనం ఏర్పడటంతో రాష్ట్రంలో అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరించింది. కాగా నైరుతి రుతుపవనాలు, అల్పపీడనం, ఆవర్తన ప్రభావంతో రాష్ట్రంలో మరో నాలుగు రోజులు భారీ నుండి అతి భారీ వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. రాష్ట్రంలోని ఆదిలాబాద్, ఆసిఫాబాద్, జగిత్యాల, సిరిసిల్లా, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి జిల్లాల్లో అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించింది. ఈ ఏడు జిల్లాల్లో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రెడ్ అలర్ట్ జారీ చేసింది. అలాగే మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, ములుగు, కొత్తగూడెం, భువనగిరి, వికారాబాద్ జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని పేర్కొంది.

**భారీగా వర్షపాతం నమోదు**

తెలంగాణలో ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తుండటంతో సాధారణ వర్షపాతాన్ని మించిపోయింది. ఇప్పటి వరకూ వర్షపాతం లోటు ఉండగా, ఇప్పుడది సాధారణం కంటే మించి రిక్డాయింది. గడచిన 24 గంటల్లో రాష్ట్ర సగటు 7 మిల్లీ మీటర్లు కాగా 34.5 మిల్లీ మీటరన వర్షపాతం నమోదైంది. రాష్ట్రంలోనే అత్యధికంగా మెదక్ జిల్లాలో 94.6 మిల్లీ మీటర్ల వర్ష పాతం రికార్డయింది.

# జిఒ 111 ఎత్తేసే ముందు స్థానిక రైతుల అభిప్రాయాలు తీసుకోలేదు

## కిసాన్ కాంగ్రెస్ జాతీయ ఉపాధ్యక్షుడు కోదండరెడ్డి నివేదిక సమర్పణ

**హైదరాబాద్, జులై 20, ప్రభాతవార్త:** జిఒ 111 ఎత్తివేసే ముందు దాని పరిధిలోని 84గ్రామాల రైతుల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకోలేదని కిసాన్ కాంగ్రెస్ జాతీయ ఉపాధ్యక్షుడు కోదండరెడ్డి అన్నారు. జివో 111పై పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ఏర్పాటు చేసిన కమిటీ క్షేత్రస్థాయి పరిశీలన పూర్తి చేసింది. ఆ రిపోర్టును టిపిసిసి అధ్యక్షుడికి అందజేస్తున్నామని గురువారం గాంధీభవన్‌లో కిసాన్ కాంగ్రెస్ జాతీయ ఉపాధ్యక్షుడు కోదండ రెడ్డి తెలిపారు. హైదరాబాద్ వరద ముంపు నించి కాపాడేందుకు నిజామ్ జంట జలాశయాలను నిర్మించారని వాటిని కాపాడుకోవాలని ఆయన చెప్పారు. జివో 111 ఎత్తివేయడం వల్ల చెరువులు జంటజలాశయాల పరిరక్షణ జరగదని రైతులు ఇబ్బంది పడుతారని నివేదికలో హెచ్చరించామని చెప్పారు. హైదరబాద్‌కు జంటజలాశయాలతో మంచినీరు అందుతుందని ఆయన గుర్తుచేశారు. అక్కడ నిబంధనలకు విరుద్ధంగా బహుళ అంతస్తుల నిర్మాణాలు జరుగుతున్నాయని ఆయన చెప్పారు. ప్రభుత్వం భవిష్యత్ తరాల అవసరాలను విస్మరించడమే ఈ జివో ఎత్తివేత అని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు.

# సాంస్కృతిక సారథి ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలి

## సిఎం కెసిఆర్‌కు ఉద్యోగుల సంఘం విజ్ఞప్తి

**హైదరాబాద్, జులై 20, ప్రభాతవార్త:** తెలంగాణ సాంస్కృతిక సారథిలో పనిచేస్తున్న ఉద్యోగులందరికీ శాశ్వత ఉద్యోగులుగా గుర్తించి పేస్కేల్ ఇచ్చి ఇవ్వాలని సారథి ఉద్యోగులు సిఎం కెసిఆర్‌ను విజ్ఞప్తి చేశారు. ఈమేరకు గురువారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సుమారు 200మంది ఉద్యోగులు హాజరై తమకు ప్రభుత్వం న్యాయం చేయాలని నినదించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో కవులు కళాకారుల పాత్ర వెలకట్టలేనిదన్నారు. తెలంగాణ ఉద్యమంలో కాలికి గజ్జెకట్టుకుని, సంకన డప్పు వేసుకుని ,నిద్రాహారాలు మాని, ప్రత్యేక రాష్ట్ర ఉద్యమమే ఊపిరిగా ఆట,మాట,పాటలతో ప్రజలకు అర్థమయ్యే రీతిలో వారిని జాగృత పరిచామన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక తమ సేవల్ని గుర్తించిన సిఎం కెసిఆర్ సాంస్కృతిక సారథి పేరుతో కొత్తసంస్థను ఏర్పాటు చేసి తమకు ఉద్యోగాలు కల్పించారన్నారు. ఈసందర్భంగా సిఎం కెసిఆర్ సారథి ఉద్యోగాలు ప్రభుత్వ ఉద్యోగాలు, చదువునుబట్టి పదోన్నతులు, ఉద్యోగ భద్రత, పిఆర్‌సి, హెల్త్‌కార్డులు వంటివి ఉంటాయని చెప్పినప్పటికీ ఆవాగ్దానాలు అమలుకు నోచుకోలేదన్నారు. సారథి ఉద్యోగాలు వచ్చిన మొదటి నెల నుంచి నేటివరకు దాదాపు 8ఏళ్లు ఒక్కరూపాయి జీతం పెరగలేదని ఏకమొత్తం జీతంగా 24,414మాత్రమే ఇస్తున్నారన్నారు. ఇందులో తమకు ముఖ్యంగా రవాణా ఖర్చులకే అత్యధికంగా ఖర్చవున్నానని ఆవేదన వ్యక్తం చేశారు.

చనిపోయిన కళాకారుల కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించి 10లక్షల ఎక్స్‌గ్రేసియా, అలాగే హెల్త్‌కార్డులు, ఇండ్లు ఇవ్వాలని సిఎంను విజ్ఞప్తి చేశారు. ఈసమావేశంలో ఉద్యోగులు కొమురెల్లి వెంకన్న, దండవల్లి శ్యామ్, పదావత్ సంజీవ్ కుమార్, సతీష్, సత్యనారా యణ, రాజమౌళి, నిర్మల, అర్చన, స్వప్న, తదితరులు పాల్గొన్నారు.



ప్రెస్‌క్లబ్‌లో జరిగిన సమావేశంలో పాల్గొన్న సాంస్కృతిక సారథి కళాకారులు

# భారీగా డిఫెన్స్ మద్యం స్వాధీనం

## మాజీ సైనికోద్యోగి అరెస్టు

**హైదరాబాద్ (అల్వాల్), జులై 20, ప్రభాతవార్త:** అక్రమంగా డిఫెన్స్ మద్యాన్ని విక్రయిస్తున్న మా జీ సైనికో ద్యోగిని ప్రోహిబీషన్, ఎన్ ఫోర్స్‌మెంట్ రం గారెడ్డి జిల్లా ఎక్సైజ్ అధికా రులు అరెస్టు చేశారు. దేశంలోని వివిధ ప్రాంతాలు నుంచి మద్యాన్ని సేకరించి అల్వాల్, లోతుకుంట తదితర ప్రాంతాలులో నిందితుడు విక్రయిస్తున్నాడు. ఇతని వద్ద నుంచి 102 మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నారు. సైన్యంలో విధులు నిర్వహించి ఇటీవలే అరుణ్ కుమార్ శర్మ పదవీ విరమణ చేశారు. తనకు ఉన్న పాత పరిచయాలుతో ఉత్తరప్రదేశ్, ఢిల్లీ, అస్సాం నుంచి నగరానికి మద్యాన్ని తీసుకుని వస్తున్నాడు. లోతుకుంటలో స్టాక్ చేసి అవసరమైన వారికి మద్యం విక్రయిచడం జరుగుతోంది. విశ్వస నీయంగా అందిన సమాచారంతో ప్రోహిబీషన్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ రంగారెడ్డి జిల్లా ఎక్సైజ్ సిబ్బంది దాడులు చేసి మద్యాన్ని స్వాధీనం చేకున్నారు. నిందితుడితో పాటు మద్యం సీసాలను మల్కాజిగిరి ప్రోహిబీషన్ మరుయు ఎక్సైజ్ స్టేషన్ నందు అప్పగించారు. దాడులులో అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెట్ జీవన్ కిరణ్, ఇన్‌స్పెక్టర్లు కల్పన, శ్రీనివాస్ ఎస్ఐ లక్ష్మీనారాయణ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



# పోలీస్ అధికారులు నిస్పక్షపాతంగా వ్యవహరించాలి

**● ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేస్తాం: ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి**

**జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :** రాష్ట్రంలో సాధారణ ఎన్నికలు రాబోతున్న తరుణంలో అన్ని శాఖలకు చెందిన ప్రభుత్వ అధికారులు నిష్పక్షపాతంగా వ్యవహరించడం ప్రధాన భాధ్యతని అటువంటి సమయంలో జగిత్యాల జిల్లా పోలీస్ అధికారులు రాష్ట్ర మంత్రి కొప్పుల ఈశ్వర్ సతీమణి స్నేహలత ఆధ్వర్యంలో నడుస్తున్న ఎల్‌ఎం కొప్పుల సోషల్ ఆర్గనైజేషన్‌తో కార్యక్రమాలు చేపట్టడాన్ని తప్పుపడుతున్నామని మాజీ మంత్రి, కాంగ్రెస్ సీనియర్ నేత,కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్‌రెడ్డి అన్నారు. గురువారం జగిత్యాలలోని ఇందిరా భవన్‌లో ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి విలేకరుల సమావేశంలో మాట్లాడారు.ఎన్నికల సంఘం ఉద్యోగుల బదిలీల ప్రక్రియ చేపట్టాలని ప్రభుత్వానికి సూచించడంతో ఆ ప్రక్రియ కొనసాగుతోందని అన్నారు.ఎన్నికల్లో రెవెన్యూ,పోలీస్ శాఖలు ప్రధానమైనవని ప్రభుత్వ అధికారులు,రెవెన్యూ పోలీసులు శాఖలు నిష్పక్షపాతంగా వ్యవహరించాల్సి ఉండగా ప్రజల్లో అపోహాలు కలిగే విధంగా జగిత్యాల జిల్లా పోలీస్ అధికారులు వ్యవహరిస్తున్నారని జీవన్‌రెడ్డి విమర్శించారు.ఎన్నికల నియామావళి అమలుకు రానున్న తరుణంలో అధికారుల బదిలీల ప్రక్రియ జరుగుతున్న సమయంలో పోలీసులు మంత్రి కొప్పుల ఈశ్వర్ సతీమణి ఆధ్వర్యంలో నడుస్తున్న ఎల్‌ఎం కొప్పుల సోషల్ ఆర్గనైజేషన్‌తో ధర్మపురిలో ఆగస్టు 5న జాబ్‌మేళా నిర్వహించడం రాజకీయాలను ప్రభావితం చేస్తాయని దీన్ని ఎన్నికల కమిషన్ దృష్టికి తీసుకెళ్తానని ఎమ్మెల్సీ పేర్కొన్నారు.రాజకీయాలను ప్రభావితం చేసేలా పోలీసులు,సోషల్ సర్వీస్ సంస్థతో కార్యక్రమం నిర్వహించడం నాలుగు దశాబ్దాల తన రాజకీయ జీవితంలో చూడలేదని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి స్పష్టం చేశారు.స్వచ్ఛంద సంస్థలు సేవా కార్యక్రమాలు చేపట్టడం వారి హక్కు అని పేర్కొంటూ సేవా కార్యక్రమాలు చేయవద్దని చెప్పడం లేదని,స్వచ్ఛందంగా సేవా కార్యక్రమాలు నిర్వహించుకోవడంపై తమకు ఎటువంటి ఆభ్యంతరాలు లేవని జీవన్‌రెడ్డి తెలిపారు. రాజకీయాలకు అనుబంధంగా ఉన్న సామాజిక సేవా సంస్థలతో ప్రభుత్వ అధికారులు కార్యక్రమాలు చేస్తే రాజకీయాలను ప్రభావితం చేసే అవకాశం ఉంటుందని తెలిపారు. నిరుద్యోగులకు ఉద్యోగం కల్పించడంతో పోలీసులు స్వతంత్ర్యంగా నిర్వహించాలని,నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు కల్పనను అభినందిస్తామన్నారు.ప్రభుత్వ అధికార యంత్రాంగం పక్షపాత ధోరణితో వ్యవహరిస్తే అదుపు చేయాల్సి న బాధ్యత జిల్లా స్థాయి అధికారిపై ఉంటుందని చెబుతూ జిల్లా స్థాయి అదికారే నియమాలను ఉల్లంఘించి కిందిస్థాయి అధికారులకు ఏవిధమైన సంకేతాలు ఇవ్వాలనుకుంటున్నారని జీవన్‌రెడ్డి ప్రశ్నించారు. సమావేశంలో జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, పిసిసి సభ్యులు గిరి నాగభూషణం, పిసిసి ఎన్నికల ప్రచార కమిటీ సభ్యులు బండ శంకర్,జగిత్యాల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గాజంగి నందయ్య,జగిత్యాల మున్సిపల్ కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ కల్లెపల్లి దుర్గయ్య,మాజీ కౌన్సిలర్ గాజుల రాజేందర్,మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ మన్సూర్, నేహాల్, చందా రాధాకిషన్, మాజీ ఎంపిపి ధర రమేష్‌బాబు, కాటిపెల్లి శ్రీనివాస్‌రెడ్డి, కాంగ్రెస్ కార్మిక విభాగం జిల్లా అధ్యక్షుడు బొల్లి శేఖర్,పిసిసి ప్రచార కమిటీ సభ్యులు ముంజాల రఘువీర్‌గౌడ్, మామిడిపల్లి మహిపాల్, బీరం రాజేష్,తదితరులు పాల్గొన్నారు.



గురువారం జగిత్యాలలోని ఇందిరాభవన్‌లో మీడియా సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి



## గిడ్డంగుల సంస్థ చైర్మన్‌గా రజనీ సాయిచంద్ బాధ్యతల స్వీకరణ

**హైదరాబాద్, జులై 20, ప్రభాతవార్త:** తెలంగాణ గిడ్డంగుల సంస్థ చైర్మన్‌గా రజనీ బాధ్యతలు చేపట్టారు. ఈ మేరకు గురువారం హైదరాబాద్‌లోని గిడ్డంగుల సంస్థ కార్యాలయంలోని చాంబర్‌లో బాధ్యతలను స్వీకరించారు. గిడ్డంగుల సంస్థ చైర్మన్‌గా పనిచేస్తున్న సాయిచంద్ ఇటీవల మృతి చెందడంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ పదవికి ఆయన భార్య రజనిని ఎంపిక చేసింది. బాధ్యతలు చేపట్టిన తదుపరి రజని మీడియాతో మాట్లాడుతూ తనపై ఎంతో నమ్మకం ఉంచి చైర్మన్ పదవిని అప్పగించిన ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావుకు కృతజ్ఞతలు తెలిపారు. తనకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించి ప్రభుత్వానికి మంచి పేరు తెచ్చేందుకు కృషి చేస్తానన్నారు. ఈ పదవీ స్వీకరణ కార్యక్రమంలో ఆర్థిక శాఖ మంత్రి టి హరీశ్‌రావు, వ్యవసాయ మంత్రి ఎస్ నిరంజన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కిషన్‌రెడ్డి వస్తానంటే నేనే తీసుకెళ్లి చూపిస్తా

### డబుల్ బెడ్ ఇళ్లపై అనవసరం రాద్ధాంతం చేస్తున్నారు: మంత్రి తలసాని

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జులై 20:** డబుల్ బెడ్‌రూం ఇళ్ల విషయంపై బిజెపి నేతలు అవనసర రాద్ధాంతం చేస్తున్నారని విమర్శించారు. కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి వస్తానంటే తానే స్వయంగా తీసుకెళ్లి డబుల్ బెడ్‌రూం ఇళ్లను చూపిస్తాననినిన చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన డబుల్ బెడ్‌రూం ఇళ్ల నిర్మాణంలో కేంద్రం వాటా తక్కువేనని మంత్రి తలసాని స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం 8.65 లక్షలు వెచ్చించి డబుల్ బెడ్రూం ఇల్లు నిర్మిస్తుంటే కేంద్రం కేవలం రూ.1.50లక్షలు మాత్రమే ఇస్తోందని చెప్పారు.దీనికి సంబంధించిన రూ.600 కోట్లు ఇప్పటికీ కేంద్ర ప్రభుత్వం ఇవ్వనేలేదని ఆరోపించారు.

కేంద్ర ప్రభుత్వం తీరు ఇలా ఉంటే ఇక్కడ బిజెపి నేతలు అనవసరంగా రాద్ధాంతం చేస్తున్నారని తలసాని మండిపడ్డారు. కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి రోడ్డుపై బైఠాయించడం అవసరమా? అని ప్రశ్నించారు. గతంలో ఇదే కేంద్ర మంత్రితో కలిసి తాను డబుల్ బెడ్రూం ఇళ్ల ప్రారంభోత్సవం చేశానని తలసాని చెప్పారు. ఆ కార్యక్రమంలో డబుల్ బెడ్రూం ఇళ్లు బాగా నిర్మించారని కిషన్‌రెడ్డి మెచ్చుకున్నారని గుర్తు చేశారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షుడిగా ప్రమాణ స్వీకారం చేయడానికి ముందు కిషన్‌రెడ్డి తన షెడ్యూల్ మార్చుకుని సడెన్‌గా బాటసింగారం ప్రోగ్రాం పెట్టుకున్నారని ఆరోపించారు. ఓవైపు ఉదయం నుంచి కురుస్తున్న వర్షానికి హైదరాబాద్‌లో ట్రాఫిక్ సమస్యలలతో జనం ఇబ్బంది పడుతుంటే బిజెపి నేతలు మరింత ఇబ్బంది పెడుతున్నారని తలసాని మండిపడ్డారు.

## కూరగాయల సాగుకు ప్రణాళిక

### వ్యవసాయ మంత్రి నిరంజన్‌రెడ్డి

**హైదరాబాద్, జులై 20, ప్రభాతవార్త:** రాష్ట్రంలో కూరగాయల సాగుకు సమగ్ర ప్రణాళికను రూపొందిచనున్నట్లు వ్యవసాయ మంత్రి ఎస్ నిరంజన్‌రెడ్డి అన్నారు. హైదరాబాద్ సచివాలయంలో గురువారం ఒక సమావేశంలో మాట్లాడుతూ కూరగాయల సాగుకు రైతులకు కావాల్సిన సౌకర్యాలపై చర్యలు తీసుకోవాలని చెప్పారు. దీర్ఘ, స్వల్పకాలిక ప్రయోనాలను దృష్టిలో ఉంచుకుని అధ్యయనం చేయాలన్నారు. సాగు పెంపు, మౌళిక సదుపాయల కల్పన తదితర అంశాలపై వివరణాత్మ క నివేదిక సమర్పించాలని సూచించారు. ఈ సమావేశంలో రైతు బంధు రాష్ట్ర అధ్యక్షుడు రాజేశ్వర్‌రెడ్డి, వ్యవసాయ శాఖ కార్యదర్శి రఘునందనరావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాని,హోంమంత్రిని కలిసిన పొంగులేటి

### తమిళనాడు సంస్థాగత విషయాలపై చర్చ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జులై 20:** తమిళనాడు సంస్థాగత వ్యవహారాలపై ప్రధానమంత్రి నరేంద్రమోడీతో చర్చించానని బిజెపి సీనియర్ నేత పొంగులేటి సుధాకర్‌రెడ్డి వెల్లడించారు. గురువారం ఆయన ప్రధాన మంత్రి మోడీ,హోమ్ మంత్రి అమిత్‌షాను కలిశారు. అనంతరం ఆయన ఢిల్లీలోని తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడారు.

## మంత్రి కెటిఆర్‌కు క్షమాపణ చెప్పేది లేదన్న సుఖేష్ చంద్రశేఖర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జులై 20:** తెలంగాణ ఐటీ శాఖ మంత్రి కెటిఆర్‌కు క్షమాపణ చెప్పే ప్రసక్తి లేదని మనీలాండరింగ్ కేసులో అరెస్ట్ అయి జైల్లో ఉన్న ఘరానా మోసగాడు సుఖేష్ చంద్రశేఖర్ స్పష్టం చేశారు. కెటిఆర్‌పై తాను చేసిన ఆరోపణలకు కట్టుబడి ఉన్నానని వెల్లడించారు. ఈ విషయంలో తన వద్ద ఆధారాలు ఉన్నాయని, దర్యాప్తునకు సిద్ధమని పేర్కొన్నారు. ఈ మేరకు మంత్రి కెటిఆర్ పంపించిన లీగల్ నోటీసుకు సుఖేష్ చంద్రశేఖర్ సమాధానం ఇచ్చారు.

## వ్యవసాయ కోర్సుల్లో ప్రవేశాలకు నేటి నుండి కౌన్సెలింగ్

### అగ్రికల్చర్ యూనివర్సిటీ రిజిస్ట్రార్ వెంకటరమణ

**హైదరాబాద్, జులై 20, ప్రభాతవార్త:** వ్యవసాయ కోర్సుల్లో ప్రవేశాలకు ఈ నెల 21 నుండి రెండు రోజుల పాటు రెండో విడత కౌన్సిలింగ్‌ను నిర్వహిస్తున్నట్లు వ్యవసాయ విశ్వవిద్యాలయం తెలిపింది. ఈ మేరకు గురువారం ఒక ప్రకటనలో 2023-24 విద్యా సంవత్సరానికి సంబంధించి రెండేళ్ల వ్యవసాయ, సేంద్రీయ డిప్లమో కోర్సులతో పాటు, మూడేళ్ల డిప్లమో ఇన్ అగ్రికల్చర్ ఇంజనీరింగ్ కోర్సుల్లో ప్రవేశాలకు కౌన్సిలింగ్ జరుగుతుందని విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ఎం వెంకటరమణ తెలిపారు.

## డిఎస్ఇని దిగ్బంధించిన కెజిబివి, యుఆర్ఎస్ ఉద్యోగులు

### 5 గంటలపాటు ముట్టడి కొనసాగింపు

**హైదరాబాద్, జులై 20, ప్రభాతవార్త:** సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేస్తూ కేజీబీవీ, యూఆర్ఎస్, సమగ్రశిక్ష ఉద్యోగులకు బేసిక్ పే ఇవ్వాలని డిమాండ్ చేస్తూ టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర కమిటీ అధ్వర్యంలో గురువారం ఛలో ఎస్పీడీ ఆఫీస్ కార్యక్రమం నిర్వహించారు. జోరువానలో సైతం 5 గంటలపాటు పాటు కేజీబీవీ, యూఆర్ఎస్ ఉద్యోగులు పాఠశాల విద్య డైరక్టర్ కార్యాలయాన్ని దిగ్భందించారు. వందలాది మంది మహిళలు డీఎస్ఈ దిగ్భంధం కార్యక్రమంలో పాల్గొనడంతో ఉద్రిక్తంగా మారింది. 20 సంవత్సరాలుగా పనిచేస్తున్నా గురుకులాలతో సమానంగా ఉత్తమ ఫలితాలు సాధిస్తున్నా తమకు శ్రమకు తగిన వేతనాలు ఇవ్వడం లేదని ఉద్యోగులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి హాజరై తమ సంఘీభావం ప్రకటించారు. కేజీబీవీ, యూఆర్ఎస్, సమగ్రశిక్ష ఉద్యోగులకు కనీస వేతనం ఇవ్వాలని, ఉద్యోగభద్రత కల్పించాలని సర్వీసులను రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు.

# బిఆర్ఎస్‌పై యుద్ధం షురూ!

### తొమ్మిదేళ్లలో ఒక్క రేషన్‌కార్డు లేదు

### ప్రగతిభవన్ నుంచే అణిచివేత

### కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

**హైదరాబాద్, జులై 20, ప్రభాతవార్త:** బిఆర్ఎస్‌పై యుద్ధం మొదైలందని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. బిఆర్ఎస్ మొదలు పెట్టిన యుద్ధానికి తాము సిద్ధమన్నారు. డబుల్ బెడ్ రూం ఇళ్ల పరిశీలనకు శంషాబాద్ నుంచి బాటసింగారం బయలుదేరిన కిషన్‌రెడ్డిని పోలీసులు అడ్డుకున్నారు. బాటసింగారంలో రెండు పడకలగదుల ఇళ్ల పరిశీలనకు వెళ్లాలని బిజెపి నిర్ణయించింది. దీనిలో భాగంగా శంషాబాద్ నుంచి కిషన్‌రెడ్డి, ఎమ్మెల్యే రఘునందన్‌రావు తదితరులు బయల్దేరారు. దీంతో పోలీసులు వారిని అడ్డుకున్నారు. అనుమతి లేకుండా ఆందోళన కారక్రమాలు చేపట్టవద్దని రాచకొండ సీపీ డిఎస్ చౌహాన్ వారికి సూచించారు. అనుమతి లేకుండా బిఆర్ఎస్ నేతలు రోడ్లపై ధర్నాలు చేస్తుంటే ఏం చేస్తున్నారని రఘునందన్ ప్రశ్నించారు. పోలీసుల వైఖరిని నిరసిస్తూ కిషన్‌రెడ్డి, రఘునందర్ వర్షంలోనే రోడ్డుపై బైఠాయించారు. అనంతరం వారితో పాటు బిజెపి నేతలను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఆ తర్వాత కిషన్‌రెడ్డిని నగరంలోని వివిధ ప్రాంతాలలో తిప్పుతూ నాంపల్లిలోని బిజెపి రాష్ట్ర కార్యాలయం వద్ద విడిచిపెట్టారు. ఈ నేపథ్యంలో బిజెపి కార్యాలయం వద్ద భారీగా పోలీసులు మోహరించారు. అనంతరం రాష్ట్ర కార్యాలయంలో కిషన్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు. డబుల్ బెడ్ రూం ఇళ్ల గురించి తెలుసుకోవడానికి వెళ్లే హక్కు కూడా కేంద్రమంత్రిగా తనకు లేదా అంటూ ప్రశ్నించారు. ఒక నేరస్థుడితో, ఉగ్రవాదితో ఎలా వ్యవహరిస్తారో ఈ రోజు తనతో పోలీసులు అలా వ్యవహరించారన్నారు. ప్రశ్నించే గొంతులను ప్రగతి భవన్‌లో కూర్చుని అణచివేస్తారా అన్నారు.

తెలంగాణలో పేద ప్రజలకు న్యాయం జరగడం లేదన్నారు. డబుల్ బెడ్ రూం ఇళ్లు వారికి ఇవ్వడం లేదన్నారు. బిఆర్ఎస్‌పై మా ఉద్యమం ఇంకా పూర్తిస్థాయిలో ప్రారంభించలేదన్నారు. బాటసింగారంలో మధ్యలోనే వదిలేసిన ఇళ్లను చూద్దామని బయలుదేరామని, శంషాబాద్ విమానశ్రయం వద్ద పోలీసులు తనను అడ్డుకున్నారన్నారు. పలువురు నేతలను అరెస్టు చేశారన్నారు. ధర్నా, ఆందోళన కాదని చెప్పినా పోలీసులు మా పట్ల నియంతృత్వ ధోరణిలో వ్యవహరించారన్నారు. బడుగు,బలహీన వర్గాల పట్ల రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు తెలుసుకోవడానికి వెళ్తే ఇలా వ్యవహరిస్తారా అన్నారు.

ఒకనేరస్థుడితో, ఉగ్రవాదిలో ఎలా వ్యవహరిస్తారో నాతో అలా పోలీసుల వ్యవహరించారన్నారు. పోలీసు కమిషనర్, డిసిపిలు కలిసి అమానుషంగా ప్రవర్తించారన్నారు. కల్వకుంట్ల కుటుంట పాలనలో ప్రజలు తమ నీడను తామే చూసుకుని బయటపడాల్సిన వస్తుందన్నారు. ఇచ్చిన హామీలలో సిఎం కెసిఆర్ ఏ ఒక్కటి అమలుచేయలేదన్నారు. ప్రజలు ఆవేదన, ఆక్రోశం బిజెపి నేతల అరెస్టులతో తగ్గదన్నారు. ఈ రోజు యుద్ధం మొదలైందన్నారు. కల్టకుంట్ల కుటుంబం, బిఆర్ఎస్‌తో యుద్ధానికి మేము సిద్ధంమన్నారు. ప్రజల సమస్యల తరుపున ఈయుద్ధం కొనసాగిస్తామన్నారు. మా రాజకీయ జీవితమే పోరాటాలతో ప్రారంభమైందన్నారు. ఎన్నోసార్లు జైలుకు వెళ్లామన్నారు. తండ్రిని అడ్డంపెట్టుకుని మాకు పదవులు రాలేదన్నారు. బిఆర్ఎస్ పాపాలు పండాయన్నారు. తెలంగాణ మేధావులు, కవులు, కళాకారులు ఈ రోజు జరిగిన పరిణామాలపై ఆలోచించాలన్నారు.

కెసిఆర్‌కు దమ్ముంటే తెలంగాణలో 5లక్షల ఇండ్లు కట్టాలంటూ సవాల్ విసిరారు. 50లక్షల ఇండ్లకు కేంద్ర ప్రభుత్వ వాట తెచ్చే బాధ్యత తనదే అన్నారు. బిఆర్ఎస్‌ను గద్దదించే వరకు పోరాటం చేస్తామన్నారు. ఖరీదైన ఇళ్లు కట్టుకోవడానికి, విమానాలు కొనడానికి కెసిఆర్‌కు డబ్బులు ఉంటాయి కానీ, పేద ప్రజలకు ఇళ్లు కట్టడానికి డబ్బులుండవని ప్రశ్నించారు. పేదల పట్ల బిఆర్ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందన్నారు. అరకొరకగా కట్టిన ఇండ్లు కూడా తొమ్మిది సంవత్సరాలుగా ఇవ్వలేదన్నారు. తొమ్మిది సంవత్సరాలుగా ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేని, చేతకాని ప్రభుత్వం అన్నారు. కెసిఆర్ అభద్రతాభావంతో ఉన్నారని, అందుకే బిజెపి నేతల అరెస్టులుఅన్నారు.

# పేద ప్రజలకు కార్పొరేట్‌స్థాయి వైద్యం

## జిల్లాకొక వైద్య కళాశాలకు శ్రీకారం చుట్టిన సిఎం కెసిఆర్

**హైదరాబాద్, జులై 20, ప్రభాతవార్త:** రాష్ట్రంలో మారుమూల ప్రాంతాల వారికి కూడా వైద్య విద్యను చేరువ చేయాలనే లక్ష్యంతో జిల్లాకు ఒక వైద్య కళాశాల ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం నడుంబిగించింది. జిల్లా ఆసుపత్రులను బలోపేతం చేసి, ప్రజలందరికీ మెరుగైన కార్పొరేట్ స్థాయి వైద్యం అందించాలంటే అందుకు వైద్య విద్యను విస్తృతం చేయడం ద్వారానే ఇది సాధ్యం అవుతుందని భావించిన రాష్ట్ర ముఖ్యమంత్రి జిల్లాకు ఒక వైద్య కళాశాలను ఏర్పాటు చేయాలని సంకల్పించారు. సమైక్య రాష్ట్రంలో కేవలం 5 ప్రభుత్వ కళాశాలలు మాత్రమే ఉండేవి. 2014లో రాష్ట్రం ఆవిర్భవించిన తరువాత ప్రజా కవి కాళోజీ నారాయణ రావు ఆరోగ్య విశ్వవిద్యాలయం స్థాపించి వరంగల్ కేంద్రంగా దీనిని ఏర్పాటు చేసి రాష్ట్రానికి చెందిన వైద్య కళాశాలలన్నీ కాళ్లోఈ విశ్వవిద్యాలయానికి అనుబంధం చేశారు. 2016 నుంచి కాళోజీ హెల్త్ యూనివర్సిటీ పూర్తిస్థాయిలో ప్రవేశాలను చేపట్టింది. మెడికల్‌తోపాటు దంత, ఆయుర్వేద, హోమియోపతి, యునాని, న్యాచురోపతి, నర్సింగ్, ఫిజియోథెరపీ, ల్యాబ్ టెక్నిషియన్ యూజీ, పీజీ కోర్సులతోపాటు అలైడ్ హెల్త్ సైన్సెస్ కోరుసలను యూనివర్సిటీ చేపడుతోంది. మెరుగైనవైద్యం అందించాలంటే వైద్య నిపుణులు అవసరం ఎంతో ఉంది. అని గుర్తించిన రాష్ట్ర ముఖ్యమంత్రి అందుకు తగ్గట్టే కళాశాలలను పెడుతూ సీట్లను గణనీయంగా పెంచారు. రాష్ట్రం ఏర్పడిన నాటికి 5 ప్రభుత్వ మెడికల్ కాలేజీలు, 15 ప్రైవేటు మెడికల్ కాలేజీలు ఉండగా.. వాటిలో 2950 ఎంబీబీఎస్ సీట్లు ఉండేవి. 9 ఏళ్లల్లో 21 కొత్త ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ఏర్పాటు చేశారు. అదేవిధంగా రాష్ట్రంలో నూతనంగా 13 ప్రైవేటు మెడికల్ కాలేజీలు ఏర్పాటు అయ్యాయి. ఇప్పుడు ప్రభుత్వ వైల్య కాలేజీల్లో 3690 ఎంబీబీఎస్ సీట్లు ఉండగా.. ప్రైవేటు కాలేజీల్లో 4525 ఎంబీబీఎస్ సీట్లు ఉన్నాయి. మొత్తంగా 8215 సీట్లు ఉన్నాయి. 2832 పీజీ సీట్లు, 138 సూపర్ స్పెషాలిటీ సీట్లు అందుబాటులోకి వచ్చాయి. కొత్త కాలేజీల ఏర్పాటుతో ఎంబీబీఎస్ సీట్లు 5265, పీజీలో 1649 సీట్లు సూపర్ స్పెషాలిటీలో 59 సీట్లు అదనంగా పెరిగాయి. ములుగు, నర్సంపేట, యాదాద్రి, మహేశ్వరం, మెదక్, కుద్బుల్లాపూర్, గద్వాల్, నారాయణపేటలో ఈ ఏడాది మరో 8 ప్రభుత్వ మెడికల్ కాలేజీలకు ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. వచ్చే ఏడాది ఈ కాలేజీలు అందుబాటులోకి వస్తే మరిన్ని సీట్లు పెరగనున్నాయి. వైద్యులకు సహాకారం అందించేందుకు ఉపయుక్తంగా ఉంటుందని వైద్య అనుబంధ విద్యపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. 12 మెడికల్ అనుబంధ వైద్య ఆరోగ్య కోర్సులకు గత ఏడాది ప్రభుత్వం అనుమతించింది. 11 కోర్సుల్లో 780 సీట్లకు యూనివర్సిటీ ప్రవేశాలు కల్పించింది. నర్సింగ్ సేవలకు ఇతర రాష్ట్రాలపై ఆధారపడకుండా నర్సింగ్ కళాశాలలను కూడా ప్రభుత్వం పెంచింది. రాష్ట్రంలో నర్సింగ్ కాలేజీలు 100కి చేరుకున్నాయి. అంతేకాకుండా 23 ఫిజియోథెరపీ కాలేజీల్లో 1100 సీట్లు, 20 ల్యాబ్ టెక్నిషియన్ కాలేజీల్లో 735 సీట్లకు యూనివర్సిటీ ప్రవేశాలు చేపడుతోంది. ఇంటర్ తరువాత ఎంబీబీఎస్ సీట్లు రాని వారికి ఇటువంటి డిగ్రీ కోర్సులు విద్య ఉపాది కల్పించడంతోపాటు అనుబంధ వైద్య సేవలు అభివృద్ధి చెందుతాయన్న ప్రభుత్వ దూరదృష్టి అభినందనీయం, అటు వైద్య విద్యను ప్రోత్సహిస్తూ ఇటు వైద్య సేవలను విస్తృత పరుస్తూ రాష్ట్ర ప్రభుత్వం దేశ వ్యాప్తంగా గుర్తింపు సాధిస్తోంది.



## మల్టీమీడియా రంగంలో దేశంలోనే హైదరాబాద్ మొదటిస్థానం

### రాష్ట్ర ఐటి శాఖ ప్రధాన కార్యదర్శి జయేష్‌రంజన్

**హైదరాబాద్ (నాంపల్లి), జులై 20, ప్రభాతవార్త :** నేటి ఆధునిక సాంకేతిక రంగంలో మల్టీమీడియా నానాటికీ అధునాతక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకొంటూ విద్యారంగంలో తనకంటూ ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకొంటూనే ఉందని, అలాంటి రంగంలో క్రియేటివ్ మల్టీమీడియా ఉభయ తెలుగురాష్ట్రాల్లో ఉత్తమంగా 25ఏళ్ల మైలురాయినిదాటి రజతోత్సవ వేడుకలు జరుపుకోవడం హైదరాబాద్ నగరం మల్టీమీడియా రంగంలో దేశంలోనే మొదటిస్థానంలో ఉందనడానికి తార్కాణంగా నిలుస్తుందని తెలంగాణ రాష్ట్ర ఇండస్ట్రీస్, కామర్స్, ఐటిశాఖ ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్ అన్నారు.



జ్యోతిప్రకాసనం చేస్తున్న జయేష్‌రంజన్, వైభవ్, శ్రీధర్, రాజశేఖర్ తదితరులు

యానిమేషన్, విఎఫ్ఎక్స్, గ్రాఫిక్స్, వెబ్/ యూఐ/ యూఎక్స్ డిజైన్, గేమింగ్ రంగాల్లో ఎన్నో హాలీవుడ్, బాలీవుడ్, టాలీవుడ్ సినిమాలకు అద్భుత సేవలందించడమే కాకుండా ఈ రంగంలో మరింత అత్యుత్తమ శిక్షణ, సేవలను అందించేందుకు క్రియేటివ్ మల్టీమీడియాకు ప్రభుత్వం నుండి తనవంతు సహకారాన్ని అందిస్తానని భరోసానిచ్చారు. రవీంద్రభారతి ప్రధాన మందిరంలో ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రతిష్టాత్మక కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జయేష్ రంజన్ ప్రముఖ తెలుగు కార్టూనిస్టు శ్రీధర్, క్రియేటివ్ డైరెక్టర్ వైభవ్‌కుమారేష్, ఎండి రాజశేఖర్ బుగ్గవీటి తదితర ప్రముఖులతో కలిసి జ్యోతిప్రకాసనంచేసి అత్యుత్తమ డిజిటల్ మీడియాలో వివిధ విభాగాల్ల ప్రతిభను కనబరచిన 54మంది విద్యార్థులకు పిక్సలెన్స్ అవార్డులను, క్రియేటివ్ మీడియాలో ఉత్తమ సేవలందిస్తున్న 19మంది సిబ్బందిని ఘనంగా సత్కరించి అవార్డులను ప్రదానం చేసి ఎంతగానో అభినందించారు. ఈ సందర్భంగా జరిగిన పలు మల్టీమీడియా, డిజిటల్ మీడియా ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.

## త్వరలో కామన్ మొబిలిటీ కార్డు.. పేర్లు సూచించండి: మంత్రి కెటిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జులై 20:** నగరంలోని ప్రజా రవాణా వ్యవస్థ మొత్తానికి కలిపి ఉపయుక్తంగా ఉండేలా ఒక కామన్ మొబిలిటీ కార్డును తీసుకొచ్చే ప్రయత్నాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించింది. ఇందులో భాగంగా హైదరాబాద్ మెట్రో రైల్, ఆర్టీసి సంస్థలు ఇప్పటికే కార్యాచరణ ప్రారంభించాయి. హైదరాబాద్ నగరంలో ప్రధానమైన ప్రజారవాణా మార్గాలుగా ఉన్న మెట్రో రైలు,ఆర్టీసి బస్సుల్లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రయాణించేలా ఈ కార్డును తీసుకురానున్నారు. కామన్ మొబిలిటీ కార్డుపై మంత్రులు కెటిఆర్,.పువ్వాడ అజయ్, శ్రీనివాస్‌గౌడ్ ఆధ్వర్యంలో గురువారం సచివాలయంలో సమావేశం జరిగింది. ఆర్టీసి,మెట్రో రైలు సంస్థల ఉన్నతాధికారులు కార్డుకు సంబంధించిన వివరాలను అందించారు. మొదట మెట్రో రైల్, ఆర్టీసి బస్సుల్లో ప్రయాణానికి వీలుగా కార్డుని జారీ చేస్తామని, ఇదే కార్డుతో భవిష్యత్తులో ఎంఎంటిఎస్,క్యాబ్ సేవలు,ఆటోలను కూడా వినియోగించుకునేలా విస్తరిస్తామని మంత్రులు తెలిపారు. పౌరులు తమ ఇతర కార్డుల తరహాలో రిటైల్ దుకాణాల్లో కొనుగోళ్లకు కూడా వినియోగించేలో వన్ కార్డ్ ఫర్ ఆల్ నీడ్స్' మాదిరి ఉండాలని మంత్రులు అధికారులకు సూచించారు.

## మణిపూర్ ఘటన అనాగరికం

### మంత్రి కెటిఆర్ ట్వీట్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జులై 20:** మణిపూర్‌లో ఇద్దరు మహిళలను నగ్నంగా ఊరేగించిన ఘటనను మంత్రి కల్వకుంట్ల తారక రామారావు తీవ్రంగా ఖండించారు. ఈ మేరకు ఆయన ట్వీట్ చేశారు. జాతుల మధ్య ఘర్షణలతో మహిళలను లైంగిక వేధింపులకు గురిచేయడం అనాగరికమన్నారు. దేశంలో అనాగరికత సాధారణంగా ఎలలా మారిపోయిందో చెప్పడానికి ఈ బాధకర ఘటనలు ఉదాహరణగా నిలుస్తున్నాయన్నారు. ఈ భయానక హింసాకాండ,శాంతిభద్రతలు పూర్తిగా దెబ్బతినడానికి కేంద్ర ప్రభుత్వం మౌనంగా చూస్తోందని కెటిఆర్ ఆక్షేపించారు.

# 'బిసిబంధు' తరహాలో త్వరలో 'మైనారిటీ బంధు'

### పేద మైనారిటీలకు రూ.లక్ష ఆర్థిక సహాయం: మంత్రి హరీశ్‌రావు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జులై 20:** తెలంగాణలోని మైనారిటీలకు ఆర్థిక శాఖ మంత్రి హరీశ్‌రావు గుడ్‌న్యూస్ చెప్పారు. బీసీ బంధు తరహాలోనే రాష్ట్రంలో పేద మైనారిటీలకు రూ.లక్ష ఆర్థిక సాయం అందజేస్తామని ప్రకటించారు. త్వరలోనే ప్రభుత్వం ఇందుకు సంబంధించిన మార్గదర్శకాలు విడుదల చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంపై రెండు,మూడు రోజుల్లో ఉత్తర్వులు జారీ చేస్తామని మంత్రి వెల్లడించారు. పలు మైనారిటీ కార్పొరేషన్లకు చైర్మన్లుగా నియమితులైన వారిని మంత్రులు హరీశ్‌రావు,మహమూద్ అలీ సన్మానించారు. గురువారం జల విహార్‌లో జరిగిన ఈ కార్యక్రమానికి ఎంపీ రంజిత్‌రెడ్డి,ఎమ్మెల్యేలు షకీల్,దానం నాగేందర్,ఎమ్మెల్సీ ఫరూక్ హుస్సేన్,పలు మైనారిటీ కార్పొరేషన్ల చైర్మన్లు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి హరీష్‌రావు మాట్లాడుతూ... కుల,మతాలకు అతీతంగా ఏ వర్గంలో పేదరికం ఉన్నా, దాన్ని పారద్రోలేందుకు కెసిర్ సర్కార్ నిబద్ధతతో,చిత్తశుద్దితో పనిచేస్తోందని స్పష్టం చేశారు. మైనారిటీ బంధు పథకాన్ని ప్రారంభించి స్వయం ఉపాధి మార్గాలను పెంపొందించేందుకు ముఖ్యమంత్రి సానుకూల దృక్పథంతో ఉన్నారని తెలిపారు. బ్యాంకులతో సంబంధం లేకుండా ఆ ఆర్థక సాయం అందజేస్తామని పేర్కొన్నారు. మైనారిటీలకు ఆర్థిక సాయం ఇప్పటికే సిఎంమ కెసిఆర్ ఆదేశాలు ఇచ్చారని, అధికారుల స్థాయిలో అమలుకు సంబంధించిన విధివిధానాలు సిద్ధమవుతున్నాయని చెప్పారు. మైనారిటీలను సిఎంమ కెసిఆర్ ఎంతో గౌరవిస్తారనీ, రెండు పర్యాయాలు మహమూద్ అలీని మంత్రిగా చేయడమే అందుకు నిదర్శనమని పేర్కొన్నారు. హిందువులకు కల్యాణలక్ష్మీ అమలు చేసినట్లుగా, మైనార్టీల కోసం షాదీ ముబారక్ అమలు చేస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. ఈ క్రమంలో మైనారిటీల కోసం రూ.లక్ష ఆర్థిక సాయం పథకాన్ని త్వరలోనే అమలు చేస్తామని,ఇందుకు సంబంధించిన జీవో ఒకటి, రెండు రోజుల్లోనే వస్తుందని పేర్కొన్నారు.

దేశంలో ఇప్పటికీ ముస్లింలు పేదవారిగానే ఉన్నారనీ, ఇదంతామ కాంగ్రెస్ పార్టీ పాలన వల్లే జరిగిందని హరీశ్‌రావు దుయ్యబట్టారు. ఈ ఏడాది బడ్జెట్‌లో మైనారిటీల సంక్షేమానికి రూ.2,200కోట్ల నిధులతోమ ప్రాధాన్యత పెంచామన్నారు. కెసిఆర్ సర్కార్ ఒకే ఒక్క సంవత్సరంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పెట్టిన బడ్జెట్ కాంగ్రెస్ పార్టీ పది సంవత్సరాలలో కూడా పెట్టలేదన గుర్తు చేశారు.మ మైనారటీ రెసిడెన్షియల్ స్కూళ్లలో ఇంగ్లీష్ మీడియంతో పాటు ఉర్దూ మీడియం కూడా అందుబాటులో ఉందని మంత్రి తెలిపారు. డాక్టర్లు,ఇంజనీర్లుగా ఎదుగుతున్నారని పేర్కొన్నారు.

## 51 మంది డిఎస్పీల బదలీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జులై 20:** తెలంగాణలో పనిచేస్తున్న 51 మంది డిఎస్పీలను బదలీ చేస్తూ రాష్ట్ర డిజిపి అంజనీకుమార్ గురువారం రాత్రి ఉత్తర్వులు జారీ చేశారు. కేంద్ర ఎన్నికల సంఘం ఈనెల 31వ తేదీ నాటికి బదిలీల ప్రక్రియ ముగించాలని ఆదేశించడంతో గత పది రోజులుగా రెవెన్యూ పోలీస్ శాఖల్లో పెద్ద ఎత్తున బదిలీలు జరుగుతున్నాయి. రాబోయే రెండు,మూడు రోజుల్లో ఐఏఎస్, ఐపిఎస్ అధికారులతో పాటు నాన్ క్యాడర్ ఎస్పీ,డిఎస్పీ స్థాయి అధికారుల వరకు మరిన్ని బదిలీలు జరిగే అవకాశాలు ఉన్నాయి.

## మణిపూర్ హింసాకాండపై లోక్‌సభలో వాయిదా తీర్మానం ఇచ్చిన బిఆర్ఎస్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జులై 20:** పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు గురువారంనాడు ప్రారంభమయ్యాయి. మణిపూర్ అల్లర్లపై లోక్‌సభలో బిఆర్ఎస్ పార్టీ వాయిదా తీర్మానాన్ని ఇచ్చింది. లోక్‌సభ సెక్రటరీ జనరల్‌కు బిఆర్ఎస్ ఎంపి నామా నాగేశ్వరరావు ఈ తీర్మానాన్ని ఇచ్చారు. మణిపూర్ హింసాకాండపై ప్రధాని మోడీ ప్రకటన చేయాలని తీర్మానంలో బిఆర్ఎస్ డిమాండ్ చేసింది.

## మాజీ మంత్రి చిలుకూరి రామచంద్రారెడ్డి మరణంపై సిఎం కెసిఆర్ సంతాపం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జులై 20:** ఉమ్మడి రాష్ట్రంలో మాజీ మంత్రి,ఆదిలాబాద్ జిల్లాకు చెందిన సీనియర్ రాజకీయ నాయకులు, చిలుకూరి రామచంద్రారెడ్డి మరణం పట్ల ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు సంతాపం ప్రకటించారు. ఆదర్శవంతమైన రాజకీయాలతో ప్రజాదరణ పొందిన నేతగా వారు అందించిన స్ఫూర్తి గొప్పదని సిఎం అన్నారు. వారి కుటుంబ సభ్యులకు సిఎం కెసిఆర్ తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

## మణిపూర్ అంశంపై దద్దరిల్లిన పార్లమెంటు

### ఉభయ సభలు నేటికి వాయిదా

**న్యూఢిల్లీ, జులై 20:** పార్లమెంటు సమావేశాలు ప్రారంభమైన తొలిరోజే మణిపూర్ అంశం ఉభయసభలను కుదిపేసింది. ఆ రాష్ట్రంలో అల్లర్లు, తాజా ఘటనలపై చర్చించాలని విపక్షాలు ఆందోళనకు దిఆయి. దీంతో రెండుసార్లు స్వల్ప వ్యవధి వాయిదా వేసినప్పటికీ, సభ్యులు మళ్లీ ఆందోళన చేపట్టారు. దీంతో ఉభయసభలు శుక్రవారానికి వాయిదా పడ్డాయి. రాజ్యసభ వాయిదా అనంతరం ర్యాసభాపక్ష నేత పీయూష్ గోయల్ మాట్లాడుతూ, ప్రతిపక్ష పార్టీల తీరుపై మండిపడ్డారు. వారి ప్రవర్తన చూస్తుంటే సభ సజావుగా నడవకూడదనే వారి ఉద్దేశంగా కనిపిస్తోందన్నారు. మణిపూర్ సంఘటనలపై చర్చించేందుకు సిద్ధంగా ఉందని ప్రభుత్వం స్పష్టం చేసినప్పటికీ కాంగ్రెస్‌తోపాటు ప్రతిపక్ష పార్టీలు సభా కార్యకలాపాలను అడ్డుకున్నాయని అన్నారు. మరోవైపు లోక్‌సభలోనూ ఇదే పరిస్థితి కనిపించింది. మధ్యాహ్నం 2 గంటలకు సభ తిరిగి ప్రారంభం కాగానే 'మణిపూర్-మణిపూర్, మణిపూర్-కాలిపోతోంది' అంటూ ప్రతిపక్ష పార్టీలు నినాదాలు చేశాయి. స్పీకర్ ఎంత చెప్పినా సభ్యులు శాంతించకపోవడంతో సభను నేటికి వాయిదా వేస్తున్నట్లు ప్రకటించారు.

## వర్షాల నేపథ్యంలో బిఆర్ఎస్ రైతు నిరసనలు

### వారంపాటు వాయిదా: మంత్రి కెటిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జులై 20:** కాంగ్రెస్ పార్టీ మూడు గంటల కరెంట్ విధానానికి వ్యతిరేకంగా చేపట్టిన నిరసన కార్యక్రమాలను రాష్ట్రంలో భారీగా కురుస్తున్న వర్షాల నేపథ్యంలో వారం పాటు వాయిదా వేయాలని బిఆర్ఎస్ పార్టీ నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్,మంత్రి కల్వకుంట్ల తారక రామారావు ఓ ప్రకటన విడుదల చేశారు. వర్షాలు తగ్గుముఖం పట్టిన తర్వాత రైతులందరికీ కలుపుకొని కాంగ్రెస్ పార్టీ మూడు గంటల ఉచిత విద్యుత్ విధానాన్ని ఎండగట్టేలా నిరసన కార్యక్రమాలను పార్టీ కొనసాగిస్తుందని తెలిపారు. భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలకు,రైతులకు ఈ వారం రోజుల పాటు అండగా ఉండాలని బిఆర్ఎస్ శ్రేణులను మంత్రి కెటిఆర్ కోరారు.

# రానా దగ్గుబాటి 'హిరణ్యకశ్యప'

హీరో రానా దగ్గుబాటి శాండియాగోలో జరుగుతున్న కామిక్ కాన్ ఈవెంట్ వేదికగా తన కొత్త చిత్రం 'హిరణ్యకశ్యప'ని అనౌన్స్ చేశారు. తన సొంత నిర్మాణ సంస్థ స్పిరిట్ మీడియా పతాకంపై ఈ చిత్రాన్ని అంతర్జాతీయ స్థాయిలో రూపొందించనున్నారు. ఇందులో రాక్షసరాజు హిరణ్యకశిపునిగా రానా టైటిల్ రోల్ పోషించనున్నారు.. మాటల మాంత్రికుడు, అగ్రదర్శకుడు త్రివిక్రమ్ శ్రీనివాస్



రచనలో ఈచిత్రంలో రూపొందనుంది.. ఈప్రాజెక్టు గురించి త్రివిక్రమ్ మాట్లాడారు. ఈ టైమ్‌లెస్ లెజెండ్స్ కథను ప్రేక్షకులతో పంచుకోవటం గౌరవంగా ఉందన్నారు.. ఈ అద్భుతమైన కథనాన్ని రూపొందించే ప్రక్రియ ఇప్పటికే ప్రారంభమైందని, ఈ ఎక్స యిట్‌మెంట్‌ని బిగ్‌స్క్రీన్‌పైకి తీసుకురావటం కోసం మేం ఆసక్తిగా ఎదురుచూస్తున్నామని అన్నారు.

# కిరణ్ అబ్బవరం 'రూల్స్ రంజన్' పాట

కిరణ్ అబ్బవరం, నేహాశెట్టి జంటగా రత్నం కృష్ణ దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రం రూల్స్ రంజన్.. సు ప్రసిద్ధ నిర్మాత ఎఎం రత్నం సమర్పణలో స్టార్ లైట్ ఎంటర్‌టైన్‌మెంట్ పతాకంపై దివ్యాంగ్ లవానియా, మురళి కృష్ణ వేమూరి ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు. రింకు కుక్రెజ సహనిర్మాతగా వ్యవహరిస్తున్నారు. అమ్రిష్ గణేష్ సంగీతం అందిస్తున్నారు. అతి కొద్ది కాలంలోనే యువతకు



ఎంతగానో చేరువైన హీరో,హీరోయిన్లు కిరణ్ అబ్బవరం, నేహాశెట్టి కలయికలో వస్తున్న సినిమా కావటంతో ఈచిత్రంపై ప్రేక్షకుల్లో మంచి అంచనాలు ఏర్పడ్డాయి.. తాజాగా ఈచిత్రం నుంచి రెండో పాటను విడుదలచేశారు. సమ్మోహనుడా... లిరికల్ వీడియోను యూనిట్ గురువారం ఉదయం విడుదలచేసింది.. హీరో, హీరోయిన్లపై చిత్రీకరించిన శృంగార గీతమిది... కిరణ్ అబ్బవరం, నేహాశెట్టి మధ్య కెమిస్ట్రీ చక్కగా ఉంది.. ఒకరిపై ఒకరు మోహాన్ని తెలియజేస్తూ నిప్పు, నీరు నేపథ్యంలో పాటను చిత్రీకరించిన తీరు ఆకట్టుకుంది.. సంగీతం చాలా బాగాఉంది.. ఈ పాట విడుదల సందర్భంగా చిత్ర దర్శకుడు రత్నం కృష్ణ మాట్లాడారు. హైదరాబాద్‌లో వేసిన నాలుగు ప్రత్యేక సెట్స్‌లో ఈపాటను చిత్రీకరించినట్టు తెలిపారు. ముంబై, రష్యాకు చెందిన డ్యాన్సర్లు కన్పిస్తారని తెలిపారు. శిరీష్ అనే కొత్త కొరియోగ్రాఫర్ ఈచిత్రంతో ఇండస్ట్రీకి పరిచయం అవుతున్నాడని అన్నారు.. వినోదమే ప్రధానంగా ఈచిత్రం ఉంటుందని తెలిపారు.







# ఆధ్యాత్మిక ధ్యానంలో..

టాలీవుడ్ బ్యూటీ సమంత రూత్ ప్రభు.. దశాబ్దానికి పైగా దక్షిణాది అభిమానులను అలరిస్తున్నారు.. శాకుంతలం సినిమా జరుగుతుండగా ఆమె కొంత అనారోగ్యానికి లోనయ్యారు.. ఆరోగ్యం ఒకింత సహకరించకపోయినా ఆమె షూటింగ్‌ను త్వరగా పూర్తిచేశారు.. ఆరోగ్యం కుదుట పడటంతో ఆ తర్వాత ఖుషీ, సిటాడెల్ మూవీస్ షూటింగ్ పూర్తిచేశారు..ఆ తర్వాత ఏడాది కాలం పాటు బ్రేక్ తీసుకుంటున్నట్టు ఆమె ప్రకటించారు. అయితే బ్రేక్ సమయంలో ఎక్కువగా ఆధ్యాత్మికం వైపు అడుగులు వేశారు. ఇపుడు ఆలయాల చుట్టూ తిరుగుతున్నారు. చెన్నైలోని పలు ఆలయాలను సందర్శించి ఫొటోలు ఇపుడు బయటకు వచ్చాయి.. తాజాగా కోయంబత్తూరులో ఈషా ఫౌండేన్‌లో పాల్గొన్నారు. ఆధ్యాత్మిక గురువు జగ్గీవాసుదేవ్ నేతృతంలో ఆశ్రయంలో అనేక మందిరితో కలిసి ధ్యాన్యంలో పాల్గొన్నారు.. ఆ ధ్యానానికి సంబంధించిన ఫొటోను ఆమె అభిమానులకు షేర్‌చేశారు. ప్రశాంతత కోసం అక్కడకు ఆమె ఎక్కువుగా వెళ్తున్నట్టు తెలిసింది.



## 'హరోం హర' ఉడిపి షెడ్యూల్ కంప్లీట్

హీరో సుధీర్‌బాబు పాన్ ఇండియా చిత్రం హరోం హర.. సెహరి ఫేమ్ జ్ఞానసాగర్ ద్వారక దర్శకత్వంలో ఎస్ఎస్‌సి (శ్రీ సుబ్రహ్మణ్వేశ్వర సినిమాస్) బ్యానర్‌పై సుమంత్ జి.నాయుడు నిర్మిస్తున్నారు. సుధీర్‌బాబు బర్త్‌డే కానుకగా విడుదలైన హరోం హర ఫస్ట్ ట్రిగ్గర్ గ్లింప్స్‌కు మంచి స్పందన వచ్చింది.. తాజాగా ఈచిత్రం యూనిట్ ఉడిపిలోని కీలక షెడ్యూల్‌ను పూర్తిచేసింది.. షెడ్యూల్ అనంతరం హీరో సుధీర్‌బాబు శ్రీకుక్కే సుబ్రహ్మణయ ఆలయాన్ని దర్శించుకున్న ఫొటోను



అభిమానులతో పంచుకున్నారు. ప్రముఖ సాంకేతిక నిపుణులు ఈచిత్రానికి పనిచేస్తున్నారు.. చైతన్ భరద్వాజ్ సంగీతం అందిస్తున్నారు.. ఈ ఏడాది డిసెంబర్22న తెలుగు,తమిళ, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో ఈచిత్రం ప్రపంచ వ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.

## గోపీచంద్ 'భీమా' కీలక సన్నివేశాల చిత్రీకరణ

మాచోస్టార్ గోపీచంద్, ప్రముఖ కన్నడ దర్శకుడు ఎ.హర్ష దర్శకత్వంలో చేస్తున్న యూనిక్ యాక్షన్ ఎంటర్‌టైనర్ భీమా... సక్సెస్‌ఫుల్ బ్యానర్ శ్రీసత్యసాయి ఆర్ట్స్ ప్రొడక్షన్ నెం14గా నిర్మాత కెకె రాధామోహన్ ఈచిత్రాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన ఈచిత్రం ఫస్ట్‌లుక్‌కు మంచి స్పందన వచ్చింది.. తాజాగా యూని ట్ ఈచిత్రానికి సంబం ధించిన కొన్ని కీలక యా క్షన్ సన్నివేశాల



చిత్రీకరణ పూర్తిచేసింది.. కాకినాడ, రాజానగర్, అద్దరిపేట బీచ్ పరిసరప్రాంతాల్లో కొన్ని కీలక సన్నివేశాలను చిత్రీకరించారు. కన్నడలో పలు బ్లాక్‌బస్టర్‌లను అందించిన హర్ష ఈ భారీ బడ్జెట్ చిత్రంతో టాలీవుడ్‌లోని ఎంట్రీ ఇస్తున్నారు. కుటుంబ భావోద్వేగాలు, ఇతర అంశాలతో కూడిన భారీ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా భీమా చిత్రం రాబోతోంది..

# 'హిడింబ' కొత్త అనుభూతి నిస్తుంది

యంగ్ హీరో అశ్విన్‌బాబు హీరోగా అనిల్ కన్నెగంటి దర్శకత్వంలో శ్రీ విఘ్నేష్ కార్తీక్ సినిమాస్ బ్యానర్‌పై గంగపట్నం శ్రీధర్ నిర్మించిన హై ఎనర్జిటిక్ యాక్షన్ థ్రిల్లర్ 'హిడింబ'.. నందితా శ్వేత హీరోయిన్‌గా నటిస్తోంది. ఏకె ఎంటర్‌టైన్‌మెంట్స్ అనిల్‌సుంకర ఈచిత్రాన్ని సమర్పిస్తున్నారు.. ఈచిత్రం థియేట్రికల్ ట్రైలర్, పాటలకు మంచి స్పందన వచ్చింది.. ఈనెల20న విడుదలైన ఈచిత్రం ప్రపంచ వ్యాప్తంగా హిట్‌టాక్ అందుకుంది.. ఈ నేపథ్యంలో హీరో అశ్విన్‌బాబు మీడియాతో మాట్లాడారు..



**ఈ సినిమాకు 'హిడింబ' అనే పేరు పెట్టటానికి కారణం?**

వాస్తవానికైతే ఈ కథకు రాక్షసుడు అనే టైటిల్ కావాలి.. కానీ ఈ పేరుతోసినిమాలు వచ్చాయి.. ఆస్థానంలోమరోపేరు కోసం అన్వేషించినపుడు హిడింబ అనే పేరు అయితే బావుంటుందని భావించాం.. దీని అర్థం కూడ రాక్షసుడు అనే అర్థానికి దగ్గరగా ఉంటుంది. దీనికి చారిత్రక నేపథ్యం కూడ ఉంది. సినిమాలో ప్రేక్షకలను యంగేజ్ చేస్తుంది.. ప్రేమియర్స్‌కు ప్రేక్షకుల నుంచి మంచి స్పందన వచ్చింది.. చూసిన అందరూ బాగుందని మెచ్చుకుంటున్నారు.

**దర్శకుడు అనిల్ ఈ కథతో ఎపుడు సంప్రదించారు?**

కరోనా ఫస్ట్ లాక్‌డౌన్ తర్వాత కాల్‌లోనే ఈ కథను చెప్పారు. చాలా నచ్చింది. అయితే అప్పటికే మా నిర్మాత శ్రీధర్‌గారితో ఒక స్పోర్ట్స్ సబ్జెక్టు అనుకున్నాం. కానీ కరోనా కారణంగా స్టేడియమ్స్, పర్మిషన్స్, ఫారిన్ లొకేషన్స్ కుదురుతాయో లేదా? అనే సందేహం ఉండేది... అందరం ఒకే అభిప్రాయానికి వచ్చి హిడింబ కథచేయాలని నిర్ణయించుకున్నా.

**ఈ సినిమా చేసే క్రమంలో ఎలాంటి సవాళ్లు ఎదురయ్యాయి?**

ముందుగా ఈసినిమా నిర్మాత గంగపట్నం శ్రీధర్‌గారి గురించి చెప్పాలి.. హీరోకి చాలా ప్రాధాన్యత ఇచ్చే నిర్మాత ఆయన. ఆయన గతంలో చేసిన కొన్ని సినిమాలు నిరాశపరిచాయి.. కచ్చితంగా ఈ సినిమాతో ఆయనకు విజయం దక్కిందనే చెప్పాలి.. ఈసినిమాను అత్యున్నతంగా నిర్మించారు.. ఓంకార్ అన్నయ్య ఏది చేసినా కొత్తగా చెయ్..అని చెబుతుంటారు. ఈ రెండు దృష్టిలోపెట్టుకుని ఈసినిమా చేశా.. అందుకే ఈసినిమా పూర్తయ్యేదాకా మరో సినిమా ఒప్పుకోలేదు.

**మీరు ఎంచుకున్న కథల గురించి అన్నయ్యకు చెబుతారా?**

కచ్చితంగా నేను విన్న కథల్లో నాకు నచ్చిన కథలను అనయ్యకు చెబుతాను.. హిడింబ కథను కూడ విన్నారు.. ఆయనకి చాలా నచ్చింది

**అనిల్ సుంకర సపోర్ట్ ఎంతవరకు ఉంది?**

వ్యక్తిగా అనిల్ సుంకరగారి గురించి ఒక మాట చెప్పాలి.. సినిమా పట్ల ఆయనకు ఉన్న అంకితభావం అద్భుతం...రాజీపడకుండా రిలాక్స్ అవ్వకుండా పనిచేస్తుంటారు.. అనిల్‌సుంకర గారి లాంటి ప్రొడ్యూసర్ తెలుగు ఇండస్ట్రీలో ఉండటం అదృష్టంగా భావిస్తున్నాను. చాలా నిజాయితీగల నిర్మాత..

**కొత్తగా చేయబోయే సినిమాలు?**

మెడికల్ మాఫియా థ్రిల్లర్ నేపథ్యంలో సినిమా ఉంటుంది. అలాగే ఒక స్పోర్ట్స్ డ్రామా కూడ ఉంది.

# హిట్ అవుతుందని ట్రైలర్‌ను చూసినపుడే అనుకున్నా: విశ్వక్‌సేన్

చైతన్యరావ్, లావణ్య జంటగా నటించిన అన్నపూర్ణ ఫొటోస్టూడియో ప్రీరిలీజ్ ఈవెంట్‌లో మాస్‌కాదాస్ విశ్వక్‌సేన్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.. నిర్మాత రాజ్ కందుకూరి ,సింగర్ రఘు కుంచె, రచయిత లక్ష్మీభూపాల కార్యక్రమంలో పాల్గొని టీంకు విషెస్ తెలిపారు. బిగ్‌బెన్ సినిమాస్ పతాకంపై యష్‌రంగినేని నిర్మించారు. ఈచిత్రానికి చెందు ముద్దు దర్శకత్వం వహించారు. ఈచిత్రం ఈనెల 21న విడుదల కానుంది.. ఈ సందర్భంగా ప్రీరిలీజ్ ఈవెంట్‌లో విశ్వక్‌సేన్ మాట్లాడారు.. ఏసినిమాను చిన్న సినిమా అనొద్దని అన్నారు. కొత్త వాళ్ల సినిమా అని పిలవండి అని పేర్కొన్నారు.




తాను రావటం వల్ల సినిమాకు మంచి జరిగితే తప్పకుండా ప్రమోషన్‌కు వస్తానని అన్నారు. అది నాకు ఎంతో సంతృప్తినిచ్చిందన్నారు. అన్నపూర్ణ ఫొటో స్టూడియో ట్రైలర్ నచ్చిందని తెలిపారు. ఈసినిమా మీరు ఆశించిన సక్సెస్ అందుకుంటుందని చెప్పారు. హీరో చైతన్య ఇపుడు మంచి సినిమాలు చేస్తున్నాడని, తరుణ్‌భాస్కర్ కీలాకోఆలో నటిస్తున్నాడని అన్నారు. దర్శకుడు చెందు టాలెంటెడ్ పర్సన్ అన్నారు. ఒక ఫ్యామిలీలా ఈసినిమా కోసం అంతా కష్టపడ్డారని అన్నారు. వీరందిరకీ మంచి సక్సెస్ రావాలనికోరుకుంటున్నానని అన్నారు. కార్యక్రమంలో సినిమాటో గ్రాఫర్ పంకజ్, నటి ఉత్తర, నటుడు వైవా రాఘవ, నటుడు లలిత్ ఆదిత్య, గాయకుడు, నటుడు రఘు కుంచె, రచయిత లక్ష్మీ భూపాల, హీరోయిన్ లావణ్య, నిర్మాత రాజ్ కందుకూరి, హీరో చైతన్యరావ్, దర్శకుడు చెందు ముద్దు, దర్శకుడు,రైటర్ కృష్ణచైతన్య, నిర్మాత యష్ రంగినేని తదితరులు మాట్లాడారు.

# విశ్వక్‌సేన్ మూవీ తొలిషెడ్యూల్ కంప్లీట్

యంగ్ అండ్ టాలెంటెడ్ హీరో విశ్వక్‌సేన్ ప్రస్తుతం నూతన దర్శకుడు రవితేజ ముళ్లపూడి దర్శకత్వంలో తన కొత్త చిత్రాన్ని చేస్తున్నారు. ప్రముఖ నిర్మాత రామ్ తాళ్లూరి ఎస్ఆర్‌టి ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై భారీస్థాయిలో ఈచిత్రాన్ని నిర్మిసుతన్నారు. ఈచిత్రంలో విశ్వక్‌సేన్‌కు జోడీగా మీనాక్షి చౌదరి నటిస్తోంది.. తాజాగా ఈచిత్రం మొదటి షెడ్యూల్‌ను కంప్లీట్ చేశారు. చిత్ర ప్రధాన తారాగణం అంతా ఈ షెడ్యూల్‌లో పాల్గొన్నారు. త్వరలో తదుపరిషెడ్యూల్‌ను యూనిట్ ప్రారంభించనుంది.. మరికొద్ది రోజుల్లో టైటిల్, ఫస్ట్‌లుక్‌ను విడుదల చేసేందుకు మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు. ఈచిత్రం ఫస్ట్‌సింగిల్ లిరికల్ వీడియో కూడ త్వరలో రివీల్ కానుంది.. ఈచిత్రాన్ని జేక్స్ బిజోయ్ సంగీతం అందిస్తున్నారు.. ఫన్‌ఫుల్ ఎంటర్‌టైనర్‌గా రూపొందుతున్న ఈచిత్రానికి ప్రముఖ సాంకేతిక నిపుణులు పనిచేస్తున్నారు.



# వానాకాలంలో.. నేల శుభ్రంగా..

వర్షాకాలంలో బయటి నుంచి ఇంటికొచ్చే వాళ్ల ద్వారా బురద, క్రిములు.. వంటివన్నీ ఇంట్లోకి చేరతాయి. అందుకోనూ నేలపై అంటుకున్న మురికి, మరకలు ఓ పట్టాన వదలవు. అలాగని వాటిని వదిలేసి చేజేతులా



అనారోగ్యాలు కొనితెచ్చుకోలేం. కాబట్టి వానాకాలంలో ఇంట్లోని ఫ్లోర్‌ని ఎప్పటికప్పుడు శుభ్రం చేయాల్సిందే! తద్వారా ఇంటిని క్రిమి రహితంగా ఉంచుకోవచ్చు. అందుకోసం ఏం చేయాలో చూద్దాం రండి..

**తేమ పీల్చుకోకుండా...** వర్షాకాలంలో గాలిలో తేమ ఎక్కువగా ఉంటుంది. పైగా తరచూ వర్షాలు కురుస్తూ ఉంటాయి. దీంతో ఫ్లోర్ కాస్త చెమ్మగా మారుతుంది. సోప్‌స్టోన్, గ్రానైట్ తరహాఫ్లోర్ అయితే ఈ విషయంలో కాస్త జాగ్రత్త పాటించాల్సిందే. ఎందుకంటే వీటికి తేమను పీల్చుకొనే గుణం ఎక్కువగా ఉంటుంది. దీంతో ఏదైనా మరక అయితే అది వెంటనే గట్టిపడిపోతుంది. ఇక దాన్ని వదిలించడం కష్టమవుతుంది. అందుకే వాటిపై మార్బుల్ సీలర్ వేయడం మంచిది. ద్రవరూపంలో ఉండే దీన్ని మెత్తటి పెయింట్ బ్రష్ లేదా శుభ్రమైన వస్త్రం సాయంతో అప్లై చేస్తే సరిపోతుంది. లేదా ఫ్లోర్ పాలిషింగ్ చేయించడం ద్వారాకూడా తేమను పీల్చుకొనే గుణాన్ని తగ్గంచవచ్చు.



**వేడినీటితో..** వర్షాకాలంలో రోడ్ల పైకి చేరే మురుగు నీటి కారణంగా హానికారక క్రిములు ఇంట్లోకి ప్రవేశించే అవకాశం ఉంది. అందుకే వాటిని అరికట్టే విధంగా గచ్చుని శుభ్రం చేయాల్సి ఉంటుంది. ఇందుకోసం అప్పుడప్పుడూ ఫ్లోర్‌ని వేడి నీటితో శుభ్రం చేయాలి. ఆ తర్వాత నూలు వస్త్ర లేదా స్పాంజ్‌తో తుడిస్తే సరిపోతుంది. దీనికోసం



ఫ్లోర్ క్లీనర్లను సైతం ఉపయోగించవచ్చు. సాధారణమైన లేదా టైల్స్ ఉన్న ఫ్లోర్ విషయంలో ఈ రెండు చిట్కాలను పాటించవచ్చు. అదే మార్బుల్ ఫ్లోర్ అయినట్లైతే.. వాటిని శుభ్రం చేయడానికి ప్రత్యేకంగా తయారుచేసిన మార్బుల్ ఫ్లోర్ క్లీనర్లు ఉపయో గించడం మంచిది. వీటివల్ల అవి పాడవకుండా ఉంటాయి. అలాగే వెనిగర్, నిమ్మ అమ్మోనియా వంటి వాటిని మార్బుల్ ఫ్లోర్ శుభ్రం చేయడానికి ఉపయోగించక పోవడమే మంచిది.

**కిచెన్‌లో ఇలా...** ఇంట్లో మిగిలిన గదులన్నింటిలోనూ నేలను శుభ్రం చేయడం ఒకెత్తయితే..కిచెన్‌లో ఫ్లోర్‌ను శుభ్రం చేయడం మరో ఎత్తు వంట చేసేట ప్పుడు చిందే నూనె కారణంగా అక్కడ జిడ్డుగా తయారవు తుంది.కాబట్టి దీన్ని శుభ్రం చేసేటప్పుడు కొన్ని జాగ్రత్తలు పాటించాల్సి ఉంటుంది. దీనికోసం పావు బకెట్ వేడినీళ్లలో అరకప్పు వెనిగర్ వేసి మిశ్రమంగా తయారుచేయాలి. దీనిలో మాప్‌ను ముంచి నేలను శుభ్రం చేయాలి. అప్పై పొడి వస్త్రంతో తుడిచేస్తే సరిపోతుంది. వంట చేసేటప్పుడు పొరపాటున నూనె కిందపడిపోతే దానిపై పేపర్ టవల్‌ని వేయాలి. ఇది నూనెను పీల్చేస్తుంది. ఆ తర్వాత మెత్తటి వస్త్రాన్ని ఫ్లోర్ క్లీనర్‌లో ముంచి తుడిస్తే జిడ్డు త్వరగా వదిలి పోతుంది. ❑

# ప్రాచీన కళలకు ప్రాణం పోస్తూ..



కళలు సంస్కృతికి ప్రతిబింబాలు. అలాంటి అద్భుత కళా రూపాల్లో చేనేత కూడా ఒకటి. మగువల మనసు దోచుకునే ఈ పనితనం వెనుక ఎంతో చరిత్ర దాగుంది. మరెన్నో కథలనూ తనలో ఇముడ్చుకుంది. దాన్నే వెలికి తీయాలనుకున్నారు ఫ్యాబ్రిక్ స్పెషలిస్ట్ హేమలత, 'పునరుజ్జీవన ట్రస్ట్'ని స్థాపించి అరుదైన నేత పనితనాన్ని ప్రపంచానికి పరిచయం చేస్తున్నారు.

'భారతదేశం విభిన్న సంస్కృతుల సమ్మేళనం. ఇక్కడ ప్రతి కళకూ చరిత్ర ఉంటుంది. ఇందులో చీర ఓ సంప్రదాయం' అంటారు హేమలత బెంగళూరులో పుట్టి పెరిగిన ఆమెకు సంప్రదాయాలన్నా, కళారూపాలన్నా ఎనలేని మక్కువ. అదే ఆమెను కర్ణాటకలోని పురాతన నేత కళ పునరుద్ధరణపై దృష్టి సారించేలా చేసింది. యూఎస్‌లోని కాన్సాస్ స్టేట్ యూనివర్సిటీలో పనిచేసి 2014లో భారత్‌కి తిరిగి వచ్చారావిడ. చేనేత కళలపై ఆసక్తితో 'ఫ్యాబ్రిక్స్ అండ్ క్రాఫ్ట్స్'లో డాక్టరేట్ చేశారు. ఆ సమయంలో చేనేత గ్రామాల్లోని నేత కార్మికులతో మాట్లాడినప్పుడు.. ఎంతో మంది నేతన్నలు వృత్తిని వదిలేసిన తీరూ, ఎన్నెన్నో కళారూపాలూ, నైపుణ్యాలూ మరుగున పడిపోతున్న వైనం ఆమెను కదిలించాయి. ఆ తర్వాతే..కళాకారులు, స్థానిక చేతి వృత్తి నిపుణులకు చేయూతనిస్తూ అవసాన దశకు చేరుకున్న నేత నైపుణ్యాలకు ఆదరణ కల్పించాలను కున్నారు. దాని కోసమే 'పునరుజ్జీవన ట్రస్ట్'ని ఏర్పాటు చేశారు. కర్ణాటకలోని చేనేత కార్మికులు, కళాకారులతో కలిసి పనిచేస్తున్నారు.

**శిక్షణా ఇస్తున్నారు.....** జీఐ ట్యాగ్ ఉన్న మైసూరు సిల్క్, సంప్రదాయ ఇల్కల్ వంటి చేనేత వస్త్ర రకాలకు దక్షిణాది రాష్ట్రాల్లో గొప్ప పేరు. అయితే, అవి అందరికీ అందుబాటులో లేవలని తెలుసుకున్నారు హేమ. పురాతన చీరల శైలులూ, పనితనం వంటి వాటి గురించి విచారిస్తుంటే 250 ఏళ్ల నాటి 'పట్టెద అంచు' చీర ప్రాధాన్యత తెలిసింది. ఇది గజేంద్రగడ్, బెల్గాం, రాయచూర్, కోడల్, బీదర్, బళ్లారి, గుల్బర్గా, ధార్వాడ్ ప్రాంతాలలో బాగా ప్రసిద్ధి చెందింది. చీర అంచుతోనే విశిష్ట లక్షణాన్ని ప్రోది చేసుకున్న ఈ పనితనానికి మళ్లీ పేరు తేవాలనుకున్నారు. అలానే 'సుధా కడి, గోమితేని, హుబ్లీ చీర' వంటివెన్నో శైలులు వెలుగులోకి వచ్చాయి. పవర్ లూమ్‌పై చేయి సాధించడంతో.. వీటిని నేసే నేతన్నల సంఖ్య తగ్గి పోయింది. వారిని అతికష్టం మీద వెతికి పట్టుకున్నారు హేమ. మరో 20 రకాల పురాతన చేనేత పద్ధతుల్లోనూ నేసే పనిలో పడ్డారు. ఇందుకోసం నిపుణు లైన పని వారూ, నూలు వడికేవారు. రంగులద్దే వారు, ఎంబ్రాయి డరీలు చేసేవారు. క్విల్టర్స్, బ్లాక్ ప్రింటర్స్.. వంటి కళాకారులందరినీ ఈ వేదికపైకి తెచ్చి ఆ ఉత్పత్తు లను మార్కెట్ చేస్తున్నారు. తర్వాత తరం వారికి ఈ కళల్ని పరిచయమూ చేస్తున్నారు. ఉత్తర కర్ణాటకలో నాబార్డు స్కిల్ డెవలప్‌మెంట్ కార్యక్రమంలో భాగంగా వివిధ ప్రాంతాల్లో ఔత్సాహికులకు వీవింగ్ టెక్నిక్స్ నూ నేర్పిస్తున్నారు.

**ఇబ్బందులెన్నో....** ప్రాభవం కల్పోతోన్న చేనేత చీరలకు వైభవం తీసుకు రావడం అంత సులువైన పనేమీ కాదు. ఎందరో చేనేత కార్మికులు పని దొరక్క వృత్తిని వదిలేశారు. తిరిగి వారిని ఆ వృత్తిలో కొనసాగేలా చేయడానికి చాలా కాలమే పట్టిందామెకు తరచూ చేనేత చీరలతో వివిధ ప్రాంతాల్లో ఎగ్జిబిషన్లు ఏర్పాటు చేసి తమ ఉత్పత్తులపై ప్రజల్లో అవగాహన కల్పించడం ప్రారంభించారు. ఆధునిక తరాలకు ఆకట్టుకోవడం కోసం శతాబ్దాల నాటి చీరలకు ఫ్యాషన్ టచ్ ఇస్తున్నారు. తాజాగా భారతీయ మహిళా శాస్త్రవేత్తల సంఘం సర్వర్ణోత్సవ వేడుకల్లో 37 మంది సీనియర్ శాస్త్రవేత్తలు వీటిని ధరించి వేదికపై సందడి చేయడంతో మరోసారి ఈ ట్రస్ట్ పేరు, హేమ కృషి వార్తల్లో నిలిచాయి. ఇద్దరితో ఆరంభమైన వీరి ప్రయాణంలో 55 మంది నేతన్నలూ, 20మంది రంగులద్దే కార్మికులూ తోడయ్యారు. వందల మందికి పరోక్షంగా ఉపాధి లభిస్తోంది. ఎగుమతులతో కోట్ల రూపాయల టర్నోవర్‌నీ అందుకుంటోంది. వీటన్నింటి కన్నా ముఖ్యంగా అంతరించి పోయా మనుకున్న నైపుణ్యాలనుకాపాడగలగడం ఎక్కువ తృప్తిని ఇస్తోందంటారు హేమ. ❑

# ఉల్లాసంగా తగ్గేయండి !



బరువు తగ్గాలంటూ రకరకాల డైట్‌లను అనుసరించే అమ్మాయిలెందరో! చాలా కఠినంగా అమలు చేస్తుంటారు కదా.. నీరసంతో పడిపోయేవారూ లేకపోలేదు. దీంతో డైటింగ్ మానేస్తుంటారు. ఉల్లాసంగా అంటూనే కొవ్వు తగ్గే మార్గాలు కావాలంటే నిపుణుల సూచనలు తెలుకుందాం..

- కెలోరీలకు కళ్లెం బరువు తగ్గే క్రమంలో అమ్మాయిలు అనుసరించే ప్రధాన సూత్రమిది. ఒండి నడవడానికి చమురెలాగో.. శరీరం పనిచేయడానికీ శక్తి కావాలిగా! కాబట్టి తగినన్ని కెలోరీలు, అవసరమైన పోషకాలు అందుతున్నాయా గమనించుకోండి.
- చెమట చిందించడంపైనే దృష్టి పెట్టొద్దు. తగినంత నీరూ శరీరానికి అందాలి. కొబ్బరినీళ్లు, మజ్జిగ, పండ్ల రసాలు, జావ, కెలోరీలు తక్కువ. తక్షణ శక్తిని అందించగలవు. గుర్తుంచుకొని మరీ వీటిని తరచూ తీసుకోండి. శరీరంలో నీరు తగ్గినా శక్తి తరుగుతుంది.
- ప్రొటీన్ అందుతోందా? ఇది తగ్గినా నిస్సత్తువ ఆవరిస్తుంది. శరీరం తనను తాను రిపేర్ చేసుకోవడానికీ కావాల్సిన ప్రొటీన్ అందించా ల్సిందే.
- తిండి ఆపేస్తే బరువు తగ్గుతారంటే అపోహే! కావాల్సిన పరిమాణాల్లో ఆహారాన్ని అందిస్తూనే స్ట్రెంత్ ట్రెయినింగ్ వగైరా చేయండి. కెలోరీలు తగ్గడమే కాదు. మనసుకీ ఉల్లాసం.
- బరువు తగ్గే క్రమంలో ఎవరినీ అనుసరించొద్దు. ప్రతి ఒక్కరి శరీరమూ ప్రత్యేకమే. మీ బరువు ఎత్తు ఆధారంగా రోజులో ఎంత ఆహారం, శారీరక శ్రమ అవసరమో తెలుసుకొని దాని ప్రకారం ప్లాన్ చేసుకోండి. ఇవన్నీ పాటిస్తే బరువు తగ్గే క్రమమూ ఉల్లాసంగా మారుతుంది. ❑

# మహిళలకు చిక్కుడు మంచిది

అన్ని సీజన్లలోనూ దొరికే చిక్కుడు కాయల్ని చాలా మంది తేలిగ్గా తీసుకుంటారు. కానీ ఇవి మహిళల ఆరోగ్యానికి గట్టి మేలే చేస్తాయి.



- మనలో చాలా మందిలో ఉండే సమస్య రక్తహీనత. చిక్కుడు ఈ సమస్యను దూరం చేస్తాంది. చిక్కుడులో ఐరన్ అధిక మోతాదులో లభిస్తుంది. హిమోగ్లోబిన్‌లో ఉండే ఐరన్.. ఆక్సిజన్ రవాణాలో, నిల్వలో కీలక పాత్ర పోషిస్తుంది.
- .కాబోయే తల్లులు తమ ఆహారంలో చిక్కుళ్లకు తప్పక చోటివ్వాలి. వీటిలో అధిక మోతా దులో దొరికే ఫొలేట్.. కణాల ఉత్పత్తి, అవయవ నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తుంది. తొలి త్రైమాసికంలో ఫొలేట్ సరైన మోతాదులో అందకపోతే న్యూరల్ ట్యూబ్ లోపాలు వస్తాయి. దీనివల్ల శిశువుల్లో మెదడు, వెన్నుపాము ఎదుగుదల సరిగ్గా ఉండదు.
- దీన్లో ఎక్కువ మోతాదులో ఉండే మెగ్నీషియం, మాంగనీస్, కాపర్.. దంతాలూ, ఎముకల ఆరోగ్యానికి మేలు చేస్తాయి. ముఖ్యంగా ఇవి వయోధిక మహిళల్లో ఎముకల సమస్యల్ని దూరం చేస్తాయి.
- చిక్కుడులో విటమిన్ ఇ,కె ఉంటాయి. గాయాలైనపుడు రక్తం గడ్డ కట్టడంలో విటమిన్-కె, ఆక్సిజన్‌ని తీసుకువెళ్లే ఎర్ర రక్త కణాల ఉత్పత్తిలో విటమిన్-ఇ సాయపడతాయి.
- పొటాషియం, మెగ్నీషియం, రక్త నాళాలపైన ఒత్తిడి పడకుండా చేసి గుండె ఆరోగ్యానికి మేలు చేకూరుస్తాయి. చిక్కుడులో ఈ రెండూ అధికంగా ఉంటాయి.
- చిక్కుడులో పీచు పుష్కలంగా ఉంటుంది. జీర్ణక్రియలో ఇది చాలా ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. పోషకాల గని అయిన చిక్కుడులో క్యాలరీలు మాత్రం చాలా తక్కువ. కాబట్టి బరువు నియంత్రణకీ సాయపడతాయి. అందుకే చిక్కుళ్లను తరచూ మీ ఆహారంలో భాగం చేసుకోండి. ❑

# తలకు నూనె అవసరమే..

తలకి నూనె రాస్తే ముఖం కూడా జిడ్డుగా మారుతుందనుకుంటాం. అందుకే వీలైనంత దూరం పెడుతుంటాం. కానీ వేడికి జుట్టు కళావిహీనంగా మారుతుంది. పోషణా అందదు. కాబట్టి.. వీలున్నప్పుడల్లా పట్టించేయండి.



1. వేడికి మాడు నొప్పి వస్తుంది. తలపై చర్మం పొడిబారడం వల్లే ఈ సమస్య. కాబట్టి, కొబ్బరి, బాదం, ఆముదం ఇలా ఏదో ఒక నూనెతో తలకు మసాజ్ చేయాలి. నూనె తలలోకి ఇంకి మాడు చల్లబడుతుంది. హాయిదనం కలుగుతుంది. ఒక గంట తర్వాత తలస్నానం చేస్తే సరి. కుదుళ్లకు కావాల్సిన తేమా అంది, కురులు మృదువుగా మారతాయి.
2. వేగంగా పని ముగుస్తుందని తల అరబెట్టేందుకు డ్రైయ్యర్లు వాడతాం. వాటి పర్యవసానాలు ఏంటో తర్వాత తెలుస్తాయి. వీటి నుంచి వెలువడే వేడికి వెంట్రుకలు గడ్డిలా తయారవుతాయి. అవి తిరిగి జీవం నింపుకోవాలన్నా.. ఆరోగ్యంగా ఎదగాలన్నా కనీసం వారినికోసారైనా నూనెతో మసాజ్ తప్పనిసరి.
3. తలపై చుండ్రుకు చెమట కూడా కారణమే. దీనికి దురద, దద్దుర్లు అదనమై ఇబ్బంది పెడతాయి. ఇలాంటప్పుడు కొద్దిగా వేపనూనెతో మాడుకు మసాజ్ చేస్తే చుండ్రు సమస్య తగ్గటమే కాదు.. ఇతర ఇన్ఫెక్షన్ల నుంచీ విముక్తి.
4. వెంట్రుకల్లో నూనె పాళ్లు తగ్గడం కూడా తెల్లబడటానికి కారణమే. కాస్త వేపాకు, కరివేపాకు వేసి, కాగబెట్టిన నూనెను పట్టించండి. శిరోజాలు నల్లగా నిగనిగలాడతాయి. ఒత్తిడి కూడా తగ్గుతుంది. ❑

# దేవేంద్ర వైభవం

భోగభాగ్యాలు, ఆయురారోగ్యాలు, సుఖశాంతులకు నిలయం స్వర్గం. ఆ స్వర్గానికి అధిపతి, దేవతలకురాజు ఇంద్రుడు. అంతటి భోగాలు అనుభవిస్తాడు కనుకనే ఇంద్రభోగాలనే పదం వాడుతుంటాం. ఆ ఇంద్రుడే తూర్పు దిక్కుకు అధిపతి కూడా. అదితి, కశ్యపుల తొలి సంతానం ఇంద్రుడు. వేదాలు, ఉపనిష్నత్తులు, రామాయణ, భారత, భాగవతాల్లో ఇంద్రుడి ప్రస్తావన కనిపిస్తుంది. పూర్వం వర్షాల కోసం ఇంద్రుణ్ణి అర్చించేవారు. అదే ఆయన గర్వానికి కారణమైంది. గోవర్ధనగిరిని ఎత్తి కృష్ణుడు ఇంద్రగర్వాన్ని అణచాడు. ఇంద్రుడు అనేది వ్యక్తి పేరుకాదు. పదవి పేరు. ఇంద్ర పదవిని పొందాలంటే నూరు యజ్ఞాలు చేయాలి. ఒక్కొక్క మన్వంతరంలో ఒక్కొక్కరు ఇంద్రుడుగా ఉన్నట్టు పురాణాలు వివరిస్తున్నాయి. సుశాంతుడు, విబుడు, మనోజవుడు, బలిచక్రవర్తి తదితరులు ఇంద్ర పదవిని అధిష్ఠించారు. ఇంద్రుడికి ప్రత్యేక ఆయుధాలు, అలంకరాలు, అధికారాలు, సౌకర్యాలు, భోగాలు ఉంటాయి. దేవేంద్రుడికి వజ్రాయుధం అనే ఆయుధం, ఐరావతం అనే ఏనుగు, శచీదేవి అనే భార్య, ఉచ్చైశ్రవం అనే గుర్రం ప్రత్యేకంగా ఉంటాయి. ఇంద్రుడు కొలువుదీరిన సభ సుధర్మ, ఆయన రథసారథి మాతలి. ఇంద్రుడి ఉద్యానవనం నందనవనం, ఆయన కుమారుడు జయంతుడు, కుమార్తె జయంతి ప్రతి సంవత్సరం చైత్ర పూర్ణిమ నాడు తమలపాకులు, కొబ్బరికాయతో కలశం పెట్టి ఇంద్రుణ్ణి ఆవాహన తచేసి షోడశోప చారాలతో పూజించడం ఆనవాయితీ.



ఆధ్యాత్మికం

# తోట మట్టిలో పోషకాలుండేలా..



పోషకాలుండేలా.. మట్టి బలంగా ఉంటేనే మొక్కలకు కావాల్సిన పోషకాలు అంది ఆరోగ్యంగా పెరుగుతాయి. అలాగని రసాయనికి ఎరువులను వాడొద్దు. ఇవి క్రమేపీ మట్టిని బలహీనపరుస్తాయి. పోషకాలు తగ్గి, మట్టి సహజత్వాన్ని కోల్పోతుంది. అలాకాకుండా వ్యర్థాలతోనే మట్టిని పోషకాలమయంగా మార్చుకోవచ్చు.

**ఎరువు తయారీకి :** ఇంటి వ్యర్థాలతో సేంద్రియ ఎరువులను తయారు చేసుకోవచ్చు. ఇది మట్టిని పోషకాలమయం చేస్తుంది. మొక్క ఎదుగుదలకు అవసరమయ్యే సూక్ష్మజీవులను అందిస్తుంది. ఓ గొయ్యి తీసి వంటింటి వ్యర్థాలను నింపి ఆకులు, గడ్డితో కప్పాలి. మార్కెట్లో దొరుకుతున్న కంపోస్ట్ బాక్సుని కూడా దీనికి వినియోగించొచ్చు.

**వ్యర్థాలతో :** పాతచెక్క, కార్డ్‌బోర్డు ముక్కలు, రాలిన ఆకులు, కొమ్మలు, కాగితాలను కలిపి కంపోస్ట్ చేయొచ్చు. వంటింటి వ్యర్థాలైన పండ్లు, కూరగాయల తొక్కలు, వడలిక పూలు, కుళ్లిన కాడలు, గడ్డి వంటివన్నీ ఎరువు తయారీకి పనికొస్తాయి. ఇందులో వ్యర్థ ఆహారపదార్థాలు, చీడపట్టిన కొమ్మలు వంటివి మాత్రం కలపకూడదు. గోతిలో వేసిన ఈ చెత్తపై కొంత మట్టికప్పి ఐదారు నెలలపాటు మూసేయాలి. పొడిపొడిగా మారే ఈ మట్టిలో మొక్కలకుకావాల్సిన పోషకాలుంటాయి.

**పెరటి ఎరువు...** కూరగాయల మొక్కల కోసంప్రత్యేకంగా పెరటి ఎరువును తయారు చేసుకోవచ్చు. పేడ, కోడి మాంసం, చేపల వ్యర్థాలు రంపపు పొట్టు, కోడి పెంటను గోతిలో నింపి నీళ్ల చల్లి కప్పి ఉంచాలి. నాలుగైదు వారాల తర్వాత ఇది ఎరువుగా మారుతుంది. దీన్ని మొక్కలు నాటేటప్పుడు వాటి మొదళ్లలో వేస్తే ఇందులోని ఫాస్పరస్ ఆరోగ్యంగా ఎదగడానికి తోడ్పడుతుంది. చామంతి, బంతి మొక్కలు సీజన్ తర్వాత వడలిపోతుంటాయి. అటువంటి మొక్కలను తొట్టె నుంచి తీసేసి ఆ మట్టిని పెరట్లో మొక్కల చుట్టూ లేదా ప్లాంట్ బెడ్స్‌కు సరిహద్దులాసర్దినా చాలు పోషకాలు అందుతాయి. ❑

# చెలి చిట్కా



దుస్తుల మీద టమాటా సాస్ పడితే.. ఆ ప్రాంతంలో గ్లిజరిన్, సబ్బు నీళ్లు చల్లి గంటయ్యాక రుద్ది ఉతికితే మరకలు మాయం. ❑

# బీట్‌రూట్ హల్వా

**కావలసినవి :**

బీట్‌రూట్-200గ్రాములు, కోవా-50 గ్రాములు, జీడిపప్పు- 15 గ్రాములు, పంచదార-150 గ్రాములు, నెయ్యి - 20 గ్రాములు, ఎండుద్రాక్ష- 10 గ్రాములు, బాదం-10 గ్రాములు, యాలకులు10గ్రాములు.

**తయారీ విధానం :** బీట్‌రూట్ పొట్టు తీసి సన్నగా తరగాలి. స్టవ్‌పై కడాయి పెట్టి నెయ్యి వేసి వేడి అయ్యాక బీట్‌రూట్ తురుము వేసి వేగించాలి. బాగా వేగిన తరువాత పంచదార, కోవా వేసి మరో మూడు నిమిషాల పాటు వేగించుకోవాలి. తరువాత కొన్ని బాదం పలుకుల, జీడిపప్పు, యాలకుల పొడి వేసి మరికాసేపు వేగనివ్వాలి. చివరగా బాదం, జీడిపప్పు, ఎండుద్రాక్షతో గార్నిష్ చేసి సర్వ్ చేసుకోవాలి. ❑



# భారత్ బ్యాటర్లతో విండీస్‌కు వణుకు



**ట్రినిడాడ్:** వెస్టిండీస్‌తో జరుగుతున్న రెండో టెస్టులో భారత జట్టు ధాటిగా ఆడుతోంది. ట్రినిడాడ్ వేదికగా జరుగుతున్న ఈ మ్యాచ్‌లో టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన భారత్‌కు ఓపెనర్లు అదిరిపోయే ఆరంభం అందించారు. కెప్టెన్ రోహిత్ శర్మ ధనాధన్ ఆటతో జట్టును ముందుండి నడిపించాడు. ఈ క్రమంలో వేగంగా హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. ఆ తర్వాత కొంత సంయమనం పాటించాడు. అదే సమయంలో కుర్ర ఓపెనర్ యశస్వి జైస్వాల్ కూడా జోరుగా ఆడాడు. వీళ్లిద్దరూ వన్డే తరహా బ్యాటింగ్‌తో జట్టుకు మంచి స్కోరు అందించారు. దీంతో తొలి ఇన్నింగ్స్ లంచ్ సమయానికి భారత జట్టు వికెట్లేమీ కోల్పోకుండా 125 పరుగులు చేసింది. కెప్టెన్ రోహిత్ శర్మ 63 పరుగులు చేశాడు. వీళ్లిద్దరూ కూడా భారత్‌కు తొలి రోజే భారీ స్కోరు అందించాలని ఆడుతున్నారు. ఓవర్‌కు సుమారు 5 పరుగుల రన్ రేట్ మెయింటైన్ చేశారీ భారత ఓపెనర్లు. ఇలాగే వీళ్ల ఇన్నింగ్స్ కొనసాగితే భారత్‌కు తొలిరోజు భారీ స్కోరు చేయడం ఖాయం. పిచ్‌పై కొంత తేమ ఉందని, దాన్ని ఉపయోగించుకోవాలనే ముందుగా బౌలింగ్ ఎంచుకున్నామని టాస్ సమయంలో విండీస్ కెప్టెన్ బ్రాత్‌వైట్ చెప్పాడు. కానీ రోహిత్, జైస్వాల్ బ్యాటింగ్ చూస్తుంటే అలాంటిదేం లేనట్లే కనిపిస్తోంది. విండీస్ బౌలర్లు వీరిపై ఏ మాత్రం ప్రభావం చూపలేకపోయారు. అడపా దడపా బౌలర్లు మంచి స్వింగ్ పొందినా దాన్ని రోహిత్, జైస్వాల్ ఇద్దరూ ఈజీగానే హ్యాండిల్ చేయగలిగారు. అయితే మ్యాచ్‌కు వర్షం అంతరాయం కలిగించే అవకాశం ఉండటం వల్లనే భారత ఓపెనర్లు ఇలా ధాటిగా ఆడుతున్నట్లు కొందరు చెప్తున్నారు.


# తగ్గుతున్న సింధు గ్రాఫ్

## కొరియా ఓపెన్‌లో తొలి రౌండ్‌లోనే ఓటమి

**న్యూఢిల్లీ:** భారత బ్యాడ్మింటన్ అగ్ర క్రీడాకారిణి పివి సింధు కొన్నాళ్లుగా ఆటలో తడబడుతోంది. గాయం కారణంగా నాలుగైదు నెలలు ఆటకు దూరంగా ఉన్న ఆమె పునరాగమనంలో లయ కోల్పోయింది. వరుస టోర్నీలో నిరాశ పరుస్తోంది. ఈ ఏడాది ఇప్పటిదాకా ఒక్క టైటిల్ కూడా నెగ్గని సింధు కొరియా ఓపెన్ సూపర్ 500 టోర్నమెంట్‌లో తొలి రౌండ్‌లో పరాజయం పాలైంది. ఆమెతో పాటు మరో తెలుగు షట్లర్ కిడాంబి శ్రీకాంత్ కూడా ఆరంభ రౌండ్‌లోనే ఓడి ఇంటిదారి పట్టాడు. మహిళల సింగిల్స్‌లో సింధు 18,21, 21, 10, 13, 21తో పై యుపా చేతిలో పరాజయం పాలైంది. పురుషుల సింగిల్స్‌లో శ్రీకాంత్ 21,12, 22,24, 17,21తో కెంటో మొమోటా చేతిలో ఓడాడు. సింధు మాదిరిగా ఈ ఏడాది ఒక్క టోర్నీ గెలవని శ్రీకాంత్‌కు కెంటో చేతిలో ఇది వరుసగా 12వ పరాజయం కావడం గమనార్హం. బరిలో నిలిచిన ఇతర భారత ఆటగాళ్లలో హెచ్ ఎస్ ప్రణయ్ 21,13,21,17తో జులెన్ కరాగీపై, ప్రియాన్షు రాజావత్ 21,15, 21,19తో స్థానిక ప్లేయర్ చోయ్ జి హూన్‌పై విజయం సాధించి రెండో రౌండ్లోకి ప్రవేశించారు.

# వాణిజ్యం

## 20వేల మార్కుకు చేరువగా నిఫ్టీ



**ముంబై, జులై 20:** దేశీయ స్టాక్ మార్కెట్లు గురువారం లాభాల్లో ముగిసాయి. ఉదయం గరిష్టాల వద్ద సూచీలకు నష్టాలు ఎదురైనా, మధ్యాహ్నం తర్వాత కొనుగోళ్ల మద్దతుతో మళ్లీ పరుగులు పెట్టాయి. బ్యాంకింగ్, ఎఫ్‌ఎంసిజి షేర్లలో కొనుగోళ్లు ఊతమిచ్చాయి. ఈ క్రమంలో నిఫ్టీ 20వేల మార్కుకు కాస్త దూరంలో నిలిచింది. ఉదయం 67,074 పాయింట్ల వద్ద నష్టాల్లోప్రారంభమైన సెన్సెక్స్ మధ్యాహ్నం 12 గంటల వరకు ఫ్లాట్‌గానే కదలాడింది. ఆ తర్వాత కొనుగోళ్ల మద్దతుతో లాభాల్లో దూసుకెళ్లింది. చివరికి సెన్సెక్స్ 474.46 పాయింట్లు పెరిగి 67,571.90 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 146 పాయింట్లు పెరిగి 19,979.15 పాయింట్ల వద్ద నిలిచింది. ఐటిసి. కోటాక్ మహీంద్రా బ్యాంకు, ఐసిఐసిఐ బ్యాంకు, మారుతి సుజుకి, భారతీ ఎయిర్‌టెల్ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. ఇన్ఫోసిస్, అల్ట్రాటెక్ సిమెంట్, హెచ్‌సిఎల్ టెక్నాలజీ, బజాజ్ ఫిన్ సర్వ్, ఎల్‌అండ్‌టి వంటి షేర్లు స్వల్ప నష్టాల్లో ముగిశాయి. రిలయన్స్ ఇండస్ట్రీస్ నుంచి విభజించిన జియో ఫైనాన్షియల్ సర్వీసెస్ షేరుకు స్థిర విలువను రూ.261.85గా నిర్ణయించారు. గురువారం నిర్వహించిన ప్రత్యేక ప్రీ-ఓపెన్ సెషన్‌లో దీని విలువను లెక్కగట్టారు. రిలయన్స్ ఇండస్ట్రీస్ క్రితం రోజు ముగింపు విలువ ప్రత్యేక సెషన్‌లో వచ్చిన విలువ మధ్య వ్యత్యాసాన్ని ఈ స్థిర విలువగా నిర్ధారించారు. రిలయన్స్ షేరు ప్రీ ట్రేడింగ్‌ను ముగించుకొని ఉదయం 10 గంటలకు రూ.2,580 వద్ద మార్కెట్లోకి మళ్లీ అడుగుపెట్టింది.

# చాట్‌జిపిటికి పోటీగా యాపిల్‌జిపిటి!

**వాషింగ్టన్, జులై 20:** ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ)పై మరో టెక్ దిగ్గజం దృష్టిసారించింది. ఇప్పటికే మైక్రోసాఫ్ట్, గూగుల్, మెటా వంటి సంస్థలు ఏఐ విషయంలో ముందడుగు వేయగా, తాజాగా ఆపిల్ కూడా సొంత ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌పై దృష్టిసారించింది. చాట్‌జిపిటి, గూగుల్ బార్డ్ తరహాలో ఏఐ చాట్‌బాట్‌ను ఆపిల్ సిద్ధం చేస్తున్నట్లు కూడా ఒక నివేదిక వెల్లడించింది. ఏఐపై ఆపిల్ పనిచేస్తోందన్న వార్తల నేపథ్యంలో ఆపిల్ షేర్లు రెండు



శాతం మేర పెరగ్గా, మైక్రోసాఫ్ట్, అల్ఫాబెట్ షేర్లు ఒక శాతం మేర క్షీణించాయి. అజక్స్ అనే లాంగ్వేజ్ మోడల్‌తో చాట్‌జిపిటి తరహాలో చాట్‌బాట్‌ను ఆపిల్ ఇంజినీర్లు పరీక్షిస్తున్నట్లు తెలిసింది. అంతర్గతంగా దీనికి 'ఆపిల్ జిపిటి'గా నామకరణం చేశారు. ఇందుకోసం పలు బృందాలు పనిచేస్తున్నట్లు తెలిసింది. ఆపిల్ అభివృద్ధి చేస్తున్న ఈ వర్చువల్ అసిస్టెంట్ చాట్‌జిపిటి, బార్డ్ తరహాలోనే టెక్స్ట్‌కు ఆన్సర్ ఇస్తుంది. ప్రస్తుతానికి అంతర్గతంగా ప్రొడక్ట్ ప్రోటోటైపింగ్ కోసం దీన్ని వినియోగిస్తున్నట్లు తెలిసింది. అయితే దీనిపై ఆపిల్ అధికారికంగా స్పందించలేదు. ఏఐ గురించి పెద్దఎత్తున బజ్ క్రియేట్ అవ్వడంతోనే అల్ఫాబెట్, మైక్రోసాఫ్ట్ వంటి సంస్థలు ఈ విషయంలో కీలక ముందడుగు వేశాయి. ఆపిల్ మాత్రం ఏఐ గురించి కనీసం ఎక్కడా ప్రస్తావించలేదు. అయితే ఆపిల్ ఇప్పటికే ఆపిల్ ఫోటోస్, డివైజ్ టెక్స్‌టింగ్, ఇటీవల తీసుకొచ్చిన మిక్స్‌డ్ రియాలిటీ హెడ్‌సెట్ 'విజన్ ప్రో' విషయంలో ఏఐని వినియోగిస్తూ వస్తోంది. వాయిస్ అసిస్టెంట్ 'సిరి' కూడా ఈ కోవకు చెందినదే. అయితే మిగిలిన కంపెనీలతో పోలిస్తే కొత్త టెక్నాలజీని అందిపుచ్చుకోవడంలో ఆపిల్ వెనకబడి ఉందన్న విశ్లేషణలు వినవస్తున్నాయి. ఈ క్రమంలో ఆపిల్ కూడా ఏఐపై పనిచేస్తోందన్న విషయం బయటకు వచ్చింది. వచ్చే యేడాది దీనిపై ఓ ప్రకటన వెలువడే అవకాశం ఉన్నట్లు తెలిసింది.

## ఐపిఒకు యథార్త్ హాస్పిటల్స్

**ముంబై, జులై 20:** గతంలో మార్కెట్లోకి వచ్చిన ఐపిఒల్లో షేర్లు నిరాశకు గురైన ఇన్వెస్టర్లకు మరో సదవకాశం రాబోతోంది. వచ్చే వారం నుంచి మరో కంపెనీ ఐపిఒ మార్కెట్లోకి వస్తోంది. జులై 26 నుంచి యథార్త్ హాస్పిటల్ అండ్ ట్రామా కేర్ సర్వీసెస్ లిమిటెడ్ మూలధన సేకరణ కోసం మార్కెట్లోకి వస్తోంది. ఇందులో ఇన్వెస్టర్లు జులై 28 వరకు పెట్టుబడులు పెట్టవచ్చు. తాజాగా కంపెనీ ఐపిఒ కోసం ఈక్విటీ షేర్లకు ప్రైస్ బ్యాండ్ రూ.285 నుంచి రూ.300గా నిర్ణయించింది. యాంకర్ ఇన్వెస్టర్ల కోసం ఐపిఒ జులై 25న ప్రారంభమవుతుంది. ఐపిఒలో రూ.490




కోట్ల విలువైన తాజా షేర్లు ఉన్నాయి. దీనికి తోడు ప్రమోటర్లు విమల, ప్రేమ్ నారాయణ్, నీనా త్యాగి ద్వారా 65.51 లక్షల షేర్లను ఆఫర్ ఫర్ సేల్ రూపంలో ఉంచడం జరుగుతోంది. తాజా ఐపిఒ ద్వారా వచ్చే మొత్తాన్ని కంపెనీ రుణాల చెల్లింపుకు వినియోగించాలని చూస్తోంది. అలాగే రోజువారీ అవసరాలకు వినియోగించనుంది. సంస్థకు నోయిడాలో ఆసుపత్రులున్నాయి. ప్రీ ఐపిఒ ప్లేస్‌మెంట్ రూపంలో 40 లక్షల ఈక్విటీ షేర్లను రూ.300 చొప్పున విక్రయించి కంపెనీ ఇప్పటికే రూ.120 కోట్లను సేకరించింది. ప్రస్తుతం ఇష్యూ పరిమాణం రూ.610 కోట్ల నుంచి రూ.490 కోట్లకు తగ్గింది. ఐపిఒలో అర్హత కలిగిన సంస్థాగత కొనుగోలుదారులకు 50 శాతం, నాన్-ఇన్‌స్టిట్యూషనల్ ఇన్వెస్టర్లకు 15శాతం, రిటైల్ పెట్టుబడిదారులకు 35శాతం ఆఫర్ రిజర్వ్‌ను కంపెనీ ఉంచింది. కంపెనీ తాజాగా విడుదల చేస్తున్న ఈక్విటీ షేర్లు ఫేస్ వాల్యూ ఒక్కొక్క దానికి 10 రూపాయలుగా నిర్ణయించింది.

## బులియన్ మార్కెట్ కళకళ

**ముంబై, జులై 20:** ఈ వారం బంగారం పరుగులు తీస్తోంది. గురువారం 22 క్యారెట్ల బంగారం ధర 10 గ్రాములకు రూ.100 పెరిగింది. 24 క్యారెట్ల బంగారం ధర రూ.100 పెరిగింది. చెన్నైలో 22 క్యారెట్ల బంగారం ధర రూ.56,100, ముంబైలో రూ.55,700, ఢిల్లీలో రూ.55,850, కోల్‌కతాలో రూ.55,700, బెంగళూరులో రూ.55,700, కేరళలో రూ.55,700, పుణెలో రూ.55,700, అహ్మదాబాద్‌లో రూ.55,750, జైపూర్‌లో రూ.55,850, మధురైలో రూ.56,100, నాగపూర్‌లో రూ.55,700, నాశిక్‌లో రూ.55,730గా కొనసాగుతున్నాయి. ఇదేక్రమంలో చెన్నైలో 24 క్యారెట్లు రూ.61,200, ముంబైలో రూ.60,750, ఢిల్లీలో రూ.60,900, కోల్‌కతాలో రూ.60,750, బెంగళూరులో రూ.60,750, కేరళలో రూ.60,750, పుణెలో రూ.60,750, అహ్మదాబాద్‌లో రూ.60,800, జైపూర్‌లో రూ.60,900, మధురైలో రూ.61,200, నాగపూర్‌లో రూ.60,750, నాశిక్‌లో రూ.60,780గా ఉన్నాయి. విజయవాడ, నెల్లూరు, తిరుపతి, కాకినాడ, విశాఖపట్నంలలో 22 క్యారెట్ల బంగారం ధర రూ.55,700లుగా ఉండగా, 24క్యారెట్ల బంగారం ధర రూ.60,750లుగా ఉంది. వెండి కిలో రూ.82,400లుగా ఉంది.



## తెలంగాణ టాస్క్‌తో మహీంద్రవర్సిటీ ఒప్పందం

**హైదరాబాద్, జులై 20:** విద్యా రంగంలో ఉన్నత ప్రమాణాలతో నడుస్తున్న మహీంద్ర యూనివర్సిటీ తెలంగాణ ప్రభుత్వ ఆధ్వర్యంలోని టాస్క్‌తో ఒప్పందం చేసుకుంది. ఆటోమోటివ్ విభాగంలో మరింత అత్యుత్తమ ప్రమాణాలకోసం టాస్క్ కలామ్ సెంటర్ ఏర్పాటుకోసం ఈ ఒప్పందం జరిగింది. ప్రభుత్వ రంగంలోని ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మహీంద్ర యూనివర్సిటీ ప్రతినిధులు ఈ మేరకు ఒప్పందంచేసుకున్నారు. ప్రపంచ యువనైపుణ్య దినోత్సవం సందర్భంగా టాస్క్ నిర్వహించిన ప్రత్యేకకార్యక్రమంలో ఈ ఒప్పందం జరిగింది. విద్యుత్ వాహణ పరిశ్రమల రంగంలో మరింత నైపుణ్యాలను సాధించుకునేందుకు వీలుగా టాస్క్ కలాం కేంద్రం పనిచేస్తుందని మహీంద్ర ప్రతినిధులు తెలిపారు. ఈకార్యక్రమంలో కార్మిక మంత్రి మల్లారెడ్డి, ఒంటారియో ఎంపి దీపక్ ఆనంద్, సిఐఐ తెలంగాణ ఛైర్మన్ సి శేఖర్‌రెడ్డి, టాస్క్ సిఇఒ శ్రీకాంత్‌సిన్హా, మహీంద్ర వర్సిటీ వైస్‌ఛాన్సలర్ డా.జాయులు మేదూరి తదితర ప్రముఖులు పాల్గొన్నారు. ఆటోమోటివ్ విభాగంలో మరింతగా ఉన్నత స్థాయి టెక్నాలజీని వృద్ధి చేసేందుకు ఈ ఒప్పందం దోహదం చేస్తుందని వైస్‌ఛాన్సలర్ పేర్కొన్నారు. ప్రస్తుతం రవాణా రంగంలో విద్యుత్ వాహనాలకు పెరుగుతున్న డిమాండ్‌కు అనుగుణంగా అత్యున్నత ప్రమాణాలతో యువతను ఈరంగంలో ప్రోత్సహించేందుకు టాస్క్ కలాం కేంద్రం శిక్షణ ఇస్తుందని ఆయన తెలిపారు. ఈవీ రంగంలో నైపుణ్యాభివృద్ధి, పరిశోధనలకు తెలంగాణలో మహీంద్రయూనివర్సిటీ టాస్క్‌తో కలిసి పనిచేస్తుందని అన్నారు. తమ వర్సిటీ వనరులను మరింతగా ఈ రంగంలో వినియోగించి యువతను ఈ రంగంలో మరింత నిష్ణాతులుగా తీర్చిదిద్దేందుకు ఈ కేంద్రం పని చేస్తుందన్నారు.

## అంబానీ నయా ప్లాన్‌తో కంపెనీలకు వణుకు!

**ముంబై, జులై 20:** ముఖేష్ అంబానీ మరోసారి కొత్త రంగంలో అడుగుపెట్టేందుకు ప్లాన్ వేస్తున్నారు. దీనికి ముందు టెలికం, ఒటిటి స్ట్రీమింగ్ వ్యాపారాల్లో ఎలా ఆధిపత్య స్థానాన్ని సాధించారో కళ్లారా చూశాం. తాజాగా ఆయన ఫోకస్ ఫైనాన్స్ వ్యాపారంపై పడిందని తెలుస్తోంది. ముఖేష్ అంబానీకి చెందిన జియో ఫైనాన్షియల్ సర్వీసెస్ పెద్ద మార్పుకు, పోటీకి దారితీస్తుందని నిపుణులు అంచనా వేస్తున్నారు. రిలయన్స్ ఇండస్ట్రీస్ నుంచి డీమెర్జ్ అయిన జియో ఫైనాన్షియల్ సర్వీసెస్ గురువారం రూ.261.80 రేటు వద్ద షేరు ధర నిర్ణయించ బడింది. ఈ సంస్థ ప్రధానంగా ఆన్‌లైన్ లెండింగ్, కన్జూమర్ డ్యూరబుల్ ఫైనాన్సింగ్ రంగాల్లో వ్యాపారాన్ని విస్తరించాలని లక్ష్యంగా పెట్టుకుంది. అంబానీ ఇందులోకి అడుగు పెట్టనంత వరకు బజాజ్ ఫైనాన్స్ ఈ వ్యాపారంలో అతిపెద్ద ప్లేయర్‌గా ఉంది. దీనికి తోడు ఇదే వ్యాపారంలో ఉన్న ఇతర చిన్న కంపెనీలు ఆందోళన చెందడం ప్రారంభించాయి. దీనికి ముందు రిటైల్ వ్యాపారంపై రిలయన్స్ గ్రూప్ దృష్టిసారించిన విషయం విదితమే. మార్కెట్లో అత్యంత తక్కువ ధరలకు ఉత్పత్తులు, సేవలను అందించడం ద్వారా అనతి కాలంలోనే ఎక్కువ వ్యాపారాన్ని కస్టమర్లను పొందుతూ ఇతర వ్యాపార సంస్థలకు కంటి మీద కునుకు లేకుండా చేయడం అంబానీ వ్యాపార నైజం. భారతీయులు ప్రధానంగా డిస్కౌంట్స్, ఆఫర్స్, ఉచితాలు, తక్కువ రేట్లు వంటి వాటికి ఆకర్షితులవుతారని బాగా తెలిసిన అంబానీ ఎరవేసి వినియోగదారులను తన వ్యాపార వలలోకి లాక్కుంటుంటారు. అంబానీకి ఉన్న వివిధ వ్యాపారాల ద్వారా అనేక మంది రిటైల్ వినియోగదారులను కలిగి ఉంది. వారికి సంబంధించిన



డేటా కూడా కంపెనీల వద్ద ఉంది. దీనిని ఉపయోగించుకుని తక్కువ వడ్డీకి రుణాలు ఆఫర్ చేసేందుకు జియో యాప్ ద్వారా బిలియన్ల మంది కస్టమర్లను ఆకర్షించగలదు. అలాగే ప్రజలు తీసుకున్న రుణ మొత్తాలని తిరిగి రిలయన్స్ గ్రూప్ కంపెనీల్లో కొనుగోలుకు వినియోగించేందుకు వెసులుబాటు ఉంటుంది.






Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.